మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక :189 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) ఆదివారం 11-10-2026 పేజీలు 15 వేల 5/-

రణరంగంలా ఢిల్లీ వీధులు..

మరోసారి నిరసనకు సీజేపీ పిలుపు..



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో నిరసనలు కొనసాగుతున్నాయి. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ మరోసారి ఆందోళనకు పిలుపునిచ్చింది. ఆదివారం ఉదయం 10 గంటలకు జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టనున్నట్లు ప్రకటించింది. శనివారం నిరసనల సందర్భంగా పోలీసులు పలువురు నాయకులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నప్పటికీ వెనక్కి తగ్గేది లేదని పార్టీ నేత అజింక్య షిండే స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియలో జరిగిన అక్రమాలకు బాధ్యత వహిస్తూ సీఈసీ రాజీనామా చేసే వరకు జంతర్ మంతర్ వద్ద నిరసన ప్రదర్శనలు కొనసాగిస్తామని ప్రకటించారు. కాగా, అక్టోబర్ 10న ఢిల్లీలో జజ్జీ నిరసనలకు పిలుపునిచ్చింది. దీంతో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. జజ్జీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీపేతో పాటు పలువురు కీలక నేతలను అరెస్టు చేశారు. అలాగే, పలువురు రాజకీయ నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. మాజీ ముఖ్యమంత్రులు మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్, పినరయి విజయన్, మాణిక్ సర్కార్‌లను అరెస్టు చేసినట్లు కథనంలో పేర్కొన్నారు. ఈ పరిణామాలతో శనివారం ఢిల్లీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయితే, నిరసనలపై పోలీసులు విధించిన ఆంక్షలను సీజేపీతో పాటు ఇండియా కూటమి తీవ్రంగా విమర్శించింది. తమ ఆందోళనను కొనసాగిస్తామని, ఆదివారం మరోసారి జంతర్ మంతర్‌కు చేరుకుంటామని సీజేపీ నేతలు ప్రకటించారు. సీజేపీ ప్రకటనతో ఢిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రతను కట్టుదిట్టం చేశారు. జంతర్ మంతర్ సహా కీలక ప్రాంతాల్లో భారీగా మోహరించారు. మరోవైపు, ఆదివారం ఉదయం 6 గంటల నుంచి ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. దీంతో జంతర్ మంతర్, కనాట్ ప్లేస్, మండి హౌస్, పటేల్ చౌక్, పార్లమెంట్ స్ట్రీట్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడే అవకాశం ఉంది. అలాగే, రైల్వే స్టేషన్లు, అంతర్రాష్ట్ర బస్ టెర్మినళ్లు, విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులు ముందుగానే బయలుదేరాలని, అత్యవసరం కాని ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని పోలీసులు సూచించారు. కాగా, నేడు ఢిల్లీలో పరిస్థితులు ఎలా ఉండనున్నాయనే దానిపై ఆసక్తి నెలకొంది.

ఎల్‌నినోపై సీఎం రేవంత్ రెడ్డి కీలక సమీక్ష..

కొవిడ్ తరహాలో యాక్షన్ ప్లాన్‌కు ఆదేశం..



హైదరాబాద్,మీడియా టుడే

ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, విద్యుత్ రంగాల్లో తీవ్రమైన సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఈ సంక్షోభాన్ని ముందుగానే గుర్తించి, సమర్థంగా ఎదుర్కొనేందుకు పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

ఎల్‌నినో ప్రభావంపై అధికారులతో సీఎం రేవంత్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ ఏడాది జూన్ వరకు నీరు, వ్యవసాయం, విద్యుత్‌కు సంబంధించిన సమస్యలను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావాన్ని ముందుగానే అంచనా వేయకపోతే భవిష్యత్తులో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. కొవిడ్ సంక్షోభాన్ని ఎదుర్కొన్న తరహాలోనే ఎల్‌నినోతో తలెత్తే సమస్యలనూ అధిగమించేందుకు పకడ్బందీ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. ప్రతి కార్యాచరణలో ప్రజలను భాగస్వాములను చేయాలని రేవంత్ స్పష్టం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ సమస్యలు తీవ్రతరం అయ్యే ప్రమాదం ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. అవసరమైతే విద్యుత్ కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధంగా ఉందన్నారు ముఖ్యమంత్రి. అయితే మార్కెట్‌లో విద్యుత్ అందుబాటులో లేకపోవడం ఆందోళనకరమైన అంశమని పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. విద్యుత్‌పై ఆధారపడే పనులను సాధ్యమైనంత వరకు తాత్కాలికంగా వాయిదా వేసుకునేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భవిష్యత్తులో తాగునీరు, సాగునీటి సమస్యలు తీవ్రతరం కాకుండా ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. చుక్క నీరు కూడా వృథా కాకుండా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. నీటి లభ్యత, వ్యవసాయ అవసరాలు, విద్యుత్ వినియోగం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావం, దాని వల్ల ఎదురయ్యే సమస్యలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని రేవంత్ రెడ్డి తెలిపారు. సినిమా, మీడియా, కళాజాతలతో పాటు వివిధ మాధ్యమాలను ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రజలకు అవగాహన కల్పించి నీరు, విద్యుత్ పొదుపులో వారిని భాగస్వాములను చేయాలని దిశానిర్దేశం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే సవాళ్లను ముందుగానే గుర్తించి, తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, విద్యుత్ రంగాల్లో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రేవంత్ స్పష్టం చేశారు.

మా విషయాల్లో జోక్యం వద్దు

ఐరాస మానవహక్కుల సంఘంపై భారత్ ఫైర్



హైదరాబాద్, అక్టోబర్ 10: మీడియా టుడే

ఢిల్లీలో నిరసనకారుల నిర్బంధం ఆందోళనకరమంటూ ఐరాస మానవ హక్కుల సంఘం చేసిన వ్యాఖ్యలపై భారత్ సీరియస్ అయ్యింది. భారత అంతర్గత వ్యవహారాల్లో ఐరాస అనవసరంగా జోక్యం చేసుకుంటోందని మండిపడింది. ఈ మేరకు జెనీవాలోని భారత శాశ్వత ప్రతినిధి ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. నిరసనలు తెలిపే హక్కు ప్రజలకు భారత రాజ్యాంగం ఇచ్చిందని భారత శాశ్వత ప్రతినిధి స్పష్టం చేశారు. ప్రజల భావప్రకటనా స్వేచ్ఛకు భారత్‌లో రక్షణలు ఉన్నాయని అన్నారు. స్వతంత్రమైన న్యాయవ్యవస్థ, మీడియా స్వేచ్ఛ ఉన్నాయని గుర్తు చేశారు. కాబట్టి, ఐరాస మానవ హక్కుల ఆందోళన అనవసరమని తేల్చి చెప్పారు. ఇతర దేశాల్లో జరుగుతున్న నిరసనలపై స్పందిస్తే ఐరాస మానవ హక్కుల సంఘం తన నిష్పాక్షికత నిరూపించుకున్నట్టు ఉంటుందని చెప్పింది. భారత అధికారులు చట్టపరంగా నడుచుకున్నారని, అభ్యంతరాలపై స్పందించేందుకు భారత్‌లో అనేక వ్యవస్థలు ఉన్నాయని తెలిపింది. పౌరుల కోసం భారత రాజ్యాంగంలో, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థల్లో ఎన్నో రక్షణలు ఉన్నాయని పేర్కొంది.ఢిల్లీలో సీజేపీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసనలపై అంతకుముందు ఐరాస మానవహక్కుల సంఘం ప్రతినిధి స్పందించారు. ప్రజలకు ఉన్న నిరసన తెలిపే హక్కును గౌరవించాలని భారత అధికారులకు తాము విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. నిరసనలపై ఆంక్షలు అవసరం మేరకు, తగిన రీతిలో ఉండాలని పేర్కొన్నారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారి విషయంలో సంయమనంతో వ్యవహరించాలని పేర్కొన్నారు. నిర్బంధంలో ఉన్న వారిని తక్షణం, బేషరతుగా విడుదల చేయాలని కూడా డిమాండ్ చేశారు. నిరసనకారులతో అర్థవంతమైన చర్చలు జరిపి వారి అభ్యంతరాలకు పరిష్కారం చూపాలని కూడా సూచించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ సీజేపీ నిరసనలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.

'సర్'పై కాంగ్రెస్ ఆరోపణలను

తిప్పికొట్టండి..

నేతలకు రాంచందర్ రావు పిలుపు

హైదరాబాద్, అక్టోబర్ 10: మీడియా టుడే




సర్' ప్రక్రియపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టాలని నేతలకు బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు పిలుపునిచ్చారు. ఈరోజు(శనివారం) నగరంలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ నేతలు, ఆల్ సెల్స్ కన్వీనర్లు, అధికార ప్రతినిధులు, మీడియా ప్యానలిస్టులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ చేస్తున్న అసత్య ఆరోపణలను క్షేత్రస్థాయిలో తిప్పికొట్టాలన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించిందని వెల్లడించారు. బోగస్ ఓట్ల తొలగింపు ప్రక్రియపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఖండించారు. వరుస ఎన్నికల ఓటములతో కాంగ్రెస్ నేతలు రాజ్యాంగ సంస్థలపై బురదజల్లుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ 'ఓట్ చోరీ' ప్రచారాన్ని ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. స్వచ్ఛమైన ఓటర్ల జాబితా పల్ల ప్రజాస్వామ్యానికి చేకూరే ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నేతలకు రాంచందర్ రావు పిలుపునిచ్చారు.

భారత్ ప్రజాస్వామ్య దేశం..

వలసరాజ్యం కాదు

ఒక దేశ విధానాలను బిలియనీర్లు శాసించకూడదు

ఎలాన్ మస్క్‌కు కమల్‌హాసన్ కౌంటర్



చెన్నై, అక్టోబరు 10: మీడియా టుడే

అమెరికా బిలియనీర్, స్పేస్ ఎక్స్ సంస్థ సీఈవో ఎలాన్ మస్క్‌కు సినీ నటుడు, రాజ్యసభ సభ్యుడు కమల్ హాసన్ గట్టి కౌంటర్ ఇచ్చారు. 'ఒక దేశ విధానాలను బిలియనీర్లు శాసించకూడదు. అది అమెరికన్ అయినా, లేక భారతీయుడైనా..' అని నొక్కి చెప్పారు. భారత్ ప్రజాస్వామ్య దేశమని, అది వలసరాజ్యం కాదని తేల్చిచెప్పారు. నెట్‌వర్క్‌లు, స్పెక్ట్రమ్‌లు కేవలం కమర్షియల్ ఆస్తులే కాదని, అవి వ్యూహాత్మక మౌలిక సదుపాయాలని భారత్‌కు తెలుసన్నారు. భారతదేశ జాతీయ భద్రతపై రాజీకి తావులేదని 'ఎక్స్'లో కమల్ స్పష్టం చేశారు. తన కంపెనీ 'స్టార్‌లింక్'కు భారత్‌లో అనుమతుల విషయంలో జాప్యం జరుగుతోందంటూ మస్క్ చేసిన విమర్శలపై కమల్‌హాసన్ ఈ విధంగా స్పందించారు. 'మారుమూల ప్రాంతాల్లో నివసించేవారికి సైతం సరసమైన ధరకు అత్యంత నాణ్యమైన ఇంటర్నెట్ సేవలను ఉపగ్రహం ద్వారా అందించే విషయంలో భారతీయ కంపెనీలతోపాటు అంతర్జాతీయ ప్రొవైడర్ల నుంచి పోటీని భారత్ తప్పక ఆహ్వానించాలి. అయితే, ప్రతి దేశం సొంత ప్రయోజనాల ఆధారంగా నిర్ణయం తీసుకుంటుంది' అని కమల్ తేల్చి చెప్పారు. తమ దేశ ప్రయోజనాలను కాపాడుకునే పశ్చిమదేశాలు స్వేచ్ఛా మార్కెట్ల గురించి ఉపన్యాసాలు ఇవ్వకూడదన్నారు. 'స్వదేశీ పరిశ్రమలను కాపాడుకునేందుకు చైనా ఈవీలపై అమెరికా 100 శాతం టారీ?ఫలు విధించింది. అదే విధంగా భారతదేశం తమ స్వదేశీ తయారీదారుల ప్రయోజనాలను కాపాడుకునేందుకు చర్యలు తీసుకుంది' అని పేర్కొన్నారు.

మణిపూర్‌లో మళ్లీ హింస..

ఐదుగురి మృతి

ఇంఫాల్, అక్టోబరు 10: మీడియా టుడే

మణిపూర్‌లో మరోసారి హింస చెలరేగింది. కామ్జోంగ్, ఉఖ్రుల్ జిల్లాల్లో జరిగిన కాల్పుల్లో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో కుకీలకు చెందిన మహిళ సహా ముగ్గురు, నాగాలకు చెందిన ఇద్దరు ఉన్నారు. అధికారుల వివరాల ప్రకారం.. కామ్జోంగ్ జిల్లాలోని చస్సాద్ గ్రామంలో శనివారం ఉదయం అనుమానిత సాయుధులు జరిపిన కాల్పుల్లో 23ఏళ్ల మైఖేల్ హాకిప్ మరణించారు. అంతకుముందు శుక్రవారం రాత్రి కుకీ మహిళ డోమ్‌ఖోకెయ్ టౌథాంగ్ (42) బుల్లెట్ గాయాలతో మృతి చెందారు. ఆమెకు ఐదుగురు పిల్లలు ఉన్నారు. కామ్జోంగ్ జిల్లాలోని మణిపూర్, మయన్మార్ సరిహద్దులోని నింగ్చో గ్రామంలో శనివారం జరిగిన కాల్పుల్లో నాగాలకు చెందిన న్గాచాన్సో నింగ్షెన్ (35), లీషిషాన్ లీషాదాన్ (48) హతమయ్యారు. ఉఖ్రుల్ జిల్లాలోని టీఎం కసోం సమీపంలో యావోలిన్ వద్ద జరిగిన దాడిలో సంద?పరాయ్ (40) ప్రాణాలు కోల్పోయారు. ఆయన ప్రయాణిస్తున్న వాహనంపై సాయుధులు కాల్పులు జరిపినట్లు సమాచారం. మరోవైపు చస్సాద్‌లో పది ఇళ్లు, ఇరవై దుకాణాలకు నిప్పు పెట్టారు.

కమల బంధంలో అంబానీ!

బీజేపీకి ప్రచారం చేసే సంస్థకు భారీ నిధులు- విరాళాల సేకరణలో రిలయన్స్‌కు చెందిన ఓ కంపెనీ

- రూ.385 కోట్లు ఇచ్చిన అంబానీ

- 'స్టార్ లింక్' వ్యవహారంలో రిలయన్స్‌పై మస్క్ అక్కసు -పత్రికలు, చానళ్ల కథనాల స్క్రీన్ షాట్లతో పోస్టులు

న్యూఢిల్లీ, అక్టోబరు 10 : మీడియా టుడే

'స్టార్ లింక్' వ్యవహారంలో రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీని లక్ష్యంగా స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ మాటల దాడి పెంచారు. బీజేపీకి రాజకీయంగా ప్రచారం చేసి పెట్టడానికి అంబానీ రూ.కోట్లు వెచ్చిస్తున్నారని ఆరోపించారు. బీజేపీకి సోషల్ మీడియాలో ప్రచారం చేసిపెడుతున్న ఓ సంస్థకు ముకేశ్ అంబానీ భారీగా నిధులు అందిస్తున్నారంటూ పత్రికలు, చానళ్లలో వచ్చిన కొన్ని కథనాల స్క్రీన్‌షాట్లను మస్క్ 'ఎక్స్'లో పోస్టు చేశారు. రిలయన్స్‌తో సంబంధం ఉన్న ఓ కంపెనీ బీజేపీ రాజకీయ అవసరాల కోసం పెద్ద ఎత్తున విరాళాలను సేకరిస్తోందని మస్క్ ఆరోపించారు. 'ఫేస్‌బుక్‌లో బీజేపీకి ఆదరణ కోసం పనిచేస్తున్న కంపెనీకి రిలయన్స్ దన్నుగా ఎందుకుంది?' అంటూ 2022లో 'అల్ జజీరా' ఒక కథనం ప్రసారం చేసింది. రిలయన్స్ బీజేపీకి రూ. 385 కోట్లు, శివసేనకు రూ.25 కోట్లు ఎన్నికల బాండ్ల ద్వారా సమకూర్చిందంటూ 2024లో 'ఇండియన్ ఎక్స్‌పట?ర్'లో ఒక కథనం వచ్చింది. ఈ రెండింటినీ షేర్ చేస్తూ, ముకేశ్ అంబానీపై ఎలాన్ మస్క్ తన అక్కసును వెళ్లగక్కారు. కొన్నిరోజులుగా అంబానీ లక్ష్యంగా మస్క్ విమర్శల దాడి సాగిస్తున్నారు. 'మిస్టర్ ప్రైమ్ మినిస్టర్ అంబానీ..' అంటూ శుక్రవారం సంచలన వ్యాఖ్యతో మస్క్ పోస్టు పెట్టారు. ఉపగ్రహ ఇంటర్నెట్ రంగంపై తన గుత్తాధిపత్యం నిలుపుకొనేందుకు ముకేశ్ అంబానీ ప్రయత్నిస్తున్నారని ఆ పోస్టులో ఆరోపించారు. "భారత్‌లో స్టాక్ లింక్ ప్రవేశానికి వ్యతిరేకంగా శక్తివంతమైన ఆర్థిక ప్రయోజనాలు పనిచేస్తున్నాయి. ప్రభుత్వంలో పలుకుబడి కలిగిన సంపన్న వర్గాలు మా రాకను ఇష్టపడటం లేదు." అని విమర్శించారు. "నన్ను క్షమించండి అంబానీ గారు! భారత్‌కు మీరే నిజమైన బాస్ అని గ్రహించలేకపోయాను. భారత పౌరులను దోచుకునే అవకాశం వదులుకోవాలని మీరు అనుకోరు. అలాంటప్పుడు స్టార్ లింక్‌ను ఎలా అనుమతిస్తారు?" అంటూ వ్యాఖ్యానించారు.

మేం స్వతంత్రులం: జ్యోతిరాదిత్య

మస్క్ వరుస విమర్శలపై కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు స్పందిస్తూనే ఉంది. టెలికాం, ఉపగ్రహ సేవలకు సంబంధించిన నిబంధనలు నిష్పక్షపాతంగా, పక్కాగా రూపొందాయని వివరించింది. ఎంపిక పద్ధతిని అనుసరిస్తున్నామనేది అపోహ మాత్రమేనని తేల్చింది. ఎలాన్ మస్క్ 'స్టార్ లింక్', రిలయన్స్ 'జియో', భారతి 'వన్ వెబ్'... దేశంలో ఉపగ్రహ ఇంటర్నెట్ లైసెన్స్ పొందాయని కేంద్ర టెలికాం శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వివరించారు. మరో సంస్థ అమెజాన్ ఆసక్తి వ్యక్తీకరణను ప్రకటించిందని తెలిపారు. రెవెన్యూ ఆధారంగా చార్జీలను నిర్ణయించి తర్వాత, స్పెక్ట్రమ్‌ను కేటాయిస్తామని తెలిపారు. రక్షణ షరతులను అంగీకరించే దాన్నిబట్టి వాటికి అనుమతులు లభిస్తాయన్నారు. ఏ రంగంలోనూ గుత్తాధిపత్యం భారత్ అంగీకరించబోదని తేల్చిచెప్పారు. తమకు వినియోగదారుల సౌకర్యమే ముఖ్యమన్నారు. "సాంకేతికత విషయంలో మేం స్వతంత్రులం. మా వినియోగదారులకు ప్రతి సేవనూ అందుబాటులో ఉంచుతాం. అన్ని కంపెనీల సర్వీసులు వారికి అందించడం లక్ష్యంగా మేం పనిచేస్తాం. అందులో ఏ సర్వీసు ను మార్కెట్‌నుంచి పొందాలో వినియోగదారే నిర్ణయించుకుంటారు" అని సింధియా వివరించారు.

నేటిలోగా విడుదల చేయకపోతే

నిరాహారదీక్ష: వాంగ్‌చుక్



న్యూఢిల్లీ అక్టోబరు 10: మీడియా టుడే

పోలీసులు శనివారం నిర్బంధించిన యువ ఉద్యమకారులను ఆదివారం నాటికి విడుదల చేయకపోతే తాను మరోసారి నిరాహారదీక్షకు దిగుతానని, లేదా పాదయాత్ర ప్రారంభిస్తానని ప్రముఖ సామాజిక కార్యకర్త, విద్యావేత్త సోనమ్ వాంగ్‌చుక్ కేంద్రప్రభుత్వాన్ని హెచ్చరించారు. 'ఢిల్లీలో జరిగే ఉద్యమం శాంతియుతంగా, ఐక్యంగా ఉండాలని పిలుపునిస్తూ శుక్రవారం నేను సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టాను. కానీ, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశం అప్రకటిత ఎమర్జెన్సీలోకి వెళ్తుందని అస్సలు ఊహించలేదు. ఎంతోమంది యువనేతలు ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్నారని సంతోషించాను.. కానీ, వారినందరినీ అరెస్టు చేశారు. వాళ్లను రేపటిలోగా విడుదల చేయకపోతే నిరాహారదీక్షకు లేదా పాదయాత్రకు దిగాల్సి వస్తుంది' అని పేర్కొన్నారు.

వాట్సాప్ డీపీ (ప్రొఫైల్ పిక్చర్) మోసాలు మరియు డిజిటల్ అరెస్ట్ పేరుతో సాగిన

సైబర్ నేరాల కేసులను ఛేదించిన హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు

కేవలం ఒక్క నెల వ్యవధిలోనే 38 కేసులలో 88 లక్షల రూపాయలను బాధితులకు తిరిగి రీఫండ్ (వాపస్) చేసిన హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు

Refund Abstract for the month of September-2026				
Sl. No	Cases	MO	Amount Lost	Refund
1	17	Investment Fraud	7,68,42,420	9,20,201
2	11	Trading Fraud	8,43,49,836	40,24,762
4	5	OTP fraud	23,71,465	24,68,321
5	2	APK File Fraud	8,18,716	5,50,832
6	1	Advertisement Fraud	1,29,000	50,016
7	1	Digital Arrest	85,00,047	6,91,076
8	1	Unauthorized UPI Transactions	4,84,674	1,42,926
	38	Total	17,34,96,158	88,48,134

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 10:
హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, సెప్టెంబర్ 2026లో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు 38 సైబర్ మోసాల కేసుల్లో బాధితులకు 88.48 లక్షలను తిరిగి ఇప్పించారు. అలాగే, 23 కేసులకు సంబంధించి తొమ్మిది రాష్ట్రాల్లో 35 మందిని అరెస్టు చేశారు.నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (చీజ్రా) ద్వారా ఫిర్యాదులు స్వీకరించిన తర్వాత, పోలీసులు ఆ నెలలో 83 ఎఫ్ఐఆర్‌లను (ళీ×=o) నమోదు చేశారు.తిరిగి ఇప్పించిన సొమ్ముకు సంబంధించిన గణాంకాల ప్రకారం, ఆ 38 కేసుల్లో బాధితులు మొత్తం 17.34 కోట్లు నష్టపోయారు. ఇందులో ట్రేడింగ్ మోసాలకు సంబంధించి అత్యధిక మొత్తం 40.24 లక్షలు బాధితులకు తిరిగి లభించింది 11 కేసుల్లో.

ట్రేడింగ్ మరియు పెట్టుబడి మోసాలకే అధిక మొత్తంలో రీఫండ్
పోలీసులు 17 పెట్టుబడి మోసాల కేసుల్లో 9.20 లక్షలు, ఒక 'డిజిటల్ అరెస్ట్' కేసులో 6.91 లక్షలు మరియు హానికరమైన ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజీ (ఖ్రూఖ) ఫైళ్లకు సంబంధించిన రెండు కేసుల్లో 5.50 లక్షలను బాధితులకు తిరిగి ఇప్పించారు.అలాగే, ఐదు 'వన్-టైమ్ పాస్‌వర్డ్' (ఖ్రూ) మోసాల కేసుల్లో 24.68 లక్షలు, అనధికృత 'యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్' (ఖ్రూ×) లావాదేవీలకు సంబంధించిన ఒక కేసులో 1.42 లక్షలు మరియు ఒక ప్రకటనల (ధnజవతీఅంవఎవత్) మోసం కేసులో 50,016 మొత్తాన్ని కూడా పోలీసులు



బాధితులకు తిరిగి ఇప్పించారు.

తొమ్మిది రాష్ట్రాల్లో 35 మంది అరెస్టు
ప్రత్యేక ఆపరేషన్లలో అరెస్టు అయిన 35 మందిలో, తెలంగాణకు చెందిన 10 మంది, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన తొమ్మిది మంది, మహారాష్ట్రకు చెందిన ఆరుగురు ఉన్నారు. కేరళ, ఉత్తరప్రదేశ్‌లలో మూడేసి అరెస్టులు జరగ్గా, బీహార్, హర్యానా, రాజస్థాన్, పంజాబ్‌లలో ఒక్కొక్కరిని అరెస్టు చేశారు.ఈ కేసుల్లో సోషల్ మీడియా మోసం, పెట్టుబడి కుంభకోణాలు, డిజిటల్ అరెస్టు, ట్రేడింగ్ మోసం, గుర్తింపు దొంగతనం, బెదిరింపులు, ఉద్యోగ మోసం, కస్టమర్ కేర్ మోసం, ప్రకటనల మోసం వంటివి ఉన్నాయి. పోలీసులు 10 మొబైల్ ఫోన్లు, ఏడు చెక్ బుక్కులు, ఒక షెల్ కంపెనీ స్టాంపును స్వాధీనం చేసుకున్నారు.

140 అనుమానాస్పద సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను పోలీసులు తొలగించారు
సెప్టెంబర్ నెలలో, హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో 140 అనుమానాస్పద ప్రొఫైల్స్‌ను గుర్తించారు. వీటితో పాటు అభ్యంతరకరమైన కంటెంట్, తప్పుదోవ పట్టించే బెట్టింగ్ అంచనాలు, పెట్టుబడి పథకాలు, ఇతర మోసపూరిత సేవలను ప్రచారం చేస్తున్న 30 చెల్లింపు ప్రకటనలను కూడా గుర్తించారు. ఈ 140 ప్రొఫైల్స్‌ను ఆయా ప్లాట్‌ఫామ్‌లకు నివేదించగా, వాటిని తొలగించినట్లు అధికారులు తెలిపారు.తమ విస్తృత సైబర్ పెట్రోల్ కార్యకలాపాలలో భాగంగా, ఈ యూనిట్ ఆన్‌లైన్ గేమింగ్, చట్టవిరుద్ధమైన బెట్టింగ్ మరియు నకిలీ పెట్టుబడి వెబ్‌సైట్‌లకు సంబంధించిన 1,457 సోషల్ మీడియా ప్రొఫైల్‌లను మరియు 2,603 చెల్లింపు ప్రచార ప్రకటనలను గుర్తించి తొలగించింది. ప్రమోటర్లపై పోలీసులు తొమ్మిది ఎఫ్ఐఆర్‌లను నమోదు చేశారు.

జోనల్ సైబర్ సెల్‌లు 67.54 లక్షల రీఫండ్‌లను సులభతరం చేశాయి
జోనల్ సైబర్ సెల్‌లకు 2,767 చీజ్రా పిటిషన్లు అందాయి మరియు 381 ఎఫ్ఐఆర్‌లను నమోదు చేశాయి. వారు 10 కేసులకు సంబంధించి 11 మందిని అరెస్టు చేయడంతో పాటు, బాధితులకు 67.54 లక్షల రీఫండ్‌లను సులభతరం చేశారు.సి-మిత్ర చొరవ కింద, పోలీసులు బాధితులకు మార్గనిర్దేశం మరియు మద్దతు అందించడానికి 1,928 కాల్స్ చేశారు, అలాగే అందిన ఫిర్యాదుల ఆధారంగా 307 జీరో ఎఫ్ఐఆర్‌లను నమోదు చేశారు.

డిజిటల్ అరెస్ట్ స్కామ్‌ల పట్ల పోలీసుల హెచ్చరిక
ఒక కేసులో, హైదరాబాద్‌కు చెందిన ఒక వ్యక్తి, డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లో భాగంగా అధికారులుగా నటిస్తున్న వ్యక్తులు తన తల్లిని మోసగించి ఆమె నుండి 6,60,543 బదిలీ చేయించుకున్నారని ఫిర్యాదు చేశారు. 2025 సెప్టెంబర్‌లో ఆమె మరణించిన తర్వాత, ఆమె కుమారుడు ఆమె ఫోన్‌లో మోసానికి సంబంధించిన సంభాషణలను కనుగొన్నారు.పోలీసులు కేసు నమోదు చేసి, పూణేకు చెందిన 27 ఏళ్ల శుభం మోహన్ లోంధేను అరెస్టు చేశారు. ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.ప్రభుత్వ ఏజెన్సీలకు ప్రాతినిధ్యం వహిస్తున్నామని చెప్పుకునే వ్యక్తుల నుండి వచ్చే డబ్బు అభ్యర్థనలను ధృవీకరించుకోవాలని, ధృవీకరించని పెట్టుబడి సమూహాలకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద ఖ్రూఖ ఫైల్‌లను డౌన్‌లోడ్ చేయవద్దని లేదా తెలియని లింక్‌లపై క్లిక్ చేయవద్దని పోలీసులు పౌరులకు సూచించారు. వారు నకిలీ వాట్సాప్ ప్రొఫైల్‌లు, సెక్స్‌టార్షన్ మరియు ఆన్‌లైన్ నకిలీ గుర్తింపుల పట్ల కూడా హెచ్చరించారు.సైబర్ మోస బాధితులు హెల్ప్‌లైన్ 1930 లేదా అధికారిక పోర్టల్ ద్వారా సంఘటనలను నివేదించవచ్చు.

తెలంగాణ వైద్య శాఖ మంత్రి రాజీనామా చేయాలి

ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మిస్ హేమా సుదర్శన్ జిల్లోజు

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 10:
మెడికవర్ ఆసుపత్రి వరుస మరణాలపై సమగ్ర విచారణ జరపాలి. వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ బాధ్యత వహించాలి, వెంటనే రాజీనామా చేయాలి అని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మిస్ హేమా సుదర్శన్ జిల్లోజు అన్నారు.సికింద్రాబాద్ మెడికవర్ ఆసుపత్రిలో సెప్టెంబర్ 21, 22 తేదీల్లో తక్కువ వ్యవధిలో పలువురు రోగులు మృతి చెందినట్లు వెలువడిన వార్తలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మిస్ హేమా సుదర్శన్ జిల్లోజు అన్నారు. ఇంత తీవ్రమైన ఘటనకు సంబంధించిన సమాచారం ఆలస్యంగా ప్రజల ముందుకు రావడం మరింత ఆందోళనకరమన్నారు. ప్రజల ప్రాణాలకు సంబంధించిన ఇలాంటి ఘటనలను ప్రభుత్వం ఎందుకు ముందుగానే గుర్తించలేదు? సంబంధిత అధికారులు ఏ చర్యలు తీసుకున్నారు? అనే ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రైవేట్ ఆసుపత్రులపై వరుసగా వస్తున్న ఫిర్యాదులు, అధిక బిల్లులు, వైద్య సేవల్లో లోపాల ఆరోపణలు, రోగుల భద్రతకు సంబంధించిన ప్రశ్నలు ఉన్నప్పటికీ ప్రభుత్వం తగిన నియంత్రణ చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని ఆప్ తెలంగాణ కన్వీనర్ మిస్ హేమా అన్నారు. వైద్య ఆరోగ్య శాఖను పర్యవేక్షించే మంత్రి దామోదర్ రాజనర్సింహ ఈ ఘటనపై నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలి అని ఆమె డిమాండ్ చేశారు. విజయశాంతి గతంలో ప్రశ్నించినా పరిస్థితి ఎందుకు మారలేదు? ప్రైవేట్ ఆసుపత్రుల్లో జరుగుతున్న అధిక వసూళ్లు, ప్రజలపై పడుతున్న వైద్య ఖర్చుల భారంపై విజయశాంతి గతంలో కూడా బహిరంగంగా ప్రశ్నలు లేవనెత్తారు. అయినప్పటికీ ప్రైవేట్ ఆసుపత్రులపై ఫిర్యాదులు, ఆరోపణలు కొనసాగుతుండటం ఆందోళనకరమన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని, ప్రాణాలను కాపాడాల్సిన ప్రభుత్వం ప్రైవేట్ ఆసుపత్రులపై సమర్థవంతమైన నియంత్రణ వ్యవస్థను ఎందుకు అమలు చేయడం లేదో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఖ్రూతో పాటు కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణకు డిమాండ్.
మెడికవర్ ఆసుపత్రిలో జరిగినట్లు వార్తల్లో వచ్చిన మరణాలపై:(1): ప్రత్యేక వైద్య నిపుణుల కమిటీతో విచారణ జరపాలి(2): ప్రతి మరణానికి సంబంధించిన మెడికల్ రికార్డులు, చికిత్స వివరాలు, ×జఖ రికార్డులు, బిల్లులను పరిశీలించాలి(3): అవసరమైతే ప్రత్యేక దర్యాప్తు బృందం (ూ×ు) ఏర్పాటు చేయాలి(4): ఆర్థిక అవకతవకలు లేదా ఇతర నేరపూరిత అంశాలు ఉంటే జున, జదీ× వంటి సంస్థల ద్వారా కూడా విచారణ జరపాలి(5): ఆసుపత్రి యాజమాన్యం, పెట్టుబడులు, సంబంధిత వ్యక్తులు/సంస్థల మధ్య ఆర్థిక సంబంధాలపై వస్తున్న ఆరోపణలను పూర్తిగా పరిశీలించాలి (6): విచారణ నివేదికను ప్రజల ముందుంచాలి"తెలంగాణలో ప్రైవేట్ ఆసుపత్రులపై వస్తున్న ఫిర్యాదులు, ఆరోపణలు ఇకపై కేవలం వార్తలుగా మిగిలిపోకూడదు. ప్రతి ఘటనపై ప్రభుత్వం బాధ్యత వహించి నిజాలను ప్రజల ముందుకు తీసుకురావాలి. మెడికవర్ ఘటనపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి, బాధ్యులెవరైనా కఠిన చర్యలు తీసుకోవాలి. వైద్య శాఖ మంత్రి బాధ్యత వహించి రాజీనామా చేయాలి."అని మిస్ హేమా సుదర్శన్ జిల్లోజు అన్నారు.

ఆడపడుచుల ఆత్మ గౌరవం బతుకమ్మ

బతుకమ్మ వేడుకలకు ఆహ్వానం -అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు

ఆడపడుచులందరూ పాల్గొని విజయవంతం చేయాలి -మున్సిపల్ చైర్పర్సన్ ఎర్నేని కుసుమ

కోదాడ, అక్టోబర్ 10 (మీడియా టుడే)-:
బతుకమ్మ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు, పూల సౌందర్యానికి ప్రతీక. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఐకమత్యం, స్త్రీల సృజనాత్మకతను చాటిచెప్పే అద్భుతమైన పండుగ బతుకమ్మ అని మున్సిపల్ చైర్పర్సన్ ఎర్నేని కుసుమ అన్నారు. శనివారం కోదాడ బాయ్స్ హై స్కూల్ నందు కోదాడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న బతుకమ్మ వేడుకల ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ... మహిళా మణులు అందరికీ బతుకమ్మ పండుగ మరియు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మాట్లాడుతూ..బతుకమ్మ అంటే "బతుకు అమ్మా!" అని అర్థం. అమ్మవారిని ప్రకృతి స్వరూపిణిగా భావించి, వివిధ రకాల కాలానుగుణ పూలతో బతుకమ్మను పేర్చి, భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. మహిళలు, బాలికలు సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మ చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ సంబరాలు జరుపుకుంటారని తెలిపారు. బతుకమ్మ పండుగ రోజు వారి విశిష్టత గురించి వివరించారు. బతుకమ్మ పండుగ విశిష్టతప్రకృతి ఆరాధన తంగేడు, గునుగు, బంతి, చామంతి వంటి పూలతో ప్రకృతిని పూజించడం జరుగుతుందన్నారు. గౌరీదేవిని పూజిస్తూ మహిళల జీవన సౌభాగ్యం, కుటుంబ శ్రేయస్సును ఆకాంక్షించడం స్త్రీల గౌరవం అని అన్నారు. కులమత భేదాలు లేకుండా మహిళలంతా ఒకచోట చేరి పండుగ జరుపుకోవడం బతుకమ్మ ప్రత్యేకత అన్నారు. జానపద పాటలు, ఆటలు, సంప్రదాయ దుస్తులు, పూల అలంకరణలతో ప్రాంతీయ వారసత్వాన్ని కాపాడుకోవడం, స్థానికంగా లభించే పూలను ఉపయోగించడం ద్వారా ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేయడం, బతుకమ్మను సాధారణంగా ఆశ్వయుజ మాసంలో మహాలయ అమావాస్య నుంచి తొమ్మిది రోజులపాటు జరుపుకుంటారు. ప్రతి రోజుకు



ఒక ప్రత్యేకమైన పేరు, నైవేద్యం, ఆచార ప్రాధాన్యం ఉంటాయి అన్నారు. ఈ కార్యక్రమంలో నూనె సులోచన, మున్సిపల్ అధికారులు స్థానిక నాయకులు కౌన్సిలర్ వంగూరి గోపి, కొల్లు చిత్రయ్య, మందలపు శేషయ్య, మైలారి శెట్టి భాస్కర్, మల్లె కొండలు, ఎర్నేని రత్న కుమార్, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

దసరా సెలవుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు

కోదాడ,అక్టోబర్ 10 (మీడియా టుడే)-:
తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన విద్యా క్యాలెండర్ ప్రకారం రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు అక్టోబర్ 10వ తేదీ నుండి అక్టోబర్ 22వ తేదీ వరకు మొత్తం 13 రోజుల పాటు దసరా సెలవులు ప్రకటించినట్లు కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ తెలిపారు. అక్టోబర్ 23వ తేదీన పాఠశాలలు తిరిగి ప్రారంభం కానున్నాయి. జిల్లా విద్యాశాఖాధికారి, సూర్యాపేట వారి ఆదేశాల మేరకు కోదాడ మండల పరిధిలోని అన్ని ప్రైవేట్, ఎయిడెడ్ మరియు అన్‌ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.దసరా సెలవులలో పదో తరగతి విద్యార్థులతో పాటు ఏ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించరాదని ఆదేశించారు. సెలవుల సమయంలో పాఠశాలలను నిర్వహించడం లేదా విద్యార్థులను పాఠశాలలకు పిలిపించి ప్రత్యేక తరగతులు, సహ పాఠ్య కార్యక్రమాల పేరుతో పాఠశాల నిర్వహించడం వంటి చర్యలకు పాల్పడితే, సంబంధిత పాఠశాలలపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, పాఠశాల గుర్తింపు రద్దుకు సంబంధించిన చర్యలు చేపడతామని హెచ్చరించారు.కావున, అన్ని పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ ఆదేశాలను దసరా సెలవులను తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలను ఉల్లంఘించరాదని కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు.

కరెంట్ కోసం రోడెక్కిన నడిగూడెం అన్నదాతలు

రైతులకు కరెంట్ ఇవ్వలేని ప్రభుత్వానికి పాలించే అర్హత లేదు

వ్యవసాయ విద్యుత్ పై నిర్లక్ష్యం వీడాలి. రైతులకు న్యాయం చేయాలి.

నడిగూడెం, అక్టోబర్ 10. మీడియా టుడే;
విద్యుత్ కోతలను నిరసిస్తూ రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని మండల కేంద్రంలో గల ప్రధాన రహదారిపై శనివారం రైతులు బైఠాయించి మెరుపు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రైతులకు కనీసం 7:00 గంటల కరెంటు ఇవ్వట్లేదని, తాము లక్షల్లో పెట్టుబడి పెట్టి కళ్ళముంది పంట పొలాలు ఎండిపోతుంటే బాధేస్తుందని రైతులు వాపోయారు. విద్యుత్ కోతలకు నిరసనగా రైతులు తమ మెడలో విద్యుత్ వైర్ వేసుకొని నిరసన తెలియపరిచారు విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై తేజస్విని హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని రైతుల సమస్యలను స్థానిక విద్యుత్ ఏ.ఈ వెంకట గణేష్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యుత్ ఏ.ఈ ట్రాన్స్ఫారం సాంకేతిక సమస్య వల్ల కరెంట్ సప్లై లో కోతలు విధిస్తున్నామని, మంగళవారం నాటికి విద్యుత్ సమస్యలను అధిగమించి



రైతులకు న్యాయమైన విద్యుత్ అందిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమింప వేశారు. ఈ కార్యక్రమంలో రైతులు నక్క సైదులు, గుండు శ్రీను, దున్న ప్రవీణ్, తంగేళ్ళ మహేష్, మహమ్మద్ రఫీ, ఎస్కే జలీల్, బెల్లంకొండ సత్యనారాయణ, జాన్ షరీఫ్, గునుగుంట్ల పోతురాజు, చెమట వీరబాబు, తదితరులు పాల్గొన్నారు

ప్రియాసిమెంట్.రెడీమిక్స్.ప్లాంటును సందర్శించినశ్రీచైతన్యతృతీసంవత్సరం విద్యార్థులు



నేలకొండపల్లి అక్టోబర్ 10 మీడియా టుడే ప్రతినిధి
శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల సివిల్ విభాగం తృతీయ సంవత్సర విద్యార్థులు ప్రాజెక్ట్ వర్క్‌లో భాగంగా ప్రియా సిమెంట్ రెడీమిక్స్.ప్లాంట్‌ను సందర్శించారు.క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా విద్యార్థులు సిమెంట్ మిక్సింగ్ ప్రక్రియ, నాణ్యతా ప్రమాణాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం గురించిఅడిగితెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. స్థానిక ప్రియా సిమెంట్ డీలర్ దోసపాటి వెంకన్న ప్లాంట్ సందర్శనకు అవసరమైన ఏర్పాట్లు చేసి,విద్యార్థుల ప్రాజెక్ట్ వర్క్‌కు పూర్తి సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ నర్సింగరావు, టెక్నికల్ ఇంజనీర్ అనిల్, సేల్స్ ఆఫీసర్.మధార్.పాల్గొన్నారు.పరిశ్రమల పనితీరుపై ప్రత్యక్ష అవగాహన కల్పించినందుకు విద్యార్థులు,అధ్యాపకులు ఆయనకుకృతజ్ఞతలుతెలిపారు.

హైడ్రా పేరుతో వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు

ఏసీబీ, హైడ్రా, పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్న హైడ్రా

బాపట్ల కృష్ణమోహన్,మీడియా టుడే, అక్టోబర్ 10:
హైడ్రా పేరుతో వసూళ్లకు పాల్పడితే వెంటనే ఫిర్యాదు చేయాలని శుక్రవారం హైడ్రా ఒక ప్రకటనలో కోరింది. ఏసీబీ(యాంటీ కరప్షన్ బ్యూరో) లేదా స్థానిక పోలీసు స్టేషన్లో కూడా ఫిర్యాదు చేయాలని సూచించింది. అక్రమ కట్టడాలు, అనుమతి లేని నిర్మాణాలపై హైడ్రా ఎక్కడా నేరుగా చర్యలు తీసుకోదని స్పష్టం చేసింది. జీహెచ్ ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీల విజ్ఞప్తి మేరకే ప్రమాదకరమైన భవనాలను హైడ్రా తొలగిస్తోందని పేర్కొంది. హైడ్రా పేరుతో బెదిరింపులకు పాల్పడడం.. ప్రజలను భయపెట్టి డబ్బులు గుంజినట్లు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలు, తమకు నేరుగా వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో హైడ్రా ఈ ప్రకటన చేసింది. కూలిపోయే స్థితిలో ఉండి.. ప్రజల ప్రాణాలకు ముప్పుగా పరిణమించే భవనాలపై హైడ్రా చర్యలు తీసుకుంటుంది. ఇలాంటి భవనాల్లో హాస్టళ్లు నిర్వహించరాదని ఇప్పటికే హితవు పలికింది. సురక్షితమైన భవనాల్లోకి హాస్టళ్లు మార్చాలని సూచించింది. ఇందుకుగాను డిసెంబరు 31వ తేదీ వరకూ గడువు ఇచ్చిన విషయాన్ని హైడ్రా ఈ సందర్భంగా గుర్తు చేసింది. హైడ్రా పేరు చెప్పి డబ్బులు దండుకునే వారిపై నేరుగా హైడ్రా, ఏసీబీ కార్యాలయాల్లో ఫిర్యాదు చేయాలని సూచించింది. అలాగే స్థానిక పోలీసు స్టేషన్లో కూడా ఫిర్యాదు చేయాలని పేర్కొంది. హైడ్రా పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే వారు చెప్పిన మాటలు నమ్మి ఎలాంటి చెల్లింపులు చేయవద్దని సూచించింది. ఫిర్యాదు చేయాల్సిన నంబర్లు:(1): ఏసీబీ టోల్‌ఫ్రీ నంబరు 1064(2): హైడ్రా కంట్రోల్ రూం టోల్‌ఫ్రీ నంబరు 1070

చివరి ఆయకట్ట వరకు నీటిని అందిస్తాం



జగిత్యాల మీడియా టుడే-అక్టోబర్ 10
జగిత్యాల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలోమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎల్ నీ ఓ ప్రభావం వల్ల వాతావరణం లో మార్పు వల్ల వర్షాలు సరిగ్గా పడలేదు..అందువల్ వరి పంట వేసిన రైతులు కొంత ఇబ్బందిపడ్డారు...జిల్లా లో 3 లక్షల ఎకరాల లో రైతులు వరి పంట వేశారు...స్ ఆర్ ఎస్ పి నుండి నీరు విడుదల అయితే కానీ 4పంట చేతికి వచ్చే పరిస్థితి లేదు అని రైతులు అంటున్నారు...ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మంత్రులు మరియు ఎం ఎల్ ఏ లు అంత కలిసి ముఖ్యమంత్రి కి వివరించగా సానుకూలంగా స్పందించారు...ఈ రోజు ఉదయం నీరు విడుదల చేశారు రోజుకు 2వెల్ల క్యూసెక్ నీరు 9 రోజులు విడుదల చేస్తాం...ప్రస్తుతం నీటి విడుదలకు ముఖ్యమంత్రి, నేటిపరదుల శాఖ మంత్రి మొదట ఒప్పుకోలేదు...మేము విన్నవించగా ఒప్పుకున్నారు..జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులకురోల్లవాగు ప్రాజెక్ట్, ఎస్ ఆర్ ఎస్ పి లకు మరమత్తులు చేసి చివరి ఆయకట్ట వరకు నీరు అందిస్తాం...ప్రజాపాలనప్రభుత్వం మేము అందరం ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలి అని పరితపిస్తున్నాం...వర్ష పథం తగ్గింది..ఉన్న నేటి నీ పొదుపు గా ఎలా ఉపయోగించాలి అనే విషయం పై విద్యుత్ కొరత లేకుండా ఎలా రైతులను ఆదుకోవాలి అనే అంశం పై మంత్రులు , ఎం ఎల్ ఏ లు సమావేశం ఏర్పాటు చేసుకొని నిర్ణయం తీసుకుంటాం..రాబోయే రోజుల్లో రైతులు వరి కి ప్రత్యామ్నయ పంటల పై దృష్టి పెట్టాలి..ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్పర్సన్ సమీండ్ల వాణీ,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, గట్టు సతీష్, తదితరులు పాల్గొన్నారు

సూర్యాపేటను కరువు జిల్లాగా ప్రకటించాలి

సిపిఎం మండల కమిటీ సభ్యులు కేసగాని భద్రయ్య

నడిగూడెం , అక్టోబర్ 10. మీడియా టుడే:



జిల్లాల్లో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా వరి పంటలు ఎండిపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం సంధించకపోవడం పట్ల సిపిఎం మండల కమిటీ సభ్యులు కేసగానిభద్రయ్య అగ్రహం వ్యక్తం చేశారు సూర్యాపేట జిల్లాని వెంటనే కరువు జిల్లాగా ప్రకటించి కరువు సహాయక చర్యలను యుద్ధ ప్రాతిపదికను చేపట్టాలని డిమాండ్ చేశారు నడిగూడెం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు జిల్లాలలో రైతులు ఎంతో ఆశతో సాగుచేసిన వరి పంటకు అవసరమైన సమయంలో నీరు విద్యుత్ అందక పంటలు ఎండిపోతున్నాయని అన్నారు పంట చేతికందే సమయంలో విద్యుత్ కోతలు విధించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు కరెంటు కోసం రైతులు పొలాలను వద్ద అడికాపులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని రోజుకు కేవలం 6 గంటలు మాత్రమే విద్యుత్ అందుతుందని ఇలాంటి పరిస్థితుల్లో వ్యవసాయం ఎలా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెబుతున్న క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని అన్నారు కరువు ప్రభావంతో ఉపాధి కోల్పోయిన వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పనులు ఉచితంగా కల్పించి పని దినాలను పెంచాలని డిమాండ్ చేశారు గ్రామీణ ప్రాంతంలో తాగునీరు పశువులకు మేత సాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు

చెన్నారంలోఘనంగాబతుకమ్మ సంబరాలు

పాండవచలకకాలనీపీహెచ్ సీ

స్కూల్లోసంస్కృతిసాంప్రదాయంఉట్టిపడేలా వేడుకలు

నేలకొండపల్లి అక్టోబర్ 10 మీడియా టుడే ప్రతినిధి




నేలకొండపల్లి మండల పరిధిలోని చెన్నారం గ్రామం పాండవ చలక కాలనీలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని తాకాయి. స్థానిక పీహెచ్ సీ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయురాలు రహేనా ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు గ్రామంలోనే ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ప్రాంగణమంతా మగ్రి, గునుగు, తంగేడు పూలతో రంగురంగుల బతుకమ్మలతో కళకళలాడింది. విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని వేసిన కోలాటం నృత్యాలు,బతుకమ్మ చప్పట్లు, జానపద పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారులు పాడిన "బతుకమ్మ బతుకమ్మఉయ్యాలో"పాటలతో పాఠశాల మార్మోగింది. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా పాల్గొన్న నేలకొండపల్లి మండల విద్యాశాఖఅధికారిచలపతిరావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రానికి బతుకమ్మ ఒక ప్రత్యేకమైన సాంస్కృతిక పండుగ అని అన్నారు. బతుకమ్మ పండుగ కేవలం పూల పండుగ మాత్రమే కాదని, తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, ప్రకృతితో మమేకమైన జీవన విధానానికి ప్రతీక అని కొనియాడారు."ప్రతి పాఠశాలలో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల చిన్నారుల్లో మనసంస్కృతి,సంప్రదాయాలపై అవగాహన పెరుగుతుంది. మహిళలంతా కలిసి ఈ పండుగను ఐక్యతతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్రధానోపాధ్యాయురాలు రహేనా మాట్లాడుతూ, విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకే ఈ సంబరాలు నిర్వహించామని తెలిపారు. అనంతరం అత్యంత అందంగా బతుకమ్మను పేర్చిన విద్యార్థినులకు, ఉత్తమ నృత్య ప్రదర్శన చేసిన బృందాలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. చుక్కారావు, డి. జయమ్మ, లలిత, కృష్ణారావు, పీఆర్టీయూ మండల కార్యదర్శి సురేష్, వెంకటేశ్వర్లు, మంజులత, గ్రామ ఉప సర్పంచ్ నెమలి జ్యోతి, వార్డు సభ్యులు సుల్తాన్, వీరబాబు, రమ్య, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. చివరిలో గ్రామ మహిళలంతా కలిసి బతుకమ్మ చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ ఆడిపాడారు.

కుక్క శస్త్ర చికిత్సకు కోసం హైదరాబాద్ నుండి కోదాడకు

- విరిగిన తొడ ఎముక కి రాడ్ , ప్లేట్ వేసి శస్త్ర చికిత్స
- మూగ జీవి కోసం దూర భారాన్ని లెక్కచేయని యజమాని

కోదాడ, అక్టోబర్ 10 (మీడియా టుడే)–:



హైదరాబాద్ నగరానికి చెందిన జంతు యజమాని ఉపాధికోసం ఆవులను పెంచుకుంటున్నాడు. ఇంటివద్ద ఆవులతో పాటు బెల్జియం షెఫర్డ్ జాతికి చెందిన ఒక కుక్కను సాదుతున్నారు. నిన్న మధ్యాహ్నం కుక్క అనుకోకుండా ఆవుల దగ్గరకు వెళ్లేసరికి ఆవు తన్నడంతో కుక్క వెనుక కాలు తొడ ఎముక ముక్కలుగా విరిగింది. తెలిసిన డాక్టర్ ని సంప్రదించగా సూర్యాపేట జిల్లా కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలకు తీసుకెళ్లమని సలహా ఇవ్వడంతో శనివారం ఉదయం హైదరాబాద్ నుండి కోదాడకు కుక్కను తీసుకొని వచ్చారు. కుక్కకి విరిగిన కాలును పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ అత్యంత సంక్లిష్ట ఫ్రాక్చర్ గా గుర్తించి జనరల్ అనస్థీషియా ఉపయోగించి విరిగి ముక్కలైన తీస ఎముకను అతి కష్టం పై జత చేసి ఎముకను జత చేయడానికి రాడ్ వేసి అవిబ్బడలకుండా. స్టీల్ ప్లేట్ తో బిగించి ఎముకలను అతికించి విజయవంతంగా శస్త్ర చికిత్స ముగించారు. సాధారణంగా మనుష్యులకు ఏదైనా ప్రమాదం జరిగితే మెరుగైన వైద్యం కోసం జిల్లాల నుండి హైదరాబాద్ వెళ్ళడం సహజం కాగా దానికి విరుద్ధంగా నమ్మకంతో హైదరాబాద్ నుండి కుక్కను తీసుకుని వచ్చి కోదాడ ప్రాంతీయ పశు వైద్యశాలలో ఆర్థోపెడిక్ శస్త్ర చికిత్సకు రావడం తో జంతు యజమానులు ఆశ్చర్యంగా ఆపరేషన్ తిలకిస్తూ, ఒక మూగ జీవికోసం వ్యయ ప్రయాసలకోర్చి ఇంత దూరం వచ్చిన జంతు ప్రేమికుడి కుక్క ఆపరేషన్ తో తమ కేసులకు ఆలస్యం అయినా సరే సుదూరం నుండి వచ్చిన కుక్క యజమానికి సహకరించి అతిథి లాగా చూసుకొని శస్త్ర చికిత్స అనంతరం వారిని పంపించారు . ఈ శస్త్ర చికిత్సలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా సిరిపురపు సురేంద్ర, సిబ్బంది బడేటి శివ, కాంపాటి చంద్రకళ, రోహిత్ పాల్గొన్నారు

బోర్‌వెల్స్ రీచార్జ్‌కు ఇంకుడు గుంతల ఏర్పాటు

భవిష్యత్తులో నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు - సర్పంచ్ మందుల నాగయ్య

కోదాడ, అక్టోబర్ 10 (మీడియా టుడే)–:



భవిష్యత్తులో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా గుడిబండ గ్రామ పంచాయతీ పరిధిలోని బోర్‌వెల్స్ వద్ద ఇంకుడు గుంతలను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం గుడిబండ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో బోర్‌వెల్ రీచార్జ్ కోసం ఇంకుడు గుంతను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య, ఉప సర్పంచ్ జయసింహారెడ్డి, వార్డు సభ్యులు ఖాజా, నాగశేషు, సక్రు, రమాదేవి, ఫీల్డ్ ఆఫీసర్ భిక్షం, బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బోర్‌వెల్స్ వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం ద్వారా వర్షపు నీరు భూమిలోకి ఇంకి భూగర్భ జలమట్టం పెరిగేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. భూగర్భ జలాలను సంరక్షించడంతోపాటు గ్రామంలో నీటి నిల్వలను పెంచి, భవిష్యత్తులో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ఈ చర్యలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. గ్రామ ప్రజలు సైతం వర్షపు నీటి సంరక్షణపై అవగాహన పెంచుకుని, నీటిని పొదుపుగా వినియోగించాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి




మీడియా టుడే/ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర అక్టోబర్ 10 జిల్లాలోని కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చౌరస్తా వద్ద స్కూటీ పై ప్రయాణిస్తున్న యువకుని గ్యాస్ లారీ వెనుక నుండి ఢీకొట్టడంతో అతను అక్కడికక్కడే మృతి చెందినాడు. ప్రత్యక్ష సాక్షుల ప్రకారం నాగారం శివానందపురి నివాసి అఖిల్ (20) ఉదయం జిమ్ ముగించుకుని ఇంటికి వెళ్లే తరుణంలో ప్రమాదానికి గురి అయ్యాడు. చిన్న వయసులో యువకుడు మృత్యువాత పడటంతో పరిసర ప్రాంతంలో విషాదఛాయలు నెలకొన్నాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని గాంధీ మార్చురికి తరలించారు.

బృందావన్ కాలనీలో రూ.40 లక్షలతో

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

కూకట్పల్లి, అక్టోబర్ 10,(మీడియా టుడే ప్రతినిధి)



హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో రూ.40 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (ఖ+ణ) పైప్‌లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ూూజ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే శ్రీ ఆరెకపూడి గాంధీ గారు హాజరయ్యారు. జలమండలి అధికారులతో కలిసి హైదర్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ నార్నె శ్రీనివాసరావు గారు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

బాలగోపాల్ 17వ సంస్మరణ సభను విజయవంతం చేయండి

టీజేఎస్ రాష్ట్ర నాయకులు ముక్కెర రాజు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 10 మానవ హక్కుల వేదిక, దళిత,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అక్టోబర్ 11 ఆదివారం రోజున హుజురాబాద్ వివిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ (హుజూరాబాద్ క్లబ్) లో జరిగే హక్కుల నాయకుడు బాలగోపాల్ 17 వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని నిర్వాహకులు ఒక సంయుక్త పత్రికా ప్రకటన లో విజ్ఞప్తి చేశారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరిగే ఈ సభకు ప్రధాన వక్తగా ఛత్తీస్ గడ్ హైకోర్టు న్యాయవాది, సామాజిక, హక్కుల కార్యకర్త బేలా భాటియా హాజరుకానున్నారు. నేటి సందర్భానికి బాలగోపాల్ హక్కుల దృక్పథం పై మానవ హక్కుల వేదిక, దళిత, ప్రజా సంఘాల నాయకుల సందేశాలు వుంటాయని వారు పేర్కొన్నారు .ప్రజాస్వామిక వాదులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు డాక్టర్ ఎస్ తిరుపతయ్య, సీనియర్ జర్నలిస్ట్ ఆవునూరి సమ్మయ్య, న్యాయవాది, టీజేఎస్ రాష్ట్ర నాయకులు ముక్కెర రాజు, భారత్ బచావో నాయకులు భీమోజు సదానందం, పొడిశెట్టి వెంకట్రాజం,రచయిత ఇమ్మడి సంపత్ కుమార్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాయిత రాములు,డిటీఫ్ నాయకులు పి.ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్
నాయకులు గుంటి సామ్రాజ్యం, ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళామండలి అధ్యక్షులు రామంచ భరత్, తెలంగాణ సాంస్కృతిక సమాఖ్య నాయకులు బాబ్జీ, ఆర్టీసీ నాయకులు శివదయాల్ సింగ్, మార్త రవీందర్,
వేల్పుల ప్రభాకర్ పిలుపునిచ్చారు.

సిపిఎం జాతీయ కార్యదర్శితో సహా జాతీయ

నాయకత్వ అక్రమ అరెస్టు నిరసిస్తూ : సిపిఎం నిరసన

జ్ఞానేష్ కుమార్ ను వెంటనే తొలగించాలి సిపిఎం డిమాండ్

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 10



కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు, సీజేపీ లు ఇచ్చిన పిలుపులో భాగంగా ఢిల్లీలో నిరసన వ్యక్తం చేయడం కోసం బయలుదేరుతున్న సిపిఎం జాతీయ కార్యదర్శి ఎంఎ బేబీతో సహా జాతీయ కార్యవర్గాన్ని అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ సిపిఎం వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఓటు చోరీ జ్ఞానేష్ కుమార్ ను తప్పించాలని దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం అవుతున్న పట్టించుకోకుండా నియంతృత్వంగా ఆందోళన చేస్తున్న వారిపై నిర్బంధాన్ని ప్రయోగించడం దేశ రాజధాని ఢిల్లీలోకి రైళ్లను రాకుండా రద్దు చేయడం ఆందోళన చేస్తున్న వారిపై పోలీసులతో దాడులు చేయించడం రాజ్యాంగ వ్యతిరేకమైన చర్య అన్నారు ప్రజాస్వామ్య దేశంలో నిరసన తెలిపే హక్కును కాలరాస్తున్న మోడీ షా లకు ప్రజల నుండి ఓటమి తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మోడీ షా లు తమ బుద్ధి మార్చుకొని 13 కోట్ల మంది భారతీయుల ఓట్లను తొలగించిన జ్ఞానేష్ కుమార్ ను వెంటనే తొలగించాలని రాజ్యాంగబద్ధంగా ఎన్నికల కమిషన్ ను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు కల్కూరి రామచంద్రర్, కవిడే సురేష్, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, సహాయ కార్యదర్శి నానాచర్ల రమేష్, నాయకులు కొండూరు సత్తయ్య, శీలం ఇందిర, ద్యానబోయిన యాదగిరి, పైళ్ళ సత్తిరెడ్డి, ఆలకుంట్ల నరసింహ, వేముల లక్ష్మయ్య, గంగాపురం వెంకటేష్, కోరబోయిన మహేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు,

కూకట్‌పల్లి కాంగ్రెస్ మైనారిటీ వైస్ చైర్మన్‌గా

ఎం.డి. నయీమ్‌కు ఘన సన్మానం

కూకట్‌పల్లి, అక్టోబర్ 10 (మీడియా టుడే ప్రతినిధి)



కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ వైస్ చైర్మన్‌గా నియమితులైన ఎం.డి. నయీమ్‌ను ూజజ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నయీమ్, బండి రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శ్రీ హేమ దుర్గా భవన్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బండి రమేష్ శాలువా కప్పి, స్వీట్లు అందజేసి నయీమ్‌కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మైనారిటీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు సేవలందించాలని నయీమ్‌కు సూచించారు.

అత్యాశేమోసగాడిఆయుధంఅప్రమత్తతేమీకవచం

ఒక్కవ్యక్తిఅప్రమత్తతఒకకుటుంబాన్నికాపాడితేఒక్కకుటుంబం అప్రమత్తతఒకగ్రామాన్నికాపాడుతుంది.

సైబర్ నేరాలపైపోరాటంప్రజా ఉద్యమంగామారాలి - నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ పి శ్రీనివాసరెడ్డి

నేలకొండపల్లి అక్టోబర్ 10 మీడియా టుడే ప్రతినిధి



ప్రజలఅత్యాశ,అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని,నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్. శ్రీనివాసరెడ్డిపిలుపునిచ్చారు. ఆగండి.ఆలోచించండి.ఆ తర్వాతేఅడుగు వేయండి.అనే జాగ్రత్తను ప్రతి ఒక్కరూపాటించాలని ఆయన సూచించారు.ఒక్క వ్యక్తి అప్రమత్తతఒక కుటుంబాన్ని కాపాడుతుందని,ప్రతి కుటుంబంఅప్రమత్తంగాఉంటే సైబర్ నేరాలను సమర్థవంతంగా అడ్డుకోవచ్చని చెప్పారు.కేంద్ర హోం మంత్రిత్వ శాఖ,తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో మార్గదర్శకాల మేరకు సైబర్ జాగృక్త దివాస్ లో భాగముగా అక్టోబర్ నెలను సైబర్ సెక్యూరిటీ అవేర్‌నెస్ మంత్‌గా నిర్వహిస్తున్నట్లు శ్రీనివాస్ రెడ్డి చెప్పారు.సైబర్ మోసాల నివారణ ప్రజాఉద్యమంగా మారాలని చెప్పారు.ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సైబర్ మోసాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోరారు.తక్కువ పెట్టుబడికి అధిక లాభాలు,పార్ట్‌టైమ్ ఉద్యోగాలు,లోన్ యాప్‌లు, ఆన్‌లైన్ షాపింగ్ ఆఫర్లు, లాటరీలు,అధికారుల పేరుతో వచ్చే ఫోన్ కాల్స్ వంటి వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటిపి,ఏటీఎం, పిన్,యూ.పి.ఐ. పిన్, పాస్‌వర్డులు, బ్యాంకింగ్ వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని, ఆయనచెప్పారు .గుర్తుతెలియని లింకులపై క్లిక్.చేయవద్దనిహెచ్చరించారు."ఆగండ ి.ఆలోచించండి. ఆ తర్వాతే అడుగు వేయండి"అనే జాగ్రత్తనుప్రతిఒక్కరూ పాటించాలని,ఏదైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930కు ఫోన్.చేసి, ఓఎవతీఓతీఅఎవ.న్రశీజ.ఱఅలోఫిర్యాదుచేయాలనిశ్రీనివాస్ రెడ్డి చెప్పారు.సకాలంలో సమాచారం అందిస్తే మోసపోయిన నగదును నిలిపివేసే అవకాశం ఉంటుందని తెలిపారు. అక్టోబర్ నెలంతా పాఠశాలలు, కళాశాలలు, మార్కెట్లు, బస్‌స్టాండ్లు, ప్రజలు అధికంగా ఉండే ప్రాంతాల్లో సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలునిర్వహించనున్నట్లు చెప్పారు. సైబర్ నేరాల నివారణ కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండి కుటుంబ సభ్యులు, స్నేహితులు,చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు.

అంతర్జాతీయ బాలికా దినోత్సవం

బాలికలు ఎదుర్కొనే లింగ అసమానతలు, వివక్షను అరికట్టాలి

బాల్య వివాహాలను అంతం చేయడం

బాలికలకు సరైన విద్య, పోషకాహారం, వైద్య సదుపాయాలు మరియు చట్టపరమైన హక్కులు కల్పించాలి

అనురాధ రావు - బాలలహక్కుల సంఘం

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 10:



అంతర్జాతీయ బాలికా దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 11వ తేదీన నిర్వహించాలి అని 2011లో ఐక్యరాజ్య సమితి ప్రకటించింది అని ప్రపంచ వ్యాప్తంగా 2012 నుండి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం అని అనురాధ రావు, బాలలహక్కుల సంఘం ప్రెసిడెంట్ అన్నారు. ఖచీ×జఖఖీ నివేదిక ప్రకారం భారతదేశంలో ప్రస్తుతం 18సంవత్సరంలోపు వివాహం జరిగిన బాలికలు సువూరు 22.24 కోట్లు, ఇది ఒక సంఖ్య కాదు లక్షలాది బాలికలు కోల్పోయిన బాల్యం, విద్య, అవకాశాలు. సుమారు 4 లక్షల ఆడ శిశువుల జననాలు లింగ వివక్ష కారణంగా పుట్టే హక్కును కోల్పోతున్నారు అని అన్నారు. ప్రతి సంవత్సరం ఒక థీం తో ఈ అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకుంటున్నం. 2026 థీం "బాల్య వివాహాలను అంతం చేసి బాలికల హక్కుల పై పెట్టుబడి పెట్టండి"లిబాల్య వివాహం అంటే కేవలం చిన్నారి జీవితంలో జరిగే సంఘటన కాదు – ఆ అమ్మాయి ఎదుగుదలను ఆపేసినట్లు, అంటే విద్యకు దూరం అవుతుంది. శారీరకంగా, మానసికంగా అనేక సమస్యలను ఎదుర్కోవడం, ఆమె నిర్ణయాలు తీసుకునే హక్కును పూర్తిగా కోల్పోతుంది. ఆడిపాడే బాల్యాన్ని కోల్పోతుంది. ప్రతి బాలికకు విద్య, భద్రత, సమాన అవకాశాలు కావాలి. అనుక్షణం వివక్షలతో, భయభ్రాంతుల్లో జీవించడం కాదు. ప్రతి బాలిక తను స్వంతంగా నిర్ణయాలు తీసుకునే హక్కు ఉంది. చదువుకునే హక్కు, సురక్షితమైన బాల్యం పొందే హక్కు ఉంది, తన కలలను సాధికారం చేసుకునే హక్కు ఉంది . ఒక బాలిక విద్యావంతురాలైతే, ఆ కుటుంబం మొత్తం విద్యావంతులైతారు. బాల్య వివాహాలను అరికట్టడం ప్రభుత్వాల బాధ్యత,తల్లితండ్రుల బాధ్యత, పాఠశాలల బాధ్యత, సమాజంలో అందరి బాధ్యత అని బాలలహక్కుల సంఘం ప్రెసిడెంట్ అనురాధ రావు అన్నారు.

ఆదిలాబాద్ నలంద డిగ్రీ కాలేజ్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు


మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ అక్టోబర్ 10



ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోనీ నలంద డిగ్రీ కాలేజ్‌లో శనివారం నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొని సందడి చేశారు. పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల నడుమ వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ మాట్లాడుతూ, "తెలంగాణ అంటే బతుకమ్మ.. బతుకమ్మ అంటే తెలంగాణ. బతుకమ్మ మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. పూలతో బతుకమ్మను పేర్చి, మహిళలంతా ఒక్కచోట చేరి ఆనందోత్సాహాలతో జరుపుకునే ఈ పండుగ మన రాష్ట్ర ప్రత్యేకతను చాటిచెబుతుంది" అని అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ ఎంతో కీలకమని ఆమె పేర్కొన్నారు. యువత, విద్యార్థినులు సంప్రదాయ పండుగలను ఉత్సాహంగా జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. మున్సిపాలిటీ తరపున బతుకమ్మ సంబరాలను మరింత ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తాం. రానున్న మున్సిపాలిటీ ముందస్తు అజెండాలో బతుకమ్మ సంబరాల నిర్వహణకు ప్రాధాన్యత కల్పించి, పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించేలా ప్రతిపాదిస్తాం. ప్రజలు, మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొనేలా మున్సిపాలిటీ తరపున అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. నలంద డిగ్రీ కాలేజ్ విద్యార్థినులతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని బండారి అనూష సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నలంద డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ పున్నారావు గారు, లెక్చరర్లు నర్సింగ్ గారు, రవళి గారు, కళాశాల సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

పంటలకు నీళ్లు, కరెంటు లేకపోతే.. చావే శరణ్యం!

అనంతగిరి అక్టోబర్ 10 మీడియా టుడే –:



సాగునీటి కోసం వాటర్ ట్యాంక్ ఎక్కిన గొండ్రియాల రైతులుఅనంతగిరి: పంటలకు సాగునీరు, విద్యుత్ సక్రమంగా అందించాలని డిమాండ్ చేస్తూ అనంతగిరి మండలం గొండ్రియాల గ్రామ రైతులు వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపారు. సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని, వ్యవసాయానికి సరిపడా విద్యుత్ సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పంటల సాగు కోసం పెట్టుబడులు పెట్టామని, సమయానికి నీళ్లు, కరెంటు అందకపోతే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని వాపోయారు. పంటలు చేతికందక అప్పుల భారం పెరిగి తమ పరిస్థితి దయనీయంగా మారుతుందని, ఇలాగే కొనసాగితే తమకు చావే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి రోజుకు 12 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేశారు. పంటలు ఎండిపోతున్నా సంబంధిత అధికారులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని, సాగునీరు, విద్యుత్ సక్రమంగా అందించి పంటలను కాపాడాలని కోరారు.

ప్రాణం తీసిన రీల్స్ వ్యామోహం


మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: జవహర్ నగర్ అక్టోబర్ 10



యువకులు రీల్స్ మోజులో పడి తమ యొక్క ప్రాణాల్ని కోల్పోవడం సమాజంలో సర్వసాధారణంగా మారుతుంది. జోహార్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మల్కారం క్వారీ లో పడి యువకుడు మృతి చెందినాడు. ఇంస్టాగ్రామ్ రీల్స్ మోజులో పడి ఫోటోలు, వీడియోల కోసం గీతాంజలి ఇంజనీరింగ్ కాలేజ్ కు చెందిన 12 మంది స్నేహితులు కలిసి క్వారీ వద్దకు వెళ్ళగా అందులో ఒక యువకుడు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు పవన్ సాయి (18) ఫోటోలు దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి పేరుకుపోయిన నీటిలో పడిపోయాడని, తనకు ఈత రాకపోవడంతో మృతి చెందాడని స్నేహితులు తెలిపారు. సమాచారం అందుకున్న జవహర్ నగర్ పోలీసులు, హైడ్రా, డిఆర్ఎఫ్ బంధాలు సంఘటన స్థలానికి చేరుకొని బోటు సహాయంతో 300 మీటర్ల లోతు నుండి పది నిమిషాలలో పవన్ సాయి మృతదేహాన్ని వెలికి తీశారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపడుతున్నారు. యువకులు రీల్స్ లకు దూరంగా ఉండి ఇలాంటి సంఘటనలు జరగకుండా

బోయినపల్లి మండలం .టి.ఎస్.సి.పి.ఎస్. ఈ.యు

ఎంప్లాయిస్ యూనియన్ కార్యవర్గం ఏర్పాటు



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే, అక్టోబర్ 10

బోయినపల్లి మండల కేంద్రంలోని శుక్రవారం జిల్లా టి.ఎస్.సి.పి.ఎస్.ఈ.యు ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రేగుల సంజీవ్ కుమార్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ తోట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బోయిన్ పల్లి మండల టి.ఎస్.సి.సి.పి.ఎస్. ఈ. యు ఎంప్లాయిస్ కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. మండల.టి.ఎస్.సి.పి.ఎస్. ఈ.యు ఎంప్లాయిస్ అధ్యక్షునిగా వి రాఘవ, ప్రధాన కార్యదర్శిగా ఆర్.హరీష్, సంయుక్త కార్యదర్శిగా ఆర్.రమేష్ , ఆర్గనైజింగ్ సెక్రటరీగా నసీర్, ఉపాధ్యక్షులుగా పరమేష్, లక్ష్మణ్, రాజ్యం, కోశాధికారిగా అశోక్, మహిళా అధ్యక్షురాలుగా ఉషాదేవి, అసోసియేట్ అధ్యక్షునిగా శ్రీకాంత్, గౌరవ సలహాదారుంగ డాక్టర్ కార్తీక్, మరియు కార్యవర్గ సభ్యులు సాగర్ బాబు, జ్యోతి, లింగం, కిరణ్ కుమార్, ఉమా, రేణుక, రవళి మేఘమాల అనిల్ సంతోష్, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమేష్,జిల్లా మహిళా జిల్లా అధ్యక్షురాలు అధ్యక్షుడు చాడ ప్రత్యూష రెడ్డి.ట్రెజరర్ సంపత్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

మీడియా టుడే
ఆదివారం, అక్టోబర్ 11, 2026

నేటి నుండి ఘనంగా ప్రారంభం కానున్న శరన్నవరాత్రి ఉత్సవాలు

- ఈనెల 11 నుండి అక్టోబర్ 20 వరకు శరన్నవరాత్రి ఉత్సవములు

మంథని, అక్టోబర్ 10 (మీడియా టుడే)
:మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సరం ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి రోజున ఈనెల 11 ఆదివారం నుండి శరన్నవరాత్రి ఉత్సవములు ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఈనెల 11 ఆదివారం నుండి అక్టోబర్ 20 మంగళవారం వరకు ఈ ఉత్సవాలు నిర్వహించ బడతాయి. ప్రారంభం రోజున అమ్మవారి ఆలయంలో ఉదయం 6 గంటలకు అఖండ దీపారాధన, పుణ్యా వాచనము, 7 గంటల 45 నిమిషములకు కలశ స్థాపన, 9 గంటలకు నాద బ్రహ్మ సప్తాహ దీక్ష, 17వ తేదీ శనివారం రాత్రి 9 గంటలకు చక్రిభజన, 18 వ తేది ఆదివారం రోజున గోపాల కాలువలు నిర్వహిస్తారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలో కోలాటంతో ఊరేగింపు కొనసాగుతుంది. రాత్రి 9 గంటలకు భజన, లలిత, దుర్గా జననము, పవళింపు సేవ, ఆశీర్వచనము కార్యక్రమములు నిర్వహిస్తారు. అమ్మవారిని తొమ్మిది రోజుల పాటు వివిధ దేవతా స్వరూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు జరపడం ఒక సాంప్రదాయం. ఆధ్యాత్మికత భావమును మానవులు పెంపొందించుకోవడానికి ఈ నవరాత్రి ఉత్సవాలు ఎంతో దోహదం చేస్తాయి. మానవత్వం నుండి దివ్యత్వానికి చేరుకోవడమే ఆధ్యాత్మికము. ఇది మానవ హృదయాన్ని వికసింపజేస్తుంది. అలాగే ఈ నవరాత్రుల్లో దీక్ష చేపట్టిన వారికి అమ్మవారు సచ్చిదానందాన్ని ప్రసాదిస్తుంది. ఈ సమయంలో మనసు నిగ్రహించుకొని దృష్టిని అంతర్ముఖం చేస్తే మనిషి ఆత్మ జ్ఞాన సంపన్నుడిగా మారుతాడని శాస్త్రాల్లో చెప్పబడింది. కోరికలతో నిండిన మనసే దుఃఖానికి కారణం. అలాగే అజ్ఞానానికి మూలం దాని నుండి బయటపడడానికి నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని మనసారా కొలిస్తే మానవులు ఆత్మ జ్ఞానాన్ని సంపాదించుకోగలుగుతారు. మొదటి రోజు శ్రీ దుర్గా దేవి అలంకరణ, 2వ రోజు శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకరణ, 3వరోజు శ్రీ గాయత్రీ దేవి అలంకరణ, 4వ రోజు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణ, 5వ రోజు శ్రీ కాత్యాయని దేవి అలంకరణ, 6వ శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకరణ, 7వ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణ, 8వ రోజు మూలా నక్షత్రం శ్రీ సరస్వతి దేవి అలంకరణ, 9వ రోజు దుర్గాష్టమి విజయ దశమి రోజున శ్రీ మహిషాసుర మర్దిని దేవి శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణ లతో అలంకరించి పూజిస్తారు.



మంథని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో నవరాత్రి వైభవం :
మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయాన్ని అందంగా అలంకరించారు. తొమ్మిది రోజులపాటు జరిగే నవరాత్రి ఉత్సవాల్లో విశేష సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. ఈ నవరాత్రుల్లో ముత్తైదువలు అమ్మవారికి ఒడినించుకోవడం వల్ల ఎంతో శుభం కలుగుతుందని భక్తుల్లో ప్రగాఢ విశ్వాసం. నవరాత్రి ఉత్సవాల్లోని దసరా పండుగ చివరి రోజున అమ్మవారిని పట్టణ పురవీధుల గుండా ఊరేగిస్తారు. ప్రతి వాడలోను ఉట్టి కట్టి ఉట్టిని పగలగొడతారు. ఈ నవరాత్రి ఉత్సవాల్లో తొమ్మిది రోజుల పాటు ఎక్కాహం (నిరంతర) సామూహిక భజన కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతుంది. అలాగే తొమ్మిది రోజులపాటు ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ ప్రధాన అర్చకులు మారుపాక ప్రశాంత్ కోరారు.

చెరువులో మురుగునీరు కలవకుండా చర్యలు చేపట్టాలి

మీర్‌పేట్ చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

పెండింగ్‌లో ఉన్న సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి.. అధికారులకు ఆదేశాలు



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి), అక్టోబర్ 9:
మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ చెరువును మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి, చెరువు ప్రస్తుత పరిస్థితులను పరిశీలించారు. చెరువులోకి మురుగునీరు చేరుతుండటంతో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆమె అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా చెరువులోకి డ్రైనేజీ నీరు చేరకుండా తక్షణ చర్యలు చేపట్టాలని హైడ్రా అధికారులకు సూచించారు. డ్రైనేజీ లైన్ల నుంచి వచ్చే మురుగునీరు, ఓవర్‌ఫ్లో కారణంగా చెరువు కలుషితం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఇందుకోసం జీహెచ్‌ఎంసీ, హైడ్రా అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.అలాగే చెరువు సుందరీకరణలో భాగంగా ఇంకా పూర్తికాని అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే ఆరా తీశారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు౯రువు పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆమె ఆదేశించారు. చెరువుల పరిరక్షణ, సుందరీకరణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

దేవీ నవరాత్రుల్లో శివానందలహరి ప్రవచనం

- భక్తులు పాల్గొనాలని కోరిన గట్టు నారాయణ గురుజీ, కర్నె హరిబాబు

మంథని, అక్టోబర్ 10 (మీడియా టుడే)



:శ్రీ దేవీ శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని మంథని పట్టణంలోని తుమ్మచెరువు కట్ట వీధిలో గల శ్రీ జానకీరామ కల్యాణ వేదికలో ఈ నెల 11 నుంచి 19వ తేదీ వరకు శ్రీ శివానందలహరి ప్రవచనాలు నిర్వహించనున్నట్లు శ్రీ సీతారామ సేవాసదన వ్యవస్థాపకులు గట్టు నారాయణ గురుజీ, అధ్యక్షులు కే వి ఎల్ ఎన్ హరిబాబు తెలిపారు. బ్రహ్మశ్రీ గట్టు వామనమూర్తి గుంజపాడుగు ఆధ్వర్యంలో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరగనున్నాయన్నారు. ప్రతిరోజూ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ప్రవచనాలు కొనసాగుతాయని వారు తెలిపారు. శివానందలహరిలోని ఆధ్యాత్మిక సందేశాలు, భక్తి తత్వాన్ని వివరించే ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రవచనాలను వినాలని నిర్వాహకులు కొల్లారపు శ్రీనివాస్ కోరారు. శ్రీ సీతారామ సేవా సదన్, మంథని అధ్యక్షుడు కేవీఎల్ఎన్ హరిబాబు, సభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

ఎంబీబీఎస్ సీటు సాధించిన జాదవ్ అఖిల్‌కు ఘన సన్మానం

భైంసా అక్టోబర్ 10 మీడియా టుడే జిల్లా ప్రతినిధి



నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని రాహుల్ నగర్‌కు చెందిన జాదవ్ అఖిల్ ఎంబీబీఎస్ సీటు సాధించిన సందర్భంగా రాహుల్ నగర్ బుద్ధ విహార్ లో పలువురు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అఖిల్ వైద్య విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించి, భవిష్యత్తులో పేద ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. అఖిల్ సాధించిన విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు నిర్మల్ జిల్లా అధ్యక్షుడు డోంగ్రే భీంరావు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్ శానే, మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు దళిత్ ఆనంద్ భాన్సోడే, రజక సంఘం పట్టణ అధ్యక్షుడు సుంకేట శ్రీనివాస్ రాజా, బబ్లు ఝూడే, మిలింద్ కరాండే తదితరులు పాల్గొని అఖిల్‌కు అభినందనలు తెలిపారు.

దసరా సంబరాల్లో స్టాల్స్ ఏర్పాటుకు అవకాశం

- అక్టోబర్ 19లోగా దరఖాస్తులు సమర్పించాలి

మణుగూరు,అక్టోబర్ 10(మీడియా టుడే):



దసరా సంబరాలు--2026 సందర్భంగా అక్టోబర్ 20న పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియంలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించనున్న వేడుకల్లో తినుబండారాలు, వివిధ రకాల స్టాల్స్ ఏర్పాటు చేసుకునేందుకు ఆసక్తిగల వ్యాపారులకు అవకాశం కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు.కంపెనీ నిబంధనలకు అనుగుణంగా స్టాల్స్ ఏర్పాటు చేసుకోవాలనుకునే వ్యాపారులు ఈ నెల 19వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులను మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలోని పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లో సమర్పించి పేర్లు నమోదు చేసుకోవాలని ఏజీఎం (పర్సనల్) ఎస్. రమేష్ తెలిపారు.స్టాల్స్ ఏర్పాటుపై మరిన్ని వివరాలకు 9951210143 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

గుమస్తాల సంఘం అధ్యక్షులు సుంచు జగదీశ్వర్‌ను సన్మానించిన దసరా ఉత్సవ కమిటీ కన్వీనర్ భోగి సువర్ణ సురేష్



పాలడుగుల నాగరాజు, మీడియా టుడే, వరంగల్,అక్టోబర్ 10
వరంగల్ వ్యవసాయ మార్కెట్ గుమస్తాల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన ఖిల్లా వరంగల్ తూర్పుకోటకు చెందిన సుంచు జగదీశ్వర్‌ను తూర్పుకోట బతుకమ్మ దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.వరంగల్ వ్యవసాయ మార్కెట్ గుమస్తాల సంఘం ఎన్నికలు శుక్రవారం జరగగా, ఈ ఎన్నికల్లో సుంచు జగదీశ్వర్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తూర్పుకోట బతుకమ్మ దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించి ఆయనను సత్కరించారు.37వ డివిజన్ మాజీ కార్పొరేటర్,బతుకమ్మ దసరా ఉత్సవ కమిటీ కన్వీనర్ భోగి సువర్ణ సురేష్ మాట్లాడుతూ.. అనేక సంవత్సరాలుగా వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో గుమస్తాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సుంచు జగదీశ్వర్ నిరంతరం పోరాటం చేస్తున్నారని తెలిపారు. ఎంసీపీఐ పార్టీ నాయకుడిగా ప్రజా సమస్యలపై పోరాడుతూ కమ్యూనిస్టు నాయకుడిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు.గుమస్తాల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న జగదీశ్వర్ సంఘం అధ్యక్షుడిగా ఎన్నిక కావడం అభినందనీయమని కొనియాడారు. ఆయన నాయకత్వంలో గుమస్తాల సమస్యల పరిష్కారానికి మరింత కృషి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పుకోట అఖిలపక్ష నాయకులు, బతుకమ్మ దసరా ఉత్సవ కమిటీ ముఖ్య నాయకులు,కుల పెద్దలు,తదితరులు పాల్గొని సుంచు జగదీశ్వర్‌కు అభినందనలు తెలిపారు.

హైదరాబాద్‌లోని ఔటర్ రింగ్ రోడ్ ORR ఎగ్జిట్ నంబర్ 14 వద్ద కారు ఢీకొని వ్యక్తికి గాయాలు

రంగారెడ్డి జిల్లా జె. నరేందర్ 10 అక్టోబర్ (మీడియా టుడే ప్రతినిధి)



ఆపదలో ఉన్న వ్యక్తికి ప్రథమ చికిత్స అందించి ఆసుపత్రికి తరలించిన ాణ=ఖీ సిబ్బంది.నిన్న సాయంత్రం తెలంగాణ స్పెషల్ పోలీస్ ాణ=ఖీ బృందానికి చెందిన 1వ బెటాలియన్ సిబ్బంది జదీ=చీ ప్రాంతీయ పోటీల్లో పాల్గొనేందుకు విజయవాడలోని 10వ బెటాలియన్ చీణ=ఖీకు వెళ్తున్న సమయంలో, ా== ఎగ్జిట్ నంబర్ 14 సమీపంలో కారు ఢీకొని గాయపడిన ఒక వ్యక్తిని గుర్తించారు. అతను వరంగల్‌కు చెందిన సాయి తేజ తుక్కుగూడలో ఇంటర్న్‌గా పనిచేస్తున్నాడు.వెంటనే స్పందించిన బృందం గాయపడిన వ్యక్తికి ప్రథమ చికిత్స అందించి, అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేసింది. అలాగే ఈ ఘటన గురించి అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించింది.ాణ=ఖీ బృందం సకాలంలో స్పందించి తక్షణ సహాయం అందించడం వల్ల గాయపడిన వ్యక్తికి వెంటనే వైద్య సహాయం అందింది

లక్ష పోస్ట్ కార్డు ఉద్యమం" అభినందనీయం

మంత్రి అడ్లూరి. లక్ష్మన్ కుమార్ జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్

జగిత్యాల మీడియా టుడే-అక్టోబర్ 10



కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి బోగోజీ. ముకేష్ ఖన్నా ఆధ్వర్యంలో జజుజ కమీషనర్ జ్ఞానేష్ కుమార్ గారిని పదవి నుండి తొలగించాలని నిర్వహించిన కార్యక్రమం లో మంత్రి మాట్లాడుతూ భారత రాష్ట్రపతి గారికి లక్ష పోస్టు కార్డులను పంపించే విధంగా వినూత్న రీతిలో కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని కేంద్ర ప్రభుత్వ ఆలోచన విధానాన్ని అమలు చేస్తున్న జ్ఞానేష్ కుమార్ గారిని తక్షణమే ఆ పదవి నుండి తొలగించాలని రాజ్యాంగశీ పౌరులకు కల్పించిన హక్కులను కేంద్ర ప్రభుత్వం హరిస్తుందని బిజెపి నాయకులు ఇప్పటికైనా కళ్ళు తెరవాలని లేనిపక్షంలో రాబోవు రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య,మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి. శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడవాల.జ్యోతి లక్ష్మణ్, పిసిసి సభ్యులు గిరి నాగభూషణం,ఏఎంసీ చైర్మన్ నారాయణరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దామోదర్ రావు, రాయికల్ ఏఎంసీ చైర్మన్ రవీందర్రావు,మైనారిటీ కాంగ్రెస్ నాయకులు మన్సూర్ అలీ ముజీబ్ భాయి,కాంగ్రెస్ సేవాదళ్ పట్టణ అధ్యక్షులు రాజేందర్ జిల్లా కార్యదర్శి భూషణం, మండల కార్యదర్శి రవి, ఉష కోళ్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

క్రిష్ణ సాయి హాస్పిటల్ ను సీజ్ చేయాలి

హుజూర్ నగర్, అక్టోబర్ 10. మీడియా టుడే :



గరిడేపల్లి మండలం మంగాపురం తండా కు చెందిన ఎస్టి మహిళ మృతికి కారణమైన హుజూర్ నగర్ పట్టణంలోని స్థానిక లింగగిరి రోడ్డులో ఉన్నటువంటి క్రిష్ణ సాయి హాస్పిటల్ ను వెంటనే సీజ్ చేసి ఆమెకు ట్రీట్మెంట్ చేసిన డాక్టర్లపై మరియు ఆసుపత్రి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని హుజూర్ నగర్ లో ఉన్న వారి జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు డాక్టర్ సోమగాని నరేందర్ గౌడ్, డి ఎండహెచ్ ఓ ను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ గౌడ్ మాట్లాడుతూ, తేజావత్ సునీత అనే మహిళ(సుమారుగా 35 సంవత్సరాలు) అనారోగ్యంతో బాధపడుతూ సదరు వైద్యశాలలో శుక్రవారం చేరడం జరిగిందనీ అప్పటినుండి వరుసగా మూడు రోజుల పాటు అనగా ఆదివారం రాత్రి వరకు హాస్పిటల్ వారు తప్పుడు ట్రీట్మెంట్ చేయడం వల్ల ఆమె ఆరోగ్యం మరింత క్షీణించడంతో సోమవారం అనగా సోమవారం ఉదయాన హాస్పటల్ వారే స్వయంగా హుటాహుటిన ఆమెను తన ఇంటిదగ్గర వదిలేయడం జరిగిందనీ చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న ఆమెను తన బంధువులు అదే రోజు సూర్యాపేట జిల్లా జనరల్ హాస్పిటల్ కు ప్రభుత్వ అంబులెన్స్ లో తరలిస్తున్న సందర్భంలో మార్గమధ్యంలోనే ఆమె కన్నుమూశారన్నారు. ఇది వ్యక్తిగత సమస్య కాదనీ,ప్రజా సమస్యనీ, రానున్న రోజులలో ఎంతోమంది రోగులు ట్రీట్మెంట్ కోసం ఈ హాస్పిటల్ కు వచ్చే అవకాశం ఉందనీ, ఇప్పుడు చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో మరిన్ని ప్రాణాలు పోయే అవకాశం ఉందన్నారు. ఆలస్యంగా ఈ విషయం తెలియడంతో స్పందించడంలో కాస్త ఆలస్యమైందన్నారు. అంతేగాకుండా, హాస్పటల్ యొక్క టెంపరరీ పర్మిషన్ జూలైలో ముగిసినప్పటికీ, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్(రిజిస్ట్రేషన్ ఉ రెగ్యులేషన్) 2010(సెంట్రల్ యాక్ట్ నెంబర్ 23 ఆఫ్ 2010)ప్రకారం జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ నుండి రెన్యువల్ పర్మిషన్ పొందకుండానే హాస్పటల్ ను తెరిచి వైద్యం చేయడం నేరమన్నారు. కావున హాస్పిటల్ ను సీజ్ చేసే విధంగా త్వరలో సంబంధిత ప్రభుత్వ వైద్యాధికారులను కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

మహేశ్వరం నియోజకవర్గంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి)
అక్టోబర్ 10 న్యూస్
మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో బతుకమ్మ సంబరాలు ఉత్సాహంగా జరిగాయి. బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్సవాల్లో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధంగా రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, బతుకమ్మ పాటలు పాడుతూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళల కోలాటాలు, బతుకమ్మ పాటలతో పాఠశాల ఆవరణలో పండుగ సందడి నెలకొంది.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, ప్రకృతిపై ప్రేమకు ప్రతిబింబంగా నిలుస్తుంది. ఈ వేడుకల్లో మహిళలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. బతుకమ్మ సంబరాలతో ఆ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది.

జనహృదయ నేత అర్కల కామేష్ రెడ్డికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

మహేశ్వరం నియోజకవర్గంలో ప్రజాసేవకు అంకితమైన నాయకుడిగా గుర్తింపు

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 10 న్యూస్



జనంతో నడుస్తూ.. ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతూ.. పేదల సంక్షేమం కోసం నిరంతరం పరితపించే నాయకుడు అర్కల కామేష్ రెడ్డి. జనహృదయ నేతగా గుర్తింపు పొందిన ఆయనకు పలువురు నాయకులు, అభిమానులు, కార్యకర్తలు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ప్రధాన అనుచరుడిగా, ఆమె ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవలో తనదైన ముద్ర వేస్తున్న అర్కల కామేష్ రెడ్డి పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ ముందుకు సాగుతున్నారని అభిమానులు కొనియాడారు.నిబద్ధతకు నిదర్శనంగా.. నిస్వార్థ సేవకు చిరునామాగా.. ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలపై స్పందించే నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలవడం ఆయన ప్రత్యేకత అని తెలిపారు.సబితా ఇంద్రారెడ్డి ఆశీస్సులతో ప్రజల అభివృద్ధే లక్ష్యంగా, సేవే మార్గంగా మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అర్కల కామేష్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని భగవంతుడిని ప్రార్థించారు. జనహృదయాల్లో చిరస్థాయిగా నిలిచే నాయకుడిగా అర్కల కామేష్ రెడ్డి మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ.. ఆయనకు మరోసారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

పద్మశ్రీ డాక్టర్ బి. సోమరాజు చేతుల మీదుగా అపోలో మెడికల్ కాలేజీ హైదరాబాద్ UG & PG విద్యార్థులకు వైద్య పట్టా ప్రదానం!

97 మంది అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు వీబీమీ డిగ్రీ అవార్డులు

44 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు వీణ/మీ డిగ్రీ అవార్డులు

2020 ఖ+ బ్యాచ్‌కి చెందిన మాయా దేవి కొcher?లకోటకు ఉత్తమ విద్యార్థిగా డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి గోల్డ్ మెడల్

2020 ఖ+ బ్యాచ్‌కి చెందిన వెల్లూరి శర్వాణి శ్రీ రమ్యకు డా. కె వి ఆర్ ప్రసాద్ మెమోరియల్ గోల్డ్ మెడల్

జనరల్ మెడిసిన్ విభాగానికి చెందిన సముద్రాల కావ్యకు ఉత్తమ్ూ+ విద్యార్థిగా డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి గోల్డ్ మెడల్

హైదరాబాద్, 10 అక్టోబర్ 2026:
అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్, హైదరాబాద్, అండర్ గ్రాడ్యుయేట్ బ్యాచ్ 2020 మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ బ్యాచ్ 2022 విద్యార్థుల కోసం గ్రాడ్యుయేషన్ వేడుకను జూబ్లీహిల్స్ లోని డా. బి ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, భవనం వెంకట్రాం ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించింది. ముఖ్య అతిథిగా పద్మశ్రీ డాక్టర్ బి. సోమరాజు, ప్రఖ్యాత కార్డియాలజిస్ట్, కేర్ హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు, సింధు హాస్పిటల్స్ కార్డియాలజీ కన్సల్టెంట్ మరియు మెంటర్ డైరెక్టర్ హాజరయ్యారు. డీన్ డాక్టర్ కె. మనోహర్ విద్యార్థులను మరియు తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు, ూ×మీ= జూా శ్రీమతి అపర్ణా రెడ్డి సభకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా 97 మంది అండర్ గ్రాడ్యుయేట్లు మరియు 44 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్లు డిగ్రీలను అందుకున్నారు. 2012లో ప్రారంభమైనప్పటి నుండి అపోలో మెడికల్ కాలేజ్, హైదరాబాద్ నుండి 700 మందికి పైగా విద్యార్థులు పట్టభద్రులయ్యారు. కళాశాల పూర్వ విద్యార్థులలో 90% కంటే ఎక్కువ మంది దేశంలోని వివిధ వైద్య కళాశాలల్లో పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్లు మరియు విదేశాలలో రెసిడెన్సీ ప్రోగ్రామ్‌లను పొందారు.ప్రతిష్ఠాత్మక ఛైర్మన్ మెడల్ డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి గోల్డ్ మెడల్ ఉత్తమ ఖ+ విద్యార్థిగా 2020 బ్యాచ్‌కి చెందిన మాయా దేవి కొష్త్రవతీ?లకోటకు మరియు ఉత్తమ్రా+ విద్యార్థిగా జనరల్ మెడిసిన్ విభాగానికి చెందిన డా. సముద్రాల కావ్యకు ప్రదానం చేశారు.సీనియర్ ఫిజీషియన్ దివంగత డా. కె.వి.ఆర్. ప్రసాద్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన డా. కె వి ఆర్ ప్రసాద్ మెమోరియల్ గోల్డ్ మెడల్‌ను వెల్లూరి శర్వాణి శ్రీ రమ్యకు అందజేశారు.

గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి

రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 10:



ఇటిక్యాల గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కమిటీ సభ్యులకు మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శి జీవన్ రెడ్డి సూచించారు. రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సేవ సంఘం కమిటీ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కోశాధికారి రాజు కుమార్, కమిటీ సభ్యులను మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి శనివారం శాలువతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయికల్ మండలంలో అతిపెద్ద గ్రామమైన ఇటిక్యాల రాబోయే సంవత్సర కాలం అభివృద్ధి పరంగా ముందుండేలా గ్రామస్తులందరూ రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా నిలబడాలని అన్నారు. ఇటిక్యాల గ్రామ అభివృద్ధి కొరకు కావలిసిన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు బిఆర్ఎస్ పార్టీ పక్షాన తోడుగా ఉంటామన్నారు. నాయకులు ఆదిరెడ్డి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిది చెక్కు అందజేత

రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 10:



రాయికల్ మండలం మైతాపూర్ గ్రామానికి చెందిన కొడిమ్యాల సుజిత్ కుమార్ ఆరోగ్యం బాగా లేకపోవడంతో ఆసుపత్రిలో చికిత్స చేయించుకోని సిఎం సహాయనిది కొరకు దరఖాస్తు చేసుకున్నాడు. మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సహకారంతో మంజూరైన 60వేల రూపాయల విలువగల సీఎం సహాయ నిధి చెక్కును శనివారం నాయకులు గోపి రాజారెడ్డి బాధితునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బుస గంగామల్లయ్య, గంప ఆనందం, కొడిమ్యాల శ్రీనివాస్, అంజి తదితరులు పాల్గొన్నారు.

మహ్మదాపూర్ లో ఘనంగా చిన్న బతుకమ్మ వేడుకలు

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట
జిల్లా హుస్నాబాద్ మండలం



మహమదాపూర్ గ్రామంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు పూలనే దేవతలుగా కొల్చి ప్రకృతి ఆరాధనకు మహిళల జీవన విధానానికి ఈ పండుగగా ప్రతీకగా నిలుస్తుందని పలువురు మహిళలు పేర్కొన్నారు తెలంగాణసంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దం బతుకమ్మ పండుగ అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జిల్లెల్ల తిరుమల ఉపసర్పంచ్ కత్తుల సమ్మరాజు. డిసిసి కార్యదర్శి మామిడి తిరుపతి. దుద్దెడ శ్రీనాథ్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు శ్రీరాములు చందు. బొల్లి నాగరాజు. గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు

పెద్దల అమావాస్య సందర్భంగా గో దాణా వితరణ కార్యక్రమం



శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో భాద్రపద మాసంలో వచ్చే యీ విశేష పితృపక్ష అమావాస్య తిథి సందర్భంగా స్థానిక నగర పెద్దలు, దాల్ మిల్ యజమానులు, ఛాంబర్ వ్యాపారులు, రుక్మిణి సిల్క్స్ యాజమాన్యం, గోభక్తులు, మిత్రులు, సేవా సమితి సభ్యుల సహకారముతో రూ.82,000/–ల విలువ కలిగిన తవుడు, గో దాణాకు సంబందించిన చున్నీ, బెల్లం, పచ్చిగడ్డి, కూరగాయలు, ఆకుకూరలను గొల్లగూడెం ఓం శ్రీకృష్ణ గోశాల వారికి రూ 68,000/–, టేకులపల్లి గోశాలకు రూ.11,000/–, 3వ పట్టణములోని వివిధ గోశాలల వారికి రూ.3,000/–ల పచ్చిగడ్డిని దాతల పక్షనా వితరణ చేయడమైనది. ఈ విశేషమైన పోలాల అమావాస్య నాడు గో దాణా కు ధన – వస్తు రూపేణా సహకరించిన యావన్మంది దాతలకు, వారి కుటుంబ సభ్యులకు నడిచే ప్రత్యక్ష దైవం అయిన శ్రీగోమాతల అనుగ్రహం, ఆశీస్సులు కలుగవలెనని ఆయా గోశాలల యజమాన్యముల గోపూజలు చేసి కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలియచేసినారు.ఇట్టి గో సేవా కార్యక్రమం లో కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహారావు, సభ్యులు పల్లా లింగయ్య సూరినేటి మల్లేశం, దేవరశెట్టి రామారావు, వంగవీటి నవీన్, సుంకర ఎల్లారావు,పెనుగొండ సాయికుమార్, గజ్జి సూర్యనారాయణ, మిట్టపల్లి ప్రభాకర్ రావు, కారంశెట్టి నాగేశ్వరావు, చల్లా రమేష్, పల్లా సూరిబాబు, కురువెళ్ళ వెంకటేశ్వర్లు, శేరి శ్రీనివాసరెడ్డి, ఇద్దెగాని నాగేశ్వరావు, మోత్కురి రవి, కటకం భాస్కర్ రావు, సిరికొండ వెంకటేశ్వర్లు, మలిశెట్టి లక్షణ్ బాబు, వంగవీటి శ్రీనివాసరావు లతో పాటు పలువురు మహిళలు, ప్రముఖులు, దాతలు, ఆయా గోశాలల భాద్యులు శ్రీమాన్ ఆరుట్ల శ్రీనివాసాచార్యులు, శ్రీ ఓం నారాయణ గారు, కేసా హనుమంతరావు గార్లు తదితరులు గోసేవలో పాల్గొన్నారు.శ్రీ స్థంభాద్రి సేవా సమితి...

బతుకమ్మ ఉత్సవాలకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలి

పటాన్ చెరు ఎస్ఐ వినోద్‌కు ఎమ్మెల్యే లెటర్ హెడ్ తో వినతిపత్రం అందజేసిన మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 10 : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ఉత్సవాల నేపథ్యంలో, పటాన్ చెరు ప్రాంతంలో నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ వేడుకలకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరుతూ పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ స్థానిక పోలీస్ స్టేషన్లో వినతిపత్రం అందజేశారు. పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి లెటర్‌హెడ్‌పై రూపొందించిన వినతిపత్రాన్ని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వినోద్ కు అందజేశారు. స్టేషన్‌లో సీఐ అందుబాటులో లేకపోవడంతో ఎస్ఐ వినోద్ కలిసి బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయ పండుగైన బతుకమ్మ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ నెల 18వ తేదీన నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ ఉత్సవాల్లో వేలాది మంది మహిళలు, చిన్నారులు, కుటుంబ సభ్యులు పాల్గొనే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరారు. ప్రత్యేకంగా పటాన్ చెరులోని సాకి చెరువు కట్టపై నిర్వహించనున్న బతుకమ్మ వేడుకలకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చే నేపథ్యంలో, చెరువు పరిసరాల్లో తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే 65వ జాతీయ రహదారిని దాటి ఉత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చే మహిళలు, చిన్నారులు, ఇతర ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక ట్రాఫిక్ సిబ్బందిని నియమించాలని సూచించారు. జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరిస్తూ, ప్రజలు సురక్షితంగా రహదారిని దాటేలా అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. సాకి చెరువు



బతుకమ్మ ఘాట్, బండ్లగూడ దోషం చెరువు బతుకమ్మ ఘాట్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద రోడ్డు క్రాసింగ్, శ్రీనగర్ కాలనీ గుర్రం బొమ్మ వద్ద రోడ్ క్రాసింగ్, అంబేద్కర్ స్టాచు వద్ద రోడ్ క్రాసింగ్, పాత మార్కెట్ కమాన్ వద్ద క్రాసింగ్, సీతారామపురం కమాన్ రోడ్ క్రాసింగ్ ల వద్ద ప్రత్యేక ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటుచేసి ట్రాఫిక్ నియంత్రణ చేయాలని కోరారు. బతుకమ్మ సంబరాలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరిగేలా పోలీస్ శాఖ సహకరించాలని మెట్టు కుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

మూలా నక్షత్రం వేడుకలకు పోలీసుల ముందస్తు చర్యలు

బాసర అక్టోబర్ 10 మీడియా టుడే జిల్లా ప్రతినిధి



నిర్మల్ జిల్లా బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో ఈ నెల 16న నిర్వహించనున్న మూలా నక్షత్రం సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను భైంసా ఏఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్ శనివారం పరిశీలించారు. ఆలయ పరిసరాలు, భక్తుల రాకపోకల మార్గాలు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లను సంబంధిత పోలీస్ అధికారులతో కలిసి సమీక్షించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. క్యూ లైన్ల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, రద్దీని నిరంతరం పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాసర ఇన్‌స్పెక్టర్ దీపక్, ముధోల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవీందర్, ఆలయ ఈవో అంజనాదేవి, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

జిల్లాప్రజలకుఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు"

ప్రకృతిని ఆదరిస్తూ ఆడపడుచుల ఆత్మీయతను చాటే పూల పండుగ బతుకమ్మ"

బతుకమ్మ నిమజ్జనం సమయంలో తగిన భద్రత జాగ్రత్తలు పాటించాలి"

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే అక్టోబర్ 10: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగజిల్లా ప్రజలకు ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు.ప్రకృతిని ఆరాధిస్తూ, ఆడపడుచుల ఆత్మీయతను చాటే పూల పండుగ బతుకమ్మ.బతుకమ్మ నిమజ్జనం సమయంలో తగిన భద్రతా జాగ్రత్తలు పాటించాలి.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవానికి, ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను జిల్లా ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకాంక్షించారు. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమయ్యే తొమ్మిది రోజుల బతుకమ్మ ఉత్సవాలనుపురస్కరించుకుని శనివారం జిల్లా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతిలో సహజంగా లభించే వివిధ రకాల రంగురంగుల పూలను సేకరించి, అందంగా బతుకమ్మలను పేర్చి చిన్నా,పెద్ద తేడాలేకుండా మహిళలు ఆటపాటలతో జరుపుకునే ఈ పండుగ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. బతుకమ్మ కేవలం పూల పండుగ మాత్రమే కాదని, మహిళల ఆత్మగౌరవం, ఐక్యత, కుటుంబ అనుబంధాలు, ప్రకృతితో మానవాళికి ఉన్న విడదీయలేని అనుబంధాలకు నిదర్శనమని పేర్కొన్నారు.తొమ్మిది రోజుల పాటు జరిగే బతుకమ్మ వేడుకలు ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని, జిల్లా మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.బతుకమ్మ వేడుకల అనంతరం గోదావరితో పాటు చెరువులు, కుంటలు, వాగుల వద్ద నిమజ్జనం చేసే సమయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. నీటిలోకి లోతుగా వెళ్లకూడదని, చిన్నపిల్లలను నిమజ్జన ప్రాంతాల వద్దకు తీసుకెళ్లొద్దని స్పష్టం చేశారు. భద్రతా సూచనలు పాటిస్తూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు .సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ బతుకమ్మ పండుగను సురక్షితంగా, సంతోషంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు.నిమజ్జన ప్రాంతాలలో మున్సిపల్, పంచాయతి అధికారులు తగు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

కాకతీయ నగర్ లో పర్యటించిన పుష్పనగేష్ యాదవ్




పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 10 :
రామచంద్రాపురం డివిజన్ కాకతీయ నగర్ కాలనీ మెదక్ స్టీల్ వెనకాలలో ఉన్న పార్క్ ను రామచంద్రపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ సందర్శించారు. తాజా మాజీ కార్పొరేటర్ అయినప్పటికీ కూడా మా సమస్యలు పరిష్కారం కోసం మీరు చేస్తున్న కృషి అభినందనీయం అని కాలనీ వాసులన్నారు. డివిజన్లో ఉన్న కాకతీయ నగర్ కాలనీ లో పాత పార్క్ ఎక్కడ చెత్త అక్కడే, గార్డెనింగ్ లేదు, పిల్లలు ఆడుకోవడానికి ప్లే ఆపరేటర్స్ పని చెయ్యడం లేదు, గేట్, వాల్ పెయింటింగ్ లేదు, లోపల ఉన్న వాకింగ్ ట్రాక్ లో ఎత్తులు వొంపులు ఉన్నాయి అని స్థానిక కాలనీ అధ్యక్షులు అమృత్ సాగర్, కార్యవర్గ సభ్యులు తెలుపడంతో స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ పర్యటించి, వెంటనే సంబంధిత యూబీడీ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి పనులు కొరకు నిధులు మంజూరు చేసి, పార్క్ ను పరిశీలించి, అవసరమైన పనుల చేయించి ఒక ఆహ్లాదకరంగా పార్క్ ను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో కాలనీవాసులు ఉన్నారు.

కన్న కొడుకులే కాదన్నారు కన్నీళ్లే తోడయ్యాయి!

- ఏడెకరాల భూమి రాసిచ్చినా వృద్ధ దంపతులకు దక్కని ఆదరణ

- న్యాయం కోసం భైంసా సబ్ కలెక్టర్‌ను ఆశ్రయించిన చిన్నబాయి, కొమురయ్య

భైంసా అక్టోబర్ 10 మీడియా టుడే జిల్లా ప్రతినిధి



వృద్ధాప్యంలో తమకు అండగా నిలవాల్సిన కన్న కొడుకులే పట్టించుకోక పోవడంతో ఆ వృద్ధ దంపతులు కన్నీటిపర్యంతవ వుతున్నారు. తమ జీవితకాల కష్టార్జితంతో సంపాదించిన భూమిలో ఎక్కువ భాగాన్ని కొడుకుల పేరుపై రాసిచ్చినా, చివరికి కనీసం తినడానికి అన్నం కూడా దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆస్తి ఇచ్చిన తర్వాత ఆదరణ కరువైందని, జీవితం భారంగా మారిందని చెబుతూ న్యాయం కోసం అధికారుల గడప తొక్కారు. నిర్మల్ జిల్లా భైంసా మండలం సిద్దూరు గ్రామంలో వెలుగుచూసిన ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.సిద్దూరు గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు చిన్నబాయి, కొమురయ్యలకు మొత్తం తొమ్మిది ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. వృద్ధాప్యంలో తమకు కొడుకులే అండగా ఉంటారని, తమ బాగోగులు చూసుకుంటారని ఆశించారు. ఆ నమ్మకంతో తమ వద్ద రెండు ఎకరాలు ఉంచుకొని, మిగిలిన ఏడు ఎకరాల భూమిని కొడుకుల పేరుపై రాసిచ్చారు. జీవితాంతం కష్టపడి సంపాదించిన ఆస్తిని పిల్లల భవిష్యత్తు కోసం అప్పగించారు. వృద్ధాప్యంలో తమకు ఆహారం, ఆశ్రయం, ఆదరణకు ఎలాంటి లోటు ఉండదని భావించారు. కానీ వారి ఆశలు అడియాశలయ్యాయని దంపతులు వాపోతున్నారు.తమ పేరుపై భూమి రాసిచ్చిన తర్వాత కొడుకులు తమను పట్టించుకోవడం లేదని వృద్ధ దంపతులు ఆరోపిస్తున్నారు. తమను ఆదరించి, అవసరాలు తీర్చాల్సిన కుటుంబ సభ్యుల నుంచి నిర్లక్ష్యం ఎదురవుతోందని ఆవేదన చెందుతున్నారు. కొడుకులకు రాసిచ్చిన స్థలంలో ఇల్లు నిర్మించుకున్నప్పటికీ, కోడలు ఆ ఇంట్లో ఉండనివ్వడం లేదని వారు పేర్కొంటున్నారు. సొంత కుటుంబంలోనే పరాయివారిలా మారిపోయామని, కనీసం భోజనం పెట్టేవారు కూడా లేరని కన్నీటి పర్యంతమవుతున్నారు.మనిషి జీవితంలో వృద్ధాప్యం అత్యంత సున్నితమైన దశ. ఆ సమయంలో కుటుంబ సభ్యుల ఆదరణ, ఆప్యాయత ఎంతో అవసరం. అలాంటి వయసులో తమను చూసుకునే వారు లేకపోవడంతో చిన్నబాయి, కొమురయ్య దంపతులు తీవ్ర ఆవేదనలో ఉన్నారు. ఆస్తి ఉన్నంతకాలం తమకు గౌరవం ఉంటుందని, పిల్లలు తమను బాగా చూసుకుంటారని నమ్మినప్పటికీ, ఇప్పుడు కనీస అవసరాల కోసం కూడా ఇబ్బందులు పడాల్సి వస్తోందని చెబుతున్నారు. ఏడు ఎకరాల భూమిని కొడుకులకు ఇచ్చిన తర్వాత తమకు ఈ పరిస్థితి ఎదురవుతుందని ఊహించలేదని వాపోతున్నారు.కుటుంబంలో ఎదురవుతున్న సమస్యను ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితిలో చివరకు న్యాయం కోసం భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ఆశ్రయించారు. తమ బాధను అధికారులకు వివరించి, న్యాయం చేయాలని వేడుకున్నారు. తమ భూమిలో జీవనోపాధికి అవకాశం కల్పించి, వృద్ధాప్యంలో గౌరవంగా జీవించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. తమకు తగిన న్యాయం జరిగేలా అధికారులు స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఆస్తి కోసం తల్లిదండ్రులపై ప్రేమ చూపించి, ఆస్తి చేతికి అందిన తర్వాత వారిని నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలు సమాజాన్ని ఆలోచింపజేస్తున్నాయి. కన్నబిడ్డలపై నమ్మకంతో ఆస్తిని అప్పగించిన తల్లిదండ్రులు చివరకు న్యాయం కోసం ప్రభుత్వ కార్యాలయాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి రావడం బాధాకరం. వృద్ధ దంపతుల ఫిర్యాదుపై అధికారులు విచారణ జరిపి, వాస్తవాలను పరిశీలించి, వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటారా? తమ సొంత భూమిలో గౌరవంగా జీవించాలన్న ఆ వృద్ధ దంపతుల ఆకాంక్ష నెరవేరుతుందా? అన్నది వేచి చూడాలి.

మహర్షి మోడల్ హైస్కూల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ఆలేరు ఆర్సీ,అక్టోబర్ 10/మీడియా టుడే:
యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని మహర్షి మోడల్ హై స్కూల్ కరస్పాండెంట్ పి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ పండుగ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు, మన పండుగల విశిష్టతను చాటిచెప్పేలా ఈ బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ పి. జ్యోతి , ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



తెలంగాణ జర్నలిస్టుల జేఏసి జిల్లా సహాయ కార్యదర్శి గా సిర మహేష్

ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే ,అక్టోబర్ 10: రామన్నపేట,ప్రతినిధి
తెలంగాణ జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ (టిజెజెఏసి)యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడిగా రామన్నపేట కేంద్రానికి చెందిన అక్షిత న్యూస్ కరస్పాండెంట్ సిర మహేష్ నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు తొగరి కరుణాకర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేసినట్టు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బుంగ చాందిని ఒక ప్రకటనలో తెలియజేశారు. నూతనంగా నియమితులైన సిర మహేష్ తక్షణమే బాధ్యతలు చేపట్టి జేఏసీ నియమ నిబంధనలను పాటిస్తూ క్రమశిక్షణతో పని చేయాలని సంస్థ చేపట్టే కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.అనంతరం మహేష్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం, హక్కులు,సమస్యల పరిష్కారం కోసం జేఏసీ ఆశయాలకు అనుగుణంగా యూనియన్లు,ప్రెస్ క్లబ్ లు, అసోసియేషన్ లు అన్ని వర్గాల జర్నలిస్టు మిత్రులను కలుపుకొని నిరంతరాయంగా కృషి చేస్తూ జేఏసీ ఆశయాలు నెరవేరేవరకు నాకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ నా వంతు సహకారం అందిస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన జర్నలిస్ట్ మిత్రులకి ధన్యవాదాలు తెలిపారు

బడి చిన్నారులతో బతుకమ్మ సంబరాలు సంబురాలు

చిలుకూరు, అక్టోబర్ 10 మీడియా టుడే



చిలుకూరు మండల కేంద్రంలోని సాయి గ్రామర్ పాఠశాలలో ఎంగిలిపూల బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గవిని ఆంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి ఆత్మగౌరవానికి ప్రతీక మన బతుకమ్మ. సహజంగా పూలతో దేవుని కొలుస్తారు. కానీ ప్రకృతిలో లభించే ఈ పూలనే కొలిచే పండుగ ఇది. దీనితో ప్రకృతికి మానవునికి గల అవినాభావ సంబంధాన్ని ఈ పండుగ తెలియజేస్తుంది. ఆట పాటలతో కుల మతాల కు అతీతంగా జరుపుకునే పండుగ ఈ ప్రకృతి పండుగ అన్నారు. అనంతరం విద్యార్థులు లయబద్ధంగా చప్పట్లతో బతుకమ్మ పాటలతో ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

గరీబ్‌పేటలో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

- 87 వాహనాలపై జరిమానాలు.. 30 మద్యం సీసాలు స్వాధీనం

భద్రాద్రి కొత్తగూడెం ,అక్టోబర్ 10(మీడియా టుడే):



జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు సుజాతనగర్ మండలం గరీబ్‌పేట గ్రామంలో శనివారం తెల్లవారుజామున పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ పర్యవేక్షణలో ఉదయం 4 గంటల నుంచి 7 గంటల వరకు చేపట్టిన ఈ తనిఖీల్లో వాహనాలను, అనుమానాస్పద కార్యకలాపాలను పరిశీలించారు.ఈ తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని 68 ద్విచక్ర వాహనాలు, 19 త్రిచక్ర వాహనాలను గుర్తించి మొత్తం 87 వాహనాలపై చట్టప్రకారం జరిమానాలు విధించారు. అదేవిధంగా 30 ఐఎంఎఫ్ఎల్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు.అనంతరం గ్రామస్థులకు గంజాయి, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, వాటి అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడితే ఎన్‌డీపీఎస్ చట్టం కింద ఎదురయ్యే పరిణామాలపై డీఎస్పీ అవగాహన కల్పించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు పర్యవేక్షించాలని సూచించారు. కోడిపందాలు, పేకాట, జూదం, మట్కా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీ, యూపీఐ మోసాలు, నకిలీ ఫోన్ కాల్స్, అనుమానాస్పద లింకుల విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఇటీవల నమోదైన కేసుల్లో నిందితులుగా ఉన్న వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించి, తిరిగి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, గ్రామంలో శాంతిభద్రతలు, మతసామరస్య పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని డీఎస్పీ కోరారు. ఈ ఆపరేషన్‌లో సీఐలు యాసీన్, వెంకటేశ్వర్లు, ఇంద్రసేనారెడ్డి, జితేందర్, శ్రీలక్ష్మీతో పాటు సుమారు 120 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

స్వర్గీయ రాగం సుజాత యాదవ్ జయంతి కి ఘన నివాళులు

శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ అక్టోబర్ 10:



చందానగర్ డివిజన్ పి జె ఆర్ స్టేడియంలో రాగం సుజాత నాగేందర్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వర్గీయ రాగం సుజాత యాదవ్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన మెగా బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా, పండుగ వాతావరణాన్ని తలపించేలా ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు , పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరెకపూడి గాంధీ , రాష్ట్ర యాదవ కురుమ కో–ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ఎం రఘునాథ్ యాదవ్ , ఉమెన్ కమిషన్ మాజీ చైర్పర్సన్ త్రిపురాన వెంకటరత్నం , టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. జగదీశ్వర్ గౌడ్ , హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ , చందానగర్ సీఐ శ్రీధర్ మరియు పురప్రముఖులు, సీనియర్ నాయకులు ముఖ్య అతిథులుగా విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. వేలాదిగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసి పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ముందుగా బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. కృతజ్ఞతలు తెలిపారు. అలాగే శేరిలింగంపల్లి మండల రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.ఆర్. పవన్ కుమార్ వారి బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా అసోసియేషన్ అభివృద్ధి కోసం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లక్ష రూపాయలు చెక్కును అసోసియేషన్ వారికి అందజేశారు.ఈ కార్యక్రమాన్ని యువ నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ స్పాన్సర్ చేయగా, పవన్ కుమార్ ఆధ్వర్యంలోని శేరిలింగంపల్లి మండల రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ వారు నిర్వహించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిలో ఒక్కరికి రెండు రోజులు జైలు శిక్ష జరిమానా, ఆరుగురికి జరిమానా పనిష్మెంట్

ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు తనిఖీలు.

సూర్యాపేట, అక్టోబర్ 10. మీడియా టుడే :



మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరిలో ఒకరికి రెండు రోజులు జైలు శిక్ష, జరిమానా, ఆరుగురికి జరిమానా, పనిష్మెంట్. సూర్యాపేట కోర్టు విధించినట్లు సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్సై యాదవేంద్ర రెడ్డి తెలిపారు. సూర్యాపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ పలు ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ఇద్దరినిలి ఈరోజు కోర్టులో హాజరుపర్చగా ఒక్కరికి 2 రోజుల జైలు శిక్ష మరియు =o.1000/– జరిమానా, ఆరుగురికి 4,000 జరిమానా గా పనిస్మెంట్ విధిస్తూ ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీమతి గోపు రజిత తీర్పు వెల్లడించినట్లు ఎస్సై తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. పోలీసులు చేసే వాహన తనిఖీలు ప్రజల ప్రాణరక్షణ కోసమే అని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

సమ్మక్క, సారక్క లను దర్శించుకున్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 10 : కొంగు బంగారం, కష్టాలను కడతేర్చే కల్పవల్లి అయిన మేడారం మహాక్షేత్రంలో కొలువైన శ్రీ సమ్మక్క--సారలమ్మ అమ్మవార్లను ఎమ్మెల్సీ అంజిరెడ్డి దర్శించుకున్నారు. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆ మహాశక్తుల చల్లని చూపు రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని మనసారా ప్రార్థించాను. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో దేశం అన్ని రంగాల అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు

ఏకశిలా హైస్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



ఆలేరు ఆర్సీ,అక్టోబరు 10/మీడియా టుడే: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ఏకశిలా హై స్కూల్ ప్రిన్సిపల్ సి.ఇందిరా ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ పండుగ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ కొమ్మిడి నర్సిరెడ్డి పార్థివదేహానీకి ఘన నివాళులు



ఆలేరు ఆర్సీ, అక్టోబరు10/మీడియా టుడే: యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి అన్న మాజీ సర్పంచ్ ఁ మాజీ ఎంపిటీసి కొమ్మిడి నర్సిరెడ్డి వయస్సు 76 సంవత్సరాలు ఆయన శుక్రవారం రోజున తుదిశ్వాస విడిచారనే విషయాన్ని చింతిస్తూ నేడు నర్సిరెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అడ్డగూడూరు పట్టణశాఖ అధ్యక్షులు నాగులపల్లి దేవగిరి, ఆయనతోపాటు బిఆర్ఎస్ మండల యువ నాయకులు పరమేష్ గూడెపు, పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి రవి, బిఆర్ఎస్ నాయకులు సుతారపు పున్నం,బాలెంల రామకృష్ణ, గూడెపు పరమేష్, గూడెపు మహేష్, బండ మత్స్యగిరి, ఎలిజాల దయాకర్ చౌళ్ళ రామారం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట జిల్లా కేంద్రంలో కదం తొక్కిన గులాబీ శ్రేణులు



సూర్యాపేట, అక్టోబర్ 10. మీడియా టుడే : సూర్యాపేట జిల్లా ఏర్పడి 10 వసంతాలు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సద్దల చెరువు నుండి కొత్త బస్టాండ్ వరకు 2కె రన్ నిర్వహించి, జిల్లాను ఏర్పాటు చేసిన కేసీఆర్ కి బీఆర్ఎస్ కార్యకర్తలు, పట్టణ ప్రజలు, యువత కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేలు డా. గాదరి కిశోర్ కుమార్, బొల్లం మల్లయ్య యాదవ్, జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ దీపికా యుగంధర్ రావు, హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఒంటెద్దు నరసింహారెడ్డి, రాష్ట్ర నాయకులు వై. వెంకటేశ్వర్లు, నంద్యాల దయాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితో పాటు సూర్యాపేట, తుంగతుర్తి, హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల నుండి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చారు.

ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు



మర్కుక్ అక్టోబర్ 10మీడియా టూ డే

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మర్కుక్ మండలం పరిధిలో ని శివారు వెంకటాపూర్ ఎర్రవల్లి భావనందాపూర్ మార్కుక్ దామరకుంట 16 గ్రామాలలో ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగు రంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు.సాయంత్రం వేళ మహిళలు వరుసలో నిలబడి బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటం ఆడారు.ఈ వేడుకలకు చిన్నారులు మహిళలు ఉత్సాహంగా తరలివచ్చారు. గ్రామలలో పండుగ వాతావరణం నెలకొంది.

క్రికెట్ పోటీల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న : సర్పంచ్ దున్నా శ్రీనివాస్



నడిగూడెం, అక్టోబర్ 10. మీడియా టుడే: జాతీయ స్థాయి క్రికెట్ క్రీడల విజయవంతానికి అందరు సహకరించాలని ,క్రీడలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ నెల 11 వ తేదీ నుండి 21 వరకు దసరా పండుగ పురస్కరించుకొని ఏఎన్ఆర్ ఫౌండేషన్ సహకారంతో నడిగూడెంలో నిర్వహిస్తున్న ఉత్తమ్ పద్మావతి ప్రీమియర్ లీగ్ 2026 జాతీయ స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ కరపత్రాలను సర్పంచ్ దున్నా శ్రీనివాస్ ఉప సర్పంచ్ నాగరాజుబ తో కలిసి శనివారం ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ క్రీడల ప్రారంభానికి రాష్ట్ర మంత్రివర్యులు నల మాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి లు హాజరు కానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బాణాల సతీష్ కుమార్, గంటేపంగు నాగార్జున తదితరులు ఉన్నారు."విద్యార్థుల్లో చదువుతో పాటు మన సాంస్కృతిక విలువలను పెంపొందించేందుకు పాఠశాలలో ఇటువంటి వేడుకలను ప్రతి ఏటా ఉత్సాహంగా నిర్వహిస్తున్నాం" అని తెలిపారు.అనంతరం విద్యార్థినులు మరియు ఉపాధ్యాయులు తీరొక్క పూలతో తయారు చేసిన బతుకమ్మల చుట్టూ చేరి బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుధారాణి, అనిత,,రాజేశ్వరి సునీత,శాంతి,రేష్మ, సింధు,సాహితి ,సరిత, ధనలక్ష్మి, నాగరాణి, వి.మమత, అంజలి,గాయత్రి,ఉమా,మాధవి, ఎం.పావని,ఉమా,ఉమా భారతి,శోభ,విద్యార్థులు మరియు తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే కాంగ్రెస్ విజయానికి బలం

ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలి. - రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలి.

కాంగ్రెస్ శ్రేణులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు పిలుపు.



సూర్యాపేట, అక్టోబర్ 10. మీడియా టుడే : ?నల్గొండ--ఖమ్మం?--వరంగల్ పట్టభద్రుల శాసన మండలి కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించేందుకు పార్టీ శ్రేణులంతా సమష్టిగా కృషి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లు పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టి, అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయించాలని సూచించారు. ఖమ్మం పట్టణంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షత ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి వారు అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించాలంటే పక్కా కార్యాచరణతో ముందుకు సాగాలని భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జిల్లా స్థాయి సమావేశం అనంతరం ఐదు శాసనసభ నియోజక వర్గాల్లో సమావేశాలు నిర్వహించాలని, ఆ తర్వాత మండల, గ్రామస్థాయిల్లో సమావేశాలు ఏర్పాటు చేసి పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి శాసనసభ నియోజక వర్గానికి సీనియర్ నాయకుడిని ఇన్‌ఛార్జిగా నియమించి, వారి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. గతంలో ఓటరుగా నమోదైన వారు సైతం ప్రస్తుత ఎన్నికల ప్రక్రియకు అనుగుణంగా మళ్లీ నమోదు చేసుకోవాల్సి ఉంటుందని వివరించారు. కాంగ్రెస్ కుటుంబాల్లోని పట్టభద్రులను గుర్తించి, వారంతా ఓటర్లుగా నమోదయ్యేలా చూడాలని చెప్పారు. అనంతరం తటస్థ ఓటర్లను, ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల సానుకూలంగా ఉన్న ఇతర వర్గాల పట్టభద్రులను కలిసి పార్టీ అభ్యర్థికి మద్దతు కూడగట్టాలని సూచించారు. కాంగ్రెస్‌కు అంకితమైన కుటుంబం నుంచి సర్వోత్తమ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీతో సుదీర్ఘ అనుబంధం ఉందని పేర్కొన్నారు. దివంగత నాయకులు రాంరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర్ రెడ్డి వంటి నాయకుల కుటుంబం పార్టీకి అవసరమైన ప్రతి సందర్భంలో అండగా నిలిచిందన్నారు. కాంగ్రెస్ కోసం నిబద్ధతతో పనిచేసిన ఈ కుటుంబాన్ని పార్టీ ఎప్పటికీ మరిచిపోదని చెప్పారు. సర్వోత్తమ్ రెడ్డిని కేవలం ఒక అభ్యర్థిగా కాకుండా కాంగ్రెస్ పార్టీ ప్రతినిధిగా భావించి ఆయన విజయం కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటరు నమోదు నుంచి ఎన్నికల్లో ఓటు వేసే వరకు ప్రతి దశలోనూ అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి బలమైన పునాది ఉన్న ప్రాంతమని పేర్కొంటూ, అదే ఐక్యతను పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో చాటాలని, రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్ మట్ట రాగమయి కోరం కనకయ్యలు ప్రసంగించారు.

తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ ప్రకృతిని

స్త్రీ శక్తిని ఆరాధించే తొమ్మిది రోజుల పూల పండుగ

చీకటాయపాలెం గ్రామ సర్పంచ్ చిదురాల కృష్ణమూర్తి.

తొర్రూర్,అక్టోబర్ 10 (మీడియా టుడే)

తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ ప్రకృతిని, స్త్రీ శక్తిని ఆరాధించే తొమ్మిది రోజుల పూల పండుగ అని గ్రామ సర్పంచ్ కృష్ణమూర్తి అన్నారు. మండల కేంద్రంలోని చీకటాయపాలెం గ్రామంలోని బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. గ్రామ సర్పంచ్ చిదురాల కృష్ణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ ప్రకృతిని, స్త్రీ శక్తిని ఆరాధించే తొమ్మిది రోజుల పూల పండుగను మహిళలు తెలంగాణ సాంస్కృతి పండుగ సంతోషంగా జరుపుకు ంటారు. ప్రపంచంలో కెల్లా అతిపెద్ద పండుగ బతుకమ్మ అని, మన తెలంగాణలోనే గర్వించదగిన ఆచార సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమైన పర్వదినమే బతుకమ్మ అని, ప్రకృతిలోని రకరకాల పూలను తీసుకు వచ్చి, బతుకమ్మను తయారుచేసి, పసుపు, కుంకుమ, అర్చనలతో గౌరీదేవికి పూజా విధానం చేసి, నైవేద్యం సమర్పిస్తారని, మన తెలంగాణలోని ఆడపడుచులను పిలుచుకొని నూతన వస్త్రాలను సమర్పించడం వలన ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లుతామని చరిత్రకారుల ప్రతీక అని, ఈ కార్యక్రమంలో మహిళలు నృత్యాలతో, కోలాటాలతో, ఆటపాటలతో చిన్న పెద్ద తేడా లేకుండా హంగు ఆర్భాటలతో, అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలను జరుపుకుంటామని అన్నారు. అశ్వయుజ పెత్రామాస్య రోజు ఎంగిలి పూల బతుకమ్మని, రెండవ రోజు అటుకుల బతుకమ్మ అని, మూడవ రోజున ముద్దపప్పు బతుకమ్మని, నాలుగవ రోజున నాన బియ్యం బతుకమ్మ అని, ఐదవ రోజును అట్ల బతుకమ్మని, ఆరవ రోజున అలిగిన బతుకమ్మ అని, ఏడవ రోజున వేపకాయల బతుకమ్మని, ఎనిమిది రోజున వెన్నెముద్దల బతుకమ్మ అని, తొమ్మిదవ రోజున సద్దుల బతుకమ్మ అని, రకరకాల పిండివంటలతో నైవేద్యాలను సమర్పిస్తారని తెలిపారు. అంతేకాకుండా గ్రామ సర్పంచ్ బతుకమ్మ పండుగ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించినందుకు గ్రామస్తులు మహిళలు సంతోషను వ్యక్తం పరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పోడకంటి సరస్వతి -శేఖర్, వార్డు సభ్యులు యాకంబ్రము , స్వప్నరమేష్, యాకయ్య, బుచ్చమ్మ,వెంకన్న, మనోహర్, శిరీష, శోభా, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



బండారుపల్లిలో ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు

పూల పండుగతో పల్లెల్లో పండుగ శోభ!

ఎంగిలి పూల బతుకమ్మ రోజు బతుకమ్మలతో అలరిస్తున్న చిన్నారులు, మహిళలు..

సంప్రదాయానికి ప్రతీకగా తెలంగాణ ఆడపడుచుల సంబరం

ములుగు జిల్లా, ములుగు మున్సిపాలిటీ, బండారుపల్లి10(మీడియా టుడే)

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలు ములుగు జిల్లా ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లిలో ప్రారంభమయ్యాయి. ప్రకృతిని పూజిస్తూ, రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, ఆడపడుచులు ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే ఈ పూల పండుగ గ్రామంలో సందడి వాతావరణాన్ని నింపుతోంది.

పూలతో బతుకమ్మల అలంకరణ..

చిన్నారుల నుంచి పెద్దల వరకు సందడే సందడి!

బతుకమ్మ పండుగలో భాగంగా మహిళలు, చిన్నారులు వివిధ రకాల పూలను సేకరించి అందంగా బతుకమ్మలను అలంకరిస్తున్నారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమయ్యే ఈ తొమ్మిది రోజుల పూల పండుగలో ప్రతి రోజుకు ప్రత్యేకత ఉండటంతో మహిళలు, చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారు.బండారుపల్లిలో చిన్నారులు సైతం తమకు నచ్చిన పూలతో బతుకమ్మలను ముద్దుగా అలంకరించి పండుగలో భాగస్వాములవుతున్నారు. సంప్రదాయ దుస్తులు ధరించి, చేతుల్లో పూల బతుకమ్మలను పట్టుకుని చిరునవ్వులు చిందిస్తున్న చిన్నారులు, మహిళలు పండుగకు మరింత శోభను తీసుకొస్తున్నారు. పూల సువాసనలు, రంగురంగుల బతుకమ్మలు, మహిళల సందడితో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు ప్రతీక బతుకమ్మ

బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంతో ముడిపడిన గొప్ప సాంస్కృతిక వేడుక. ప్రకృతిలో లభించే పూలను పూజిస్తూ, ప్రకృతి అందాలను ఆరాధిస్తూ మహిళలు ఈ పండుగను జరుపుకుంటారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు ఒకచోట చేరి బతుకమ్మ పాటలు పాడుతూ, సంప్రదాయ నృత్యాలతో సంబరాలు చేసుకోవడం ఈ పండుగ ప్రత్యేకత.పల్లెల్లో తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయం నేటి చిన్నారులకు కూడా పరిచయమవుతోంది. పెద్దలను చూసి చిన్నారులు బతుకమ్మలను పేర్చడం, పండుగలో పాల్గొనడం ద్వారా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలకు అందుతున్నాయి.



పల్లెల్లో పండుగ సందడి..

సంప్రదాయాల పరిరక్షణకు ప్రాధాన్యం

బండారుపల్లిలో ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు గ్రామీణ జీవనంలోని ఐక్యతను, ఆత్మీయతను ప్రతిబింబిస్తున్నాయి. మహిళలు, చిన్నారులు కలిసి పండుగను ఆనందంగా జరుపుకుంటూ తెలంగాణ సంస్కృతిపై తమకున్న అభిమానాన్ని చాటుతున్నారు. పూలతో అలంకరించిన బతుకమ్మలు, సంప్రదాయ దుస్తుల్లో కనిపిస్తున్న మహిళలు, చిన్నారుల చిరునవ్వులు గ్రామంలో పండుగ కళను నింపుతున్నాయి. మొత్తంగా.. బండారుపల్లిలో ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు తెలంగాణ పూల పండుగ వైభవాన్ని చాటుతూ, పల్లె సంస్కృతికి అద్దం పడుతున్నాయి.ములుగు జిల్లా ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లిలో పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను చేతబట్టి పండుగ సంబరాల్లో పాల్గొంటున్న మహిళ, చిన్నారి.

కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పరామర్శ

కన్నెబోయిన శేషమ్మ మృతి పట్ల సంతాపం

నడిగూడెం , అక్టోబర్ 10. మీడియా టుడే: కోదాడ నియోజకవర్గం పరిధిలోని నడిగూడెం మండలం రత్నవరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కన్నెబోయిన వెంకన్న, కన్నెబోయిన రామారావుల మాతృమూర్తి కన్నెబోయిన శేషమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కోదాడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు (ఎమ్మెల్యే) శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ వెంటనే రత్నవరం గ్రామానికి చేరుకున్నారు.?ఈ సందర్భంగా శేషమ్మ పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తల్లిని కోల్పోయిన వెంకన్న, రామారావులను ఓదార్చి, అధైర్యపడవద్దని, పార్టీ పరంగా కుటుంబానికి ఎప్పుడూ అండగా ఉంటామని భరోసానిచ్చారు.?ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోలంపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు కన్నెబోయిన శ్రీనివాసరావు, వార్డు మెంబర్లు కూరాకుల వెంకటేశ్వర్లు, కూరాకుల సతీష్, కూరాకుల కృష్ణమూర్తి, దున్న మిన్నయ్య, పోలంపల్లి వీరబాబు కూరాకుల కృష్ణమూర్తి కాసాని శ్రీనివాసరావు, రాజుల కృష్ణమూర్తి, రామిని సైదిరెడ్డి,మిర్యాల



ఆంజనేయులు , కన్నెబోయిన హరినారాయణ , కన్నెబోయిన చిన్న వెంకన్న, కన్నెబోయిన సైదులు, జడ వితీష్, కూరాకుల లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేటలోని వివేకానందాస్ డివైన్ మోడల్ స్కూల్‌లో వైభవంగా బతుకమ్మ సంబరాలు



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 10:రామన్నపేట,ప్రతినిధి

స్థానిక రామన్నపేట మండలంలోని వివేకానందాస్ డివైన్ మోడల్ స్కూల్‌లో శనివారం రోజున తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలు కన్నులపండుగ గా నిర్వహించారు.ఈ వేడుకలకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు రకరకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి పాఠశాల ఆవరణను సుందరంగా అలంకరించారు.ఈ సంబరాలకు ముఖ్య అతిథిగా కెతేపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మమత మేడమ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వివేకానంద మోడల్ స్కూల్ వ్యవస్థాపకులు, ప్రిన్సిపాల్ మల్లేష్,వైస్ ప్రిన్సిపాల్ అస్మా, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి మమత మేడమ్ మాట్లాడుతూ --- "తెలంగాణ ప్రాచీన సంస్కృతికి, ఆడపడుచుల ఆత్మగౌరవానికి బతుకమ్మ పండుగ నిదర్శనం. ప్రకృతిని పూజించే ఏకైక పండుగ బతుకమ్మ అని, విద్యార్థులకు చిన్ననాటి నుంచే మన సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడం అభినందనీయం" అని కొనియాడారు.పాఠశాల వ్యవస్థాపకుడు తిరుగుడు మల్లికార్జున్ మాట్లాడుతూ --- "విద్యార్థుల్లో చదువుతో పాటు మన సాంస్కృతిక విలువలను పెంపొందించేందుకు పాఠశాలలో ఇటువంటి వేడుకలను ప్రతి ఏటా ఉత్సాహంగా నిర్వహిస్తున్నాం" అని తెలిపారు.అనంతరం విద్యార్థినులు మరియు ఉపాధ్యాయులు తీరొక్క పూలతో తయారు చేసిన బతుకమ్మల చుట్టూ చేరి బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుధారాణి, అనిత,,రాజేశ్వరి సునీత,శాంతి,రేష్మ, సింధు,సాహితి ,సరిత, ధనలక్ష్మి, నాగరాణి, వి.మమత, అంజలి, గాయత్రి,ఉమా ,మాధవి, ఎం.పావని,ఉమా,ఉమా భారతి, శోభ,విద్యార్థులు మరియు తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

చందానగర్‌లో ఘనంగా అన్న ప్రసాద వితరణ



చందానగర్ మీడియా టుడే న్యూస్, అక్టోబర్ 10:

అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని చందానగర్ బస్టాండ్ సమీపంలో శ్రీ వాసవీ అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.సమాజ సేవే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 700 మందికి అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఆర్యవైశ్య ప్రముఖులు, కుటుంబ సభ్యులు, యువకులు మరియు స్వచ్ఛంద సేవకులు ఉత్సాహంగా పాల్గొని స్వయంగా అన్న ప్రసాదాన్ని వడ్డించారు. కార్యక్రమంలో చందానగర్ మాజీ కార్పొరేటర్ మంజులరఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా పాల్గొన్నారు. సేవా కార్యక్రమంలో వారి భాగస్వామ్యం పట్ల సమితి సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ నెల అన్నదాన కార్యక్రమానికి దాతలు మరియు వారి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చి కార్యక్రమ నిర్వహణకు సహకరించారు. వారి సేవా దృక్పథాన్ని అభినందిస్తూ సమితి సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ, మానవ సేవయే మాధవ సేవ అనే స్ఫూర్తితో నిరుపేదలు, అవసరంలో ఉన్నవారికి అన్న ప్రసాదాన్ని అందించడం ఎంతో సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. ప్రతి అమావాస్య రోజున ఈ సేవా కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగించాలని సంకల్పించినట్లు తెలిపారు.ఈ మహత్తర కార్యక్రమంలో మరింత మంది ఆర్యవైశ్య కుటుంబాలు, దాతలు, యువత మరియు శ్రేయోభిలాషులు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన దాతలకు, అతిథులకు, స్వచ్ఛంద సేవకులకు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ సమితి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

బి-స్మాట్ బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్న మదర్ థెరిసాస్కూల్ టీచర్ కె.అనిత



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 10: రామన్నపేట,ప్రతినిధి

బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (బి-స్మాట్) ఆధ్వర్యంలో యాదాద్రి-భువనగిరి జిల్లాలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో మదర్ థెరిసా హై స్కూల్, రామన్నపేటకు చెందిన ఉపాధ్యాయురాలు కె. అనిత ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. అక్టోబర్ 02న భువనగిరిలోని వివేరా హోటల్లో జరిగిన ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఆమె అవార్డును అందుకున్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ,వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్నందుకు గాను ఆమెకు ఈ అవార్డు లభించింది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మార్టిన్ ఆమెను అభినందించినారు.

బతుకమ్మ పండుగకు ఏర్పాట్లు పూర్తి -నాగయ్య



కోదాడ, అక్టోబర్ 10 (మీడియా టుడే)-:

గుడిబండ గ్రామ పంచాయతీ పరిధిలోని రెండవ చెరువు వద్ద సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల సందర్భంగా గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం సహకారంతో లైటింగ్‌తో పాటు వేడుకలకు అవసరమైన ఇతర ఏర్పాట్లు చేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగను మహిళలు, గ్రామ ప్రజలు సంతోషంగా జరుపుకునేలా గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ జై సింహా రెడ్డి పంచాయతీ కార్యదర్శి అవినాష్ రెడ్డి వార్డు సెంబర్లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లలో మాలలకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదు!

-మాల నిరుద్యోగులు, విద్యార్థుల హక్కుల కోసం సమరశంఖం..


-ఐక్య పోరాటానికి పిలుపు..



నారాయణఖేడ్ :ఎస్సీ వర్గీకరణ అమలుతో మాలలకు ఉద్యోగ రిజర్వేషన్ల విషయంలో తీవ్ర నష్టం జరుగుతోందని నారాయణఖేడ్ డివిజన్ మాల సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ హక్కుల పరిరక్షణ కోసం మాల నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.నారాయణఖేడ్ పట్టణంలోని కార్తికేయ హోటల్‌లో మాల మహానాడు జేఏసీ, మాల కోఆర్డినేషన్ ఫోరం ఆధ్వర్యంలో మాల నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాల జేఏసీ, మాల కోఆర్డినేషన్ ఫోరం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శకుంతల మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణతో మాలలకు జరుగుతున్న నష్టాలను ప్రజలకు వివరించి, హక్కుల సాధన కోసం సంఘటితంగా ముందుకు సాగాలని కోరారు.-ప్రజాప్రతినిధులు స్పందించాలి..మాలల సమస్యలపై ప్రజాప్రతినిధులు స్పందించాలని, తమ వర్గానికి న్యాయం జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సమావేశంలో పాల్గొన్న విద్యార్థులు, నిరుద్యోగులు డిమాండ్ చేశారు. మాలలకు జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించని ప్రజాప్రతినిధులను రానున్న ఎన్నికల్లో ప్రజాస్వామ్య పద్ధతిలో నిలదీస్తామని పేర్కొన్నారు.-ప్రతి మండలంలో అవగాహన సమావేశాలు....నారాయణఖేడ్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో త్వరలో సమావేశాలు నిర్వహించి, ఎస్సీ వర్గీకరణ అంశంపై మాలల్లో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. మాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, రాజకీయ నాయకులు, ఉద్యోగులు, విద్యార్థులు, నిరుద్యోగులు కలిసికట్టుగా తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మల్లేశం, ఉపాధ్యక్షుడు దేవరాజు, విశ్రాంత ప్రిన్సిపాల్ అనంతయ్య, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్, ఎంసీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు దేవయ్య, సీనియర్ నాయకుడు కమలాపురం మారుతి, యువ నాయకులు గైని సాయిలు, సంజయ్ కుమార్, జ్యోతి లింగం, భీమసేన, కె. నరసింహులు, గణపతి, ఎం. నర్సింలు, విజయకుమార్, తిరుపతి, భీమ్‌సేన భాను, రాజు, లక్ష్మయ్య, మోహన్ రాజు, అనుముల తుకారం, జమ్మికుంట కళాబృందం సభ్యులు, పలువురు మాల సంఘాల నాయకులు, విద్యార్థులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన మండల బిఆర్ఎస్ పార్టీ

ఆలేరు ఆర్సీ, అక్టోబరు10/మీడియా టుడే:



తెలంగాణ సాధించి స్వపరిపాలన అందించిన కేసీఆర్,10 జిల్లాలను 33 జిల్లాలుగా పునర్వ్యవస్థీకరించి ప్రజల ముంగిటికే సుపరిపాలనను తెచ్చారు.ప్రాంతీయ ఆకాంక్షలు, విశిష్టతలకు అనుగుణంగా నామకరణం చేసి, దూరభారాన్ని తగ్గించి పాలనను అందుబాటులోకి తెచ్చింది నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం. దీనివల్ల నలుమూలలా కార్యాలయాలు ఏర్పడి విద్య, వైద్యం, సంక్షేమం విస్తరించాయి.నూతన జిల్లాలు ఏర్పడి దశాబ్దం పూర్తయిన సందర్భంగా తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు!జై తెలంగాణ!

ఢిల్లీలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర కమిటీ సభ్యుల

ప్రజలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటి



ఆలేరు ఆర్సీ, అక్టోబరు10/మీడియా టుడే:

ఢిల్లీలో శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి పైన, పొలిటి బ్యూరో సభ్యులపైన, జాతీయ నాయకుల పైన, ప్రజలపైన ఢిల్లీ పోలీసులు విస్తృతంగా సాగించిన అణచివేతను, అక్రమ అరెస్టులను సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ , బట్టుపల్లి అనురాధ తెలిపారు. ఇప్పటికైనా సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేసినారు.శనివారం భువనగిరి జిల్లా కేంద్రంలోని జగ్జీవన్ రామ్ చౌరస్తాలో ఢిల్లీలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర కమిటీ సభ్యులు, నిరసన కారుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ, అనురాధ మాట్లాడుతూ పెద్ద ఎత్తున ఓటర్లను ఓటు హక్కుకు దూరం చేయడానికి, ఇతర ఎన్నికల సంస్కరణలకు దారితీసిన ఎస్ఐఆర్ (సర్) ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ న్యూఢిల్లీలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలు నిరసనలు చేపట్టారని తెలిపారు. దీనికి భయపడిన కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఢిల్లీ నగరంలో వర్చువల్ కర్ఫ్యూ విధించడం, ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడం, మెట్రో స్టేషన్లను మూసివేయడం, ఇతర రవాణా మార్గాలను నిలిపివేయడం వంటి అణచివేత చర్యలకు పాల్పడడం దుర్మార్గమైన చర్యలని విమర్శించారు. ఈ నిరసనలో పాల్గొన్న సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. బేబీ, పొలిట్‌బ్యూరో సభ్యులు కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్, త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్, సీనియర్ నాయకురాలు బృందా కారత్, పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి రాఘవులు, ఎం.వి. గోవిందన్, విజయరాఘవన్, విజు కృష్ణ, అరుణ్ కుమార్, మరియం దావలె, పార్లమెంట్ సభ్యులు జాన్ బ్రిట్టాస్ తదితరులను జంతర్ మంతర్ వద్ద నిరసన తెలుపుతున్న సమయంలో పోలీసులు అతిగా ప్రవర్తించి అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఈ విస్తృత ప్రజా నిరసనలకు వణికిపోతోందని ఈ చర్యలతో స్పష్టమవుతోందని తెలిపారు. ఇలాంటి అణచివేత చర్యలు ప్రజలను వీధుల్లోకి రాకుండా, పోరాటాలు చేయకుండా ఆపలేరని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును అణచివేయడానికి ప్రభుత్వం ప్రయత్నించడం దాని భయాన్ని, ప్రజాస్వామ్య పాలనను నిర్వహించడంలో దాని అసమర్థతను బయటపెడుతోంది అన్నారు. ప్రజాస్వామ్యాన్ని , ఓటు హక్కును పరిరక్షించేందుకు ప్రజలు సాగిస్తున్న పోరాటానికి ఈ అణచివేత చర్యలు అడ్డంకి కాలేవని వారు తెలిపారు. మోడీ ఆనాడు ఇట్లర్ లెక్క ప్రవర్తిస్తున్నాడని, మరోమారు ఎమర్జెన్సీని ప్రవేశపెడుతున్నాడని విమర్శించారు. ఇప్పటికైనా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని, జ్ఞానేష్ కుమార్ ను బర్తరపు చేయాలని, సర్ ప్రక్రియను ఆపివేయాలని, తొలగించిన ఓట్లను తిరిగి చేర్చాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేసి మోడీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని నర్సింహ, అనురాధ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మాయ కృష్ణ , దయ్యాల నరసింహ, నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, బుర్రు అనీల్, ఎండి సలీం, గొరిగ సోములు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సంఘంపై బురదజల్లడం మానుకోవాలి ఆధారాలతో మాట్లాడాలి

రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి

ఆలేరు ఆర్సీ, అక్టోబరు10/మీడియా టుడే:

ఎన్నికల సంఘం విశ్వసనీయతను దెబ్బతీసేలా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలు రాజకీయ ప్రయోజనాల కోసమేనని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి విమర్శించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను తప్పుగా చిత్రీకరిస్తూ ప్రజల్లో అపోహలు సృష్టించడం కాంగ్రెస్ పార్టీకి తగదని ఆయన హెచ్చరించారు.ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను అర్థం చేసుకోకుండా కోట్లాది ఓట్లు తొలగించారంటూ ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమని పేర్కొన్నారు. గైర్హాజరైన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలిపోయిన వారు, మరణించిన వారు, ఒకటికంటే ఎక్కువసార్లు నమోదైన పేర్లు వంటి అంశాలను పరిశీలించడం ఓటర్ల జాబితా ప్రక్షాళనలో భాగమని వివరించారు. అయితే, ఓటర్ల జాబితా నుంచి పేరు తొలగించడానికి ముందు సంబంధిత నిబంధనలు, అర్హతలు, అభ్యంతరాల ప్రక్రియను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజాస్వామ్యానికి పునాది అయిన ఎన్నికల వ్యవస్థపై ఆరోపణలు చేసే ముందు కాంగ్రెస్ పార్టీ తన వాదనలకు తగిన ఆధారాలు చూపాలని మురళీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం నిర్ణయాలపై అభ్యంతరాలుంటే చట్టబద్ధమైన మార్గాల్లో పరిష్కారం కోరాలే తప్ప, రాజకీయ ఆందోళనలతో సంస్థల ప్రతిష్ఠను దిగజార్చే ప్రయత్నం చేయకూడదని హితవు పలికారు.ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై కాంగ్రెస్ పార్టీ గతంలోనూ అనేక అనుమానాలు వ్యక్తం చేసిందని, అయితే ఎన్నికల ఫలితాలు రాష్ట్రానికో విధంగా వస్తున్నప్పుడు తనకు అనుకూలమైన ఫలితాలను అంగీకరించి, ప్రతికూల ఫలితాలపై అనుమానాలు వ్యక్తం చేయడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఎన్నికల ప్రక్రియపై ప్రశ్నలు లేవనెత్తే ప్రతి రాజకీయ పార్టీ తన ఆరోపణలకు ఆధారాలు చూపాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంటే, కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక చర్చకు బదులుగా రాజకీయ ఆరోపణలకే ప్రాధాన్యత ఇస్తోందని ఆయన విమర్శించారు. దేశ ప్రతిష్ఠ, ప్రజాస్వామ్య వ్యవస్థల గౌరవం విషయంలో అన్ని రాజకీయ పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. తెలుగు మీడియా సంస్థలకు విజ్ఞప్తి చేస్తూ, రాజకీయ పార్టీల ఆరోపణలను యథాతథంగా ప్రచారం



చేయడంతోపాటు, వాటి వెనుక ఉన్న వాస్తవాలను, ఎన్నికల సంఘం అధికారిక వివరాలను కూడా ప్రజలకు తెలియజేయాలని కోరారు. ప్రజల్లో ఆందోళన కలిగించే వార్తలకంటే వాస్తవాల ఆధారంగా ప్రజలకు సమాచారం అందించడం మీడియా బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, జిల్లా నాయకులు నాగం సత్తిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఆళ్ల శివప్రసాద్, ముక్కాముల గణేష్, నాయకులు అజయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



గజ్వేల్ అక్టోబర్ 10 మీడియా టుడే

పూల పండుగలో సందడి చేసిన విద్యార్థినీ విద్యార్థులు! తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ప్రగతి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని కళాశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు, విద్యార్థుల సందడి, సంప్రదాయ పండుగ ఉత్సాహంతో కళాశాల ప్రాంగణం కళకళలాడింది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ అంబదాస్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే పూల పండుగ బతుకమ్మ.. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ, ఆడపడుచులంతా ఒక్కచోట చేరి ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే అపురూపమైన పండుగ బతుకమ్మ అని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ మెట్టయ్య చౌదరి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిన ఈ పండుగకు ప్రజల జీవితాల్లో ఎంతో విశిష్టమైన స్థానం ఉంది. తరతరాలుగా వస్తున్న ఆచార సంప్రదాయాలను కాపాడుతూ, తెలంగాణ సంస్కృతి గొప్పతనాన్ని భావితరాలకు పరిచయం చేసే పండుగగా బతుకమ్మ నిలుస్తోంది అని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కళాశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం వెల్లివిరిసింది. విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో కళాశాల ఆవరణ అంతా సందడిగా మారింది. తెలంగాణ సంప్రదాయాలను ప్రతిబింబించేలా బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తూ పండుగ విశిష్టతను చాటిచెప్పారు.పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించడం జరిగింది. ప్రకృతిలో లభించే వివిధ రకాల రంగురంగుల పూలను ఒకదానిపై మరొకటి పేర్చి బతుకమ్మను తయారు చేస్తారు. గునుగు, తంగేడు తదితర పూలతో పేర్చిన బతుకమ్మలు తెలంగాణ పల్లె సంస్కృతికి ప్రతీకగా నిలిచాయి . పూల సౌందర్యం, ప్రకృతి పరిమళం, సంప్రదాయాల కలయికతో బతుకమ్మ పండుగ ప్రత్యేకతను సంతరించుకుంది ప్రగతి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు పండుగ ఉత్సాహాన్ని చాటుకున్నారు. విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కలిగి ఉండటం కూడా ముఖ్యమనే సందేశాన్ని ఈ కార్యక్రమం తెలియజేసింది. నేటి ఆధునిక కాలంలో విద్యార్థులు చదువుతో పాటు మన పండుగలు,ఆచార వ్యవహారాలు,సామాజిక విలువల గురించి తెలుసుకోవడం అవసరం. అలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో మన సంస్కృతిపై గౌరవాన్ని పెంపొందించడంతో పాటు సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడతాయి. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల మహిళా ఉపన్యాసకులు వరలక్ష్మి , సంతోషి, కల్పన,భవాని,ఆస్మా భానం ఉపన్యాసకులు భాస్కర్ రెడ్డి,బిక్షపతి,అనిల్,కృష్ణ, కనకరాజు,మహిపాల్, సాయినాథ్,భానుచందర్, దివాకర్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

విగ్రహాల ప్రతిష్ఠాపన, ఊరేగింపుల నిర్వహణకు పోలీసులకు సమాచారం అందించాలి

సబ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీసు ఉపేంద్రచారి

రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 10

దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను భక్తులందరూ భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఇల్లంతకుంట సబ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీసు ఉపేంద్రచారి మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని మండపాల నిర్వాహకులు పోలీసుల మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.దుర్గాదేవి విగ్రహాల ప్రతిష్ఠాపన, ఊరేగింపులు నిర్వహించదలచిన నిర్వాహకులు ముందుగా తెలంగాణ పోలీస్ పోర్టల్ ద్వారా సమాచారం అందించి, సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఇంటిమేషన్ ఫారాలను సమర్పించాలని స్పష్టం చేశారు.

ముఖ్యమైన మార్గదర్శకాలు:

రహదారులు, కాలిబాటలు, ప్రజలు మరియు వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించే ప్రదేశాల్లో మండపాలను ఏర్పాటు చేయరాదు.ప్రతి మండపం వద్ద నిర్వాహకులు తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి.విద్యుత్ కనెక్షన్ల కోసం సంబంధిత విద్యుత్ శాఖ అధికారుల అనుమతి పొందాలి. షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి .డీజేలు, అధిక శబ్దంతో కూడిన లౌడ్‌స్పీకర్ల వినియోగానికి అనుమతి లేదు. నిబంధనలకు అనుగుణంగా మాత్రమే శబ్ద పరికరాలను వినియోగించాలి. ఇతర మతాల వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేయరాదు. వివాదాస్పద పాటలు, ప్రసంగాలు ప్రసారం చేయరాదు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మట్టి విగ్రహాలను వినియోగించాలి.సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మరాదు. నిర్ధారణ కాని వార్తలు, సందేశాలు, వీడియోలను ఇతరులకు ఫార్వర్డ్ చేయరాదు.ప్రతి మండపం వద్ద బాధ్యతాయుతమైన వాలంటీర్లను నియమించుకోవాలి. వారి



వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో తప్పనిసరిగా అందజేయాలి. దుర్గాదేవి మండపాల వద్ద ఎలాంటి లక్కీ డ్రాలు, స్కీములు నిర్వహించరాదు .బహుమతులు అందించే పేరుతో లక్కీ డ్రాలు లేదా ఇతర ఆకర్షణీయ కార్యక్రమాలు
ర్వహించకూడదు. నిర్వాహకులు ఈ సూచనను తప్పనిసరిగా పాటించాలి.ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైనా, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించినా వెంటనే డయల్-112కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సబ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీసు ఉపేంద్ర చారి కోరారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి, దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా, నిర్వహించుకోవాలని తెలిపారు

నాగార్జున స్టార్ కిడ్స్ విద్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

పూల పండుగలో చిన్నారుల సందడి.. ఆటపాటలతో అలరించిన విద్యార్థులు

కూకట్ పల్లి, అక్టోబర్ 10 (మీడియా టుడే ప్రతినిధి):

కూకట్‌పల్లి మండల పరిధిలోని మాధవరం నగర్ కాలనీలోని శ్రీ నాగార్జున స్టార్ కిడ్స్ విద్యాలయ హైస్కూల్‌లో చైర్మన్ జే. కమలాకర్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ అనురాధ, ఉపాధ్యాయురాలు విద్యార్థులతో కలిసి రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారు చేయించారు. అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో చిన్నారులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ జే. కమలాకర్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టత గురించి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ అన్ని పండుగలను



ఇదే విధంగా పాఠశాలలో నిర్వహిస్తూ చిన్నారులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రతి శనివారం 700 మందికి అన్నదానం



కూకట్ పల్లి, అక్టోబర్ 10 (మీడియా టుడే ప్రతినిధి):

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీ కాలనీ టెంపుల్ బస్‌స్టాప్ వద్ద ఉన్న మీనాక్షి పార్సిల్ అండ్ క్యాటరింగ్, తెలుగింటి రుచులు ఖజానా అధినేత పి. సూర్యనారాయణ రాజు శ్రీ వేంకటేశ్వర స్వామిపై భక్తితో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సుమారు 700 మందికి అన్నదానం చేయాలనే లక్ష్యంతో ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. తన వ్యాపారం కొనసాగినంతకాలం ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూనే ఉంటానని సూర్యనారాయణ రాజు తెలిపారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం ఎంతో పుణ్యకార్యమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వం, సేవాభావాన్ని పెంపొందిస్తాయని పలువురు పేర్కొన్నారు.

సామాజిక కార్యకర్త పత్తేం శ్రీనివాస్ కు గౌరవ డాక్టరేట్ డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్ అవార్డు ప్రధానం

హర్షం వ్యక్తం చేస్తూ పలువురి అభినందనలు తెలుపుతూ



చిగురుమామిడి మండల రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 10 :

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త పత్తేం శ్రీనివాస్‌కు ప్రతిష్టాత్మక గౌరవ డాక్టరేట్ (డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్)దక్కింది.గత 26సంవత్సరాలుగా ఆయన సమాజానికి అందించిన విశిష్ట సేవలను,విద్యార్థుల్లో దాగినటువంటి నైపుణ్యాన్ని వెలికి తీస్తూ,సామాజిక చైతన్య కార్యక్రమాలను గుర్తిస్తూ యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఫర్ లీడర్‌షిప్ ఁ ఎక్సలెన్స్ వారు ఈ గౌరవాన్ని ప్రకటించారు.ఈ డాక్టరేట్ (ఆనర్స్) అవార్డును యునైటెడ్ అమెరికన్ విశ్వవిద్యాలయం ఫౌండర్ చైర్మన్ కే వెంకటేశన్, జాయింట్ డైరెక్టర్ గౌని నరసింహ గౌడ్,రాయబారి ప్రపంచ శాంతి సంస్థ అధ్యక్షుడు డా. పర్వీందర్ సింగ్,డాక్టర్ స్వామి పద్మేంద్ర, అభిషేక్ పుష్కర్,కలరత్న డాక్టర్ కందుకూరి విజయమోహన్ తెలంగాణ యూఏ యు డిప్యూటీ డైరెక్టర్,డాక్టర్ వసంతి అజయ్ కుమార్ యూఏయూ ఫ్యాన్స్ఁడ డైరెక్టర్ ప్రెసిడెంట్, డాక్టర్ ఎం రామచంద్రశీ, డా.మదన్, ఏకే దయానంద్, డా.రామకృష్ణ టంగుటూరి కన్వీనర్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ చాంబర్ వాణిజ్యమండలి గార్ల చేతుల మీదిగా గౌరవ డాక్టరు డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్ అవార్డు చెన్నైలోని కృష్ణ గానసభ ఆడిటోరియంలో ప్రధానం చేయడం జరిగిందని శ్రీనివాస్ తెలిపారు. చిగురుమామిడి ప్రాంతానికి చెందిన ఒక సామాజిక కార్యకర్త పత్తేం శ్రీనివాస్ అంతర్జాతీయ స్థాయి యూనివర్సిటీ నుంచి ఈ విధమైన గౌరవాన్ని అందుకోవడంపై స్థానికులు ఎంతో హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.యూనివర్సిటీ ఫౌండర్ కే వెంకటేశన్ మాట్లాడుతూ ప్రపంచ శ్రేష్ఠత నాయకత్వం,మానవ సహకారాన్ని గుర్తించడంయునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఫర్ లీడర్‌షిప్ ఁ ఎక్సలెన్స్, సమాజానికి అర్థవంతమైన సేవలు అందించిన విశిష్ట వ్యక్తులకు ఈ గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేయడం జరిగిందన్నారు.ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు,యునైటెడ్ అమెరికన్ విశ్వవిద్యాలయం అందించే అత్యున్నత గౌరవాలలో ఇది ఒకటి.ఎవరి జీవితం,పని,ప్రభావం, విలువలు ప్రపంచంపై శాశ్వతమైన సానుకూల ప్రభావాన్ని చూపుతాయో వారిని ఇది గౌరవిస్తుందని,నిజమైన గొప్పతనాన్ని హోదాలు లేదా పదవులతో కాకుండా,సేవ, నిజాయితీ,నూతన ఆవిష్కరణలు, ఇతరులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లే సామర్థ్యంతో కొలుస్తారని అన్నారు.శ్రేష్ఠతను మూర్తీభవించి,మానవాళికి స్ఫూర్తినిచ్చే అటువంటి వ్యక్తుల పట్ల గౌరవానికి ప్రతీకగా ఈ గౌరవ డాక్టరేట్ నిలుస్తుంది అని యునైటెడ్ అమెరికన్ విశ్వవిద్యాలయం ఫౌండర్,చైర్మన్ డా.కే వెంకటేశన్ తెలిపారు.శ్రీనివాస్ కు ఈ అవార్డు రావడం పట్ల మండల ప్రజలు శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందిస్తున్నారు

ఉప్పల్ ఎస్ఐ మధుకు పాత్రికేయుల ఆత్మీయ అభినందనలు శాలువాతో ఘన సత్కారం

- రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్ష

మీడియా టుడే,ఉప్పల్, అక్టోబర్ 10:



ఉప్పల్ అడ్మిన్ ఎస్ఐ మధు జన్మదినం సందర్భంగా పాత్రికేయ మిత్రులు సురేష్ ఎడపాక, నెమ్మది వెంకన్న ఆయనను శాలువాతో సత్కరించి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ మధు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలందిస్తూ వృత్తిపరంగా ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి, పోలీసు శాఖలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని మనస్ఫూర్తిగా అభిలషించారు.

నర్సంపేట శివాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

నర్సంపేట, అక్టోబర్ 10
మీడియా టుడే



నర్సంపేట పట్టణంలోని శివాలయంలో బతుకమ్మ సంబరాలను మహిళలు ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, ఆలయ ప్రాంగణంలో మహిళలు సంప్రదాయబద్ధంగా బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.అనంతరం బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆటపాటలతో సందడి చేశారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించి, కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.

కాలభైరవ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే

మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 10:



ఉప్పల్ బాగాయత్ లో గల కాల భైరవ స్వామి దేవాలయం లో అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆ కాల భైరవ స్వామి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం -నల్గొండ -వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



మీడియా టుడే ఖమ్మం (అర్బన్)

ఖమ్మం : ఖమ్మం, నల్గొండ ,వరంగల్, ఎన్నికల సన్నాహక సమావేశం అర్బన్ జిల్లా అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ల ఆధ్వర్యంలో నిర్వహించనైనది.ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ,భారతదేశ మొట్ట మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి అనంతరం మన తెలంగాణ రాష్ట్రీయగీతాన్ని, జాతియ గీతాన్ని ఆలపించి సమావేశం ప్రారంభించనైనది. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి , శాసనసభ సభ్యులు మట్టా రాగమయిదయానంద్,మాలోత్ రాందాస్ నాయక్ , కోరం కనకయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రేణులు అందరు కంకణ బద్దులై పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములై పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి ని గెలిపించాలని శ్రేణులకు దిశా నిర్దేశం చేసినారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య,మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరావు, బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజి చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్తకలల అభివృద్ధి సంస్థ మాజి చైర్మన్ నాయుడు సత్యనారాయణ, రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాలరెడ్డి,సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,టి పి సి సి ప్రధాన కార్యదర్శి బేబీ స్వర్ణకుమారి,రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భానోత్ బాలాజీ నాయక్, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నరసింహారావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి అంజనీ కుమార్,జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిపాటి వెంకయ్య,మాజి మార్కెట్ కమిటి చైర్మన్ మానుకొండ రాధాకిశోర్,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, బొడ్డు బొందయ్య, పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, సయ్యద్ హుస్సేన్, అసిఫ్, విప్లవ కుమార్, యాసిన్ మరియు జిల్లా, నగర కాంగ్రెస్ కమిటి కార్యవర్గ సభ్యులు, బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన శ్రేణులు అందరికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, అర్బన్ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ధన్యవాదాలు తెలియజేశారు.

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో సూర్యనారాయణ రాజు కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ఆయన అన్నదాన సేవ నిరంతరం కొనసాగాలని ఆకాంక్షిస్తున్నారు.

కేసీఆర్ దూరదృష్టితోనే భూపాలపల్లి జిల్లా ఏర్పాటు జరిగింది

మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణా రెడ్డి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి
మీడియా టుడే అక్టోబర్ 10:

భూపాలపల్లి జిల్లా ఏర్పాటులో మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ దూరదృష్టి, ప్రత్యేక చొరవ ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డిఅన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా గా ఏర్పడి పది సంవత్సరాలు కానున్న సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న దశాబ్ది ఉత్సవాలల్లో భాగంగా నేడు భూపాలపల్లి హనుమాన్ టెంపుల్ నుండి మెడికల్ కాలేజీ మీదుగా సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకొని కలెక్టర్ కార్యాలయం ఎదుట తెలంగాణ బాపు కెసిఆర్ చిత్రపటాన్నికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ క్రమంలో హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి, ప్రో. జయశంకర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్రమాట్లాడుతూమారు మూలప్రాంతంగా ఉన్నభూపాలపల్లిని జిల్లా కేంద్రంగా అభివృద్ధి చేసి, ప్రజలకు పరిపాలనను చేరువ చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు.జిల్లా ఏర్పాటు అనేది అప్పటికప్పుడు తీసుకున్న నిర్ణయం కాదని, ఈ ప్రాంత అభివృద్ధిపై కేసీఆర్ ఎంతో ముందుచూపుతో ఆలోచించి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.ఉమ్మడి వరంగల్ జిల్లానుజనగామ,మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాలుగా విభజించాలనే ఆలోచన కేసీఆర్‌కు ముందుగానే ఉందని అప్పట్లో డెక్కన్ క్రానికల్‌లో పనిచేసిన సీనియర్ పాత్రికేయుడు కృష్ణారావు తనతో చెప్పినట్లు గుర్తుచేశారు.2016 అక్టోబరు 11న కొత్త జిల్లాల ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేయడం ద్వారా మారుమూల ప్రాంతాల అభివృద్ధికి కేసీఆర్ బాటలు వేశారని అన్నారు.ప్రో.జయశంకర్ పేరు మీద జిల్లా ఏర్పాటు చేయడం తెలంగాణ సమాజానికి గర్వకారణమని పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమానికి సలహాలు, సూచనలు అందించిన ప్రొఫెసర్ జయశంకర్ పేరును జిల్లాకు పెట్టడం ద్వారా కేసీఆర్ ఆయనకు సముచిత గౌరవం కల్పించారన్నారు.భూపాలపల్లి ప్రజలు కేసీఆర్‌ను ఎప్పటికీమరచిపోరని,ఆయనను తమ గుండెల్లో నిలుపుకుంటారని అన్నారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో భూపాలపల్లిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. జిల్లా కలెక్టరేట్, పోలీసు సూపరింటెండెంట్‌కార్యాలయం, ఆసుపత్రి, వైద్య కళాశాల, సింగరేణి కార్మికుల కోసం వెయ్యి నూతన క్వార్టర్లు, పేదల కోసం రెండు పడక గదుల ఇళ్లు, డిగ్రీ కళాశాల వంటి నిర్మాణాలు ప్రణాళికాబద్ధంగా చేపట్టినట్లు తెలిపారు.జిల్లా కేంద్రంలో అవసరమైన ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన పరిపాలనా సౌకర్యాలు కల్పించారని చెప్పారు.గతంలో కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులను కలవాలంటే వరంగల్ వెళ్లాల్సి వచ్చేదని, ఒక్కోసారి రెండు రోజుల సమయం పట్టేదని గుర్తుచేశారు. ప్రస్తుతం జిల్లా కేంద్రంలోనే కలెక్టర్‌ను, ఇతర అధికారులను సులభంగా కలిసే అవకాశం ఏర్పడిందని తెలిపారు. తెలంగాణలో గతంలో పది జిల్లాలు ఉండగా, కేసీఆర్ ప్రభుత్వం వాటిని 33 జిల్లాలకు విస్తరించి పాలనను ప్రజలకు చేరువ చేసిందని పేర్కొన్నారు.మార్పు వస్తే ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు వస్తాయని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి సారించడం లేదని విమర్శించారు. పాలన కంటే రాజకీయ విమర్శలు, ఎదురుదాడులకే ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో అవినీతి పెరిగిందని, కమీషన్లకు ప్రాధాన్యం ఇచ్చే పాలన సాగుతోందని విమర్శించారు.గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో పోలిస్తే ప్రస్తుత పాలనలో ఆశించిన పురోగతి కనిపించడం లేదని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీటి సరఫరా వంటి కార్యక్రమాలు తెలంగాణ అభివృద్ధిలో కీలకమని పేర్కొన్నారు. భూపాలపల్లి గ్రామపంచాయతీ స్థాయి నుంచి జిల్లా కేంద్రంగా ఎదగడానికి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలే పునాదిగా నిలిచాయని చెప్పారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.అందుకే తెలంగాణ ప్రజలు ఆయనను తెలంగాణ బాపుగా భావిస్తున్నారని అన్నారు.విమర్శలు చేయడం కంటే గత పదేళ్లలో జరిగిన అభివృద్ధిని పరిశీలించాలని ప్రతిపక్షాలకు సూచించారు.జిల్లా ఏర్పాటుకు పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రజలు గతాన్ని స్మరించుకోవాలని,అభివృద్ధి ప్రస్థానాన్ని గుర్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో ప్రజలు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భాగస్వాములు కావాలని కోరారు.జిల్లా ఆవిర్భావ దశాబ్ది వేడుకల్లో భాగంగా రేపు ఉపాయంత్రం:04:00 జూఎ కి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మహిళలతో బతుకమ్మవేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు.అనంతరం 12వ తేదీన జిల్లా కలెక్టరేట్‌లో అధికారులు, ప్రజలను కలుసుకునే కార్యక్రమం చేపట్టనున్నట్లు చెప్పారు.జిల్లా కోర్టులో న్యాయవాదులతోనూ సమావేశమై జిల్లా ఏర్పాటుతో వచ్చిన మార్పులు,అభివృద్ధి అంశాలపై చర్చించనున్నట్లు వెల్లడించారు.కార్యక్రమానికి హాజరైన పార్టీ కుటుంబ సభ్యులు,మహిళలు,నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు, మీడియా ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



పూల పండుగ - బతుకమ్మ పండుగ

రామన్నపేట పట్టణ,మండల ప్రజలకు విజ్ఞప్తి...!

మన చెరువు కుంటల్లోని నీటిలోనే బతుకమ్మను నిమజ్జనం చేయాలి

రామన్నపేట పట్టణ ప్రజలకు బతకమ్మ ఆడే మహిళలకు హృదయపూర్వక విజ్ఞప్తి..!

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, అక్టోబర్ 10:
రామన్నపేట,ప్రతినిధి

తెలంగాణకే ప్రత్యేకమైన ప్రతిష్టాత్మకమైన పండుగ పూల పండుగ.. బతుకమ్మ పండుగ.. పూలను పూజించడం ఒక్క తెలంగాణలోని ఒక సంస్కృతి సంప్రదాయంగా కొనసాగుతుంది... కానీ, ఎంతో శ్రమకోర్చి అడవి నుండి రకరకాల పువ్వులను తెచ్చి భక్తిశ్రద్ధలతో బతుకమ్మను పేర్చి గౌరమ్మను పెట్టి శ్రద్ధతో పూజలు చేసిన అనంతరం గ్రామాలలోని కూడలి ప్రాంతాలలో ఒక దగ్గర పెట్టి ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా అన్ని కష్టాలు,బాధలు మరచి అందరూ ఒక్క దగ్గర కలసి సంతోషంగా బతకమ్మ ఆడుతారు.. పాడుతారు..ఇదంతా మంచి కార్యక్రమం అయినప్పటికీ... ఒక చిన్న బాధ..అంత శ్రద్ధగా బతుకమ్మను పేర్చి ఎంతో ఉత్సాహంగా బతకమ్మ ఆడిన అనంతరం ఆ పువ్వులను జలంలో నిమజ్జనం చేయడం ఒక ప్రత్యేక అనుభూతి..అదే సంప్రదాయం కూడా. కానీ మనవారు ఆ బతుకమ్మలను దగ్గరలోని చెరువుకుంటలోను నిమజ్జనం చేయాల్సింది పోయి గ్రామంలోని దేవాలయాల వద్ద, దేవాలయాల పైన పెట్టడం సరైనదేనా అనే విషయాన్ని ఆలోచించాలని కోరుతున్నాను. ఎందుకంటే... వర్షాలు కురిసిన తర్వాత చెరువుకుంటల్లో సమృద్ధిగా నీరు చేరిన సందర్భంగా ఆ చెరువులోని నీటిలో ఈ రకరకాల పువ్వులతో తయారుచేసిన బతుకమ్మలను చెరువులో విడవడం వల్ల ఆ నీరు ప్యూరిఫైడ్ అవుతాయని ఒక ప్రధానమైనటువంటి విశ్వాసం.. దేవాలయాలలో బతుకమ్మలను పెట్టడం వల్ల ఆ పరిసరాలు చిందరవందరగా తయారవుతుంది. అపరిశుభ్రతకు గురవుతాయి. క్కసారి విజ్ఞులమైన మనమందరం ఆలోచించాలి... హైదరాబాదులో అయితే అదొక మహానగరం కాబట్టి చెరువులు కుంటలు దూరంగా ఉంటాయి కాబట్టి అక్కడ దేవాలయాల్లో పెడతారు. అది తప్పని పరిస్థితి.. కానీ మనలాంటి పట్టణాలలో చెరువు కుంటలు దగ్గర్లోనే ఉంటాయి.ఎంతో కొంత నీరు కూడా ఉంటుంది. దయచేసి వ్యయ ప్రయాసాలకు గురికాకుండా ఆ చెరువు కుంటల్లోనీ నీటిలోనే నిమజ్జనం చేయాలని మనసారా కోరుకుంటున్నాం.. బూరుగు వెంకటేష్ నవ తెలంగాణ రిపోర్టర్ రామన్నపేట.



బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించిన పగడాల

శ్రీనివాసనగర్ గుడిసెవాసుల సమస్యను పరిష్కరించకుండా ఇళ్ల కూల్చివేతకు ప్రయత్నిస్తే ఊరుకునేది లేదు




మీడియా టుడే ఖమ్మం (అర్బన్)

ఖమ్మం : త్రీటౌన్ పరిధిలోని శ్రీనివాసనగర్ గుడిసెవాసుల ఆవేదనను ప్రభుత్వం పట్టించుకోకుండా వారి ఇళ్లను కూల్చేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపిస్తూ బాధితులు గతంలో పెద్ద ఎత్తున రోడ్డుపైకి వచ్చి ధర్నాలు, ఆందోళనలు నిర్వహించిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో ఖమ్మం నగరంలో ముగ్గురు మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహిస్తున్న సందర్భంగా శ్రీనివాసనగర్ ప్రాంత ప్రజలు సమావేశాన్ని అడ్డుకుంటారనే నెపంతో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి బీఆర్ఎస్ నాయకులు, యువకులను ఉదయం 7 గంటల సమయంలో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారని ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆరోపించారు.దేవరగట్ల ఈశ్వర్, షేక్ ఇంతియాజ్, యరదేశి నాగరాజు, యరదేశి నర్సింహారావులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించినప్పటికీ, మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం ముగిసిన తర్వాత కూడా వారిని విడుదల చేయకపోవడంతో పగడాల నాగరాజు పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు.మాజీ కార్పొరేటర్ మాటేటి నాగేశ్వరరావు, ఎర్రా అప్పారావు, బోజెడ్ల రాంమోహన్, నన్నే, దండగల రాంబాబు, కొల్లి విద్యాసాగర్, దొంవన్ శ్రీను, మాతంగి అనిల్, సురాపల్లి నాగేశ్వరావు, కూచిపూడి కిషోర్, జావీద్ తదితరులు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు.ఈ సందర్భంగా సిఐ తో మాట్లాడి అరెస్టయిన బీఆర్ఎస్ కార్యకర్తలను బయటకు తీసుకొచ్చిన అనంతరం పగడాల నాగరాజు మీడియాతో మాట్లాడారు.ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వ పెద్దలే ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు,గ్యారంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, అందుకే ప్రజాక్షేత్రంలో ప్రభుత్వాన్ని ప్రజలే ప్రశ్నించే పరిస్థితి ఏర్పడిందన్నారు.శ్రీనివాసనగర్ గుడిసెవాసుల ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకుని, వారి ఇళ్ల కూల్చివేత సమస్యకు వెంటనే పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలపై పోరాడుతున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను అరెస్టులు చేసి ఉద్యమాన్ని అడ్డుకోవాలని చూస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడేది లేదన్నారు.అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో బీఆర్ఎస్ ఉద్యమాన్ని ఆపలేరని, నిత్యం ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందని పగడాల నాగరాజు స్పష్టం చేశారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలు, గ్యారంటీల అమలుపై ప్రజాక్షేత్రంలో ప్రభుత్వాన్ని ఎండగడుతూనే ఉంటామని తెలిపారు. శ్రీనివాసనగర్ బాధితుల ఆర్తనాదాలను అర్థం చేసుకుని ఇప్పటికైనా వారి సమస్యను పరిష్కరించాలని,లేనిపక్షంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టి బాధితుల పక్షాన పోరాటం చేస్తామని పగడాల నాగరాజు హెచ్చరించారు.

నత్తనడకన అమీన్‌పూర్ రోడ్డు పనులు!

సాయంత్రం వేళ ఫుల్ ట్రాఫిక్ జామ్.. వాహనదారుల అవస్థలు

అమీన్‌పూర్, అక్టోబర్ 10 (మీడియా టుడే):



అమీన్‌పూర్–శ్రీదేవి థియేటర్ రోడ్డులో జరుగుతున్న పనులు నత్తనడకన సాగుతుండటంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ముఖ్యంగా సాయంత్రం వేళ వాహనాల రద్దీ పెరగడంతో ఆ మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. రోడ్డు పనుల కారణంగా వాహనాలు నెమ్మదిగా కదులుతుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రోజూ ఈ మార్గంలో ప్రయాణించే ఉద్యోగులు, స్థానికులు ట్రాఫిక్ సమస్యతో అవస్థలు పడుతున్నారు. రోడ్డు పనులను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయడంతోపాటు ట్రాఫిక్ నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

అరెస్టు చేయాల్సింది ఉద్యమకారులను కాదు

-ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ ను

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య

జంతర్ మంతర్ లో సిపిఎం జాతీయ నాయకత్వం అక్రమ అరెస్టును నిరసిస్తూ

రామన్నపేటలో సిపిఎం వినూత్న నిరసన

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 10:రామన్నపేట,ప్రతినిధి



ఎస్ఐఆర్ ప్రక్రియలో జరిగిన అవకతవకలను నిరసిస్తూ,ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపిన సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎంఏ బేబీతో పాటు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులను అరెస్టు చేసి నిర్బంధించడాన్ని నిరసిస్తూ రామన్నపేటలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ ను అరెస్టు చేసి జైలులో వేసినట్లుగా వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ, ప్రజాస్వామ్య హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలిపే నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడాలని,ఎస్ఐఆర్ ప్రక్రియపై వచ్చిన ఆరోపణలను సమగ్రంగా విచారించాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును గౌరవించాలని, అరెస్టు చేసిన సీపీఐ(ఎం) జాతీయ నాయకత్వాన్ని వెంటనే విడుదల చేయాలని కోరారు. ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ బాధ్యత వహించి రాజీనామా చేయాలని,ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు.ప్రజా ఉద్యమాలను నిర్బంధాలతో అణచివేయలేరని, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం పోరాటాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్,మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్,కందుల హనుమంతు,సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు గొరిగే సోములు,పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్,గాదె నరేందర్,పిఎన్ఎం జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్,వ్యకాస మండల అధ్యక్షుడు మేడి ముకుంద,అవనగంటి నగేష్,డివైఎఫ్ఐ మండల అధ్యక్ష,కార్యదర్శులు శానగొండ రాము,మెట్టు శ్రవణ్ కుమార్, బావండ్లపల్లి సత్యం, ఆముద ఆంజనేయులు, గుణగంటి మల్లేశం, నాగటి మహేష్, వేముల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

రామాపురంలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

చిలుకూరు, అక్టోబర్ 10 మీడియా టుడే



చిలుకూరు మండలం రామపురం గ్రామంలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బతుకమ్మ సంబరాలను మహిళలు ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, ఆలయ ప్రాంగణంలో మహిళలు సంప్రదాయబద్ధంగా బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.అనంతరం బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆటపాటలతో సందడి చేశారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించి, కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.

ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 10 :


సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం బండలగూడలోని మార్బ్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంలో ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, అనారోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన వైద్య చికిత్స పొందాలని సూచించారు. సామాజిక బాధ్యతతో ముందుకొచ్చి ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ సభ్యులను ఆయన అభినందించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ వైర్మన్ విజయ్ కుమార్, చంద్రశేఖర్, అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

కందికట్కూర్ రేణుక ఎల్లమ్మ దేవస్థానంకు వెళ్ళే దారిలో బ్రిడ్జి పగులు

బ్రిడ్జి మరమ్మతు పనులు వెంటనే చేపట్టాలి

బిజెపి మండల నాయకుడు భూమల్ల ప్రశాంత్

ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 10



: కందికట్కూరు గ్రామంలోని మద్య మానేరు కు అనుకొని ఉన్న రేణుక ఎల్లమ్మ దేవస్థానం కు .వెళ్లే దారిలో ఉన్న బ్రిడ్జి మధ్యలో గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది మహిళ సోదరుల బతుకమ్మ పండుగ సందర్భంగా గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో రోజు బతుకమ్మని తీసుకొని మధ్య మానేరు వాగుకి వెళ్లే దారి బ్రిడ్జి ప్రమాదకరంగా మారినందున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టాలని బిజెపి మండల నాయకుడు భూమల్ల ప్రశాంత్ అన్నారు

బస్టాండులో వ్యాపారాల జోరు.. ప్రయాణికులకు నరకం!

నాలుగు దశాబ్దాలైనా మారని వనపర్తి బస్టాండ్ తీరులి- పండుగ వేళ బస్సుల కోసం పడిగాపులు..

పట్టించుకోని అధికారులు- చెత్తాచెదారం మధ్యే ప్రయాణాలు.. అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు ఆగ్రహం



వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి
అక్టోబర్ 10

బస్టాండులో వ్యాపారాలకు ఇచ్చే ప్రాధాన్యం ప్రయాణికుల సౌకర్యాలకు ఏదీ? ఆదాయం మీద ఉన్న శ్రద్ధ.. ప్రయాణికుల ఇబ్బందులపై ఎందుకు లేదు? నాలుగు దశాబ్దాలు గడిచినా వనపర్తి ఆర్టీసీ బస్టాండ్ రూపురేఖలు మారకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. దసరా పండుగ వేళ సొంతూళ్లకు వెళ్లాల్సిన ప్రయాణికులు బస్సుల కోసం గంటల తరబడి పడిగాపులు కాస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు పడుతున్న అవస్థలు చూసి చలించిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు శనివారం బస్టాండ్ పరిసరాలను పరిశీలించి అధికారుల తీరుపై మండిపడ్డారు.

బస్సుల్లేవు.. సౌకర్యాల్లేవు!

జిల్లా కేంద్రం నుంచి నిర్ణీత సమయానికి బస్సులు నడపలేని దుస్థితి నెలకొందని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డిపోలో సరిపడా బస్సులు లేక ప్రైవేట్ బస్సులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. పండుగ సమయంలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బస్సుల నిర్వహణలో లోపాలు, ప్రమాదాలపై అధికారులు దృష్టి సారించి ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యమివ్వాలని డిమాండ్ చేశారు.

చెత్త కుప్పల మధ్య ప్రయాణమా?

బస్టాండ్ పరిసరాలు చెత్తాచెదారంతో నిండిపోయినా శుభ్రతపై అధికారులకు పట్టింపు లేకపోవడం దారుణమని సతీష్ యాదవ్ విమర్శించారు. అపరిశుభ్ర వాతావరణం ప్రయాణికుల ఆరోగ్యానికి ముప్పుగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. బస్టాండ్‌ను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు తాగునీరు, కూర్చునే వసతి తదితర మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని కోరారు.

40 ఏళ్లుగా అభివృద్ధి ఏదీ?

గతంలో రాజా రామేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే జయరాములు హయాంలో ఏర్పాటు చేసిన బస్టాండ్ దశాబ్దాలు గడిచినా ఆధునికీకరణకు నోచుకోకపోవడంపై ఆయన నిలదీశారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన బస్టాండ్‌కే ఈ దుస్థితి ఉంటే ప్రయాణికుల సమస్యలను అధికారులు ఎలా పరిష్కరిస్తారని ప్రశ్నించారు. బస్టాండ్ అభివృద్ధిపై ఆర్టీసీ అధికారులు, జిల్లా యంత్రాంగం ఇప్పటికైనా స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రయాణికుల సమస్యలపై అఖిలపక్ష ఐక్యవేదిక పోరాటాన్ని ఉధృతం చేస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్, కాంగ్రెస్ నాయకుడు వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకుడు కొత్తగొల్ల శంకర్, బీజేపీ నాయకులు రవి, రామస్వామి, తిరుపతి నాయక్, శివకుమార్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కల్పనలో రాష్ట్రంలో జిల్లా ఫస్ట్

శాశ్వత ఆస్తుల నిర్మాణంలో బెస్ట్ - సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు ఇప్పటికే శిక్షణ

ప్రణాళిక ప్రకారం జిల్లాలో వీబీజీ రామ్ జీ పనులు - జిల్లాలో జూలై నుంచి ఇప్పటివరకు 4,02,360 పని దినాల కల్పన

ఉత్తమ పనితీరుపై రాష్ట్ర స్థాయి అధికారుల అభినందన

రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 10 :

వీబీజీ రామ్ జీ కింద ఉపాధి హామీ పనులు కల్పనలో జిల్లా రాష్ట్రంలో ముందు స్థానంలో నిలిచింది. జిల్లా యంత్రాగాన్ని రాష్ట్ర అధికార యంత్రాంగం అభినందించింది. శాశ్వత ఆస్తుల కల్పన.. వనరుల సంరక్షణ పనులు చేయిస్తూ జిల్లా అధికార యంత్రంగా ముందుకు సాగుతోంది.

విస్తృతంగా ఉపాధి హామీ పనులు

వర్షాభావ పరిస్థితుల నేపథ్యం లో గ్రామీణ ప్రాంతాల్లో వికసిత్ భారత్-- గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవక మిషన్(వీ బీ జీ రామ్ జీ) కార్యక్రమం కింద పనులను విస్తృతంగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.

ఇప్పటికే శిక్షణ..

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశాల మేరకు ఉపాధి పనులపై జిల్లాలోని ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు ఇప్పటికే శిక్షణ ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా పనులు గుర్తించి.. చేయిస్తున్నారు.

గొర్రెల షెడ్ల నిర్మాణం, కంపోస్టు షెడ్ల నిర్మాణం..

రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 378 పనులు గుర్తించింది. రాష్ట్రంలోని ఆయా జిల్లాలకు అనువైన.. అలాగే కూలీలకు ఉపాధి కల్పించే పనులను అధికార యంత్రాంగం చేపడుతుంది. ప్రతి కూలీకి 125 పని కల్పించేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నారు అధికారులు. చెరువుల్లో పూడిక తీత, మట్టి రోడ్ల నిర్మాణం, ఫిష్ పాండ్స్, అటవీ భూముల్లో కందకాల నిర్మాణం, మొక్కలు నాటడం, సంరక్షించడం, అటవీ భూముల్లో మొక్కలు నాటడం, పశువులు, గొర్రెల షెడ్ల నిర్మాణం, కంపోస్టు షెడ్ల నిర్మాణం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన పనులు, కమ్యూనిటీ హాళ్లు, గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత ఆస్తుల కల్పనకు ప్రాధాన్య ఇస్తూ ముందుకు వెళ్తున్నారు. పొలాల కాలువల శుభ్రత, సాగునీటి కాలువల మరమ్మతు లాంటి శ్రమ ఆధారిత పనులను గుర్తించి చేయిస్తున్నారు. ప్రతి 40 మంది కూలీలకు ఒక మేట్ ను నియమించి, మొబైల్ ఫోన్ ద్వారా హాజరు నమోదు చేసేలా చర్యలు చేపట్టింది.

మరింత పెంచేందుకు చర్యలు

జిల్లాలో మొత్తం 260 గ్రామ పంచాయతీలు ఉండగా, మొత్తం 98 వేల జాబ్ కార్డులు ఉన్నాయి. ప్రతి రోజు 32, 148 మంది కూలీలు పనులకు హాజరవుతున్నారు. ఈ సంఖ్యను మరింత పెంచేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ ఏడాది జూలై ఒకటో తేదీ నుంచి అక్టోబర్ 09వ తేదీ వరకు 4,02,360 పని దినాలు కల్పించడం జరిగింది.

తెలంగాణ జలసిరి పనులు

వాన నీటి సంరక్షణ, భూ గర్భ జలాల వృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ జలసిరి పథకం కింద పనులు చేయిస్తుంది.జిల్లాలో 210 ఫామ్ పాండ్స్, 1769 మ్యాజిక్ సోక్ పిట్స్, 91 సామూహిక ఇంకుడు గుంతలు, 464 బోర్ వెల్ రీచార్జ్ గుంతల పనులు పురోగతిలో ఉన్నాయి.

రాష్ట్ర స్థాయి అధికారుల అభినందన

జిల్లాలో ఒక్కో గ్రామ పంచాయతీ నుంచి సగటున 45 మంది కూలీలు ఉపాగి పనులకు హాజరవుతున్నారు. ఈ సంఖ్య రాష్ట్రంలోనే అత్యధికం. ఉపాధి కల్పనలో ముందున్న జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ



అధికారులను రాష్ట్ర స్థాయి అధికారులు అభినందించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో ఉపాధి హామీ కింద వేతనాలకు రూ.12 కోట్ల 90 లక్షలు ఇవ్వగా, మెటీరియల్ కోసం 76 లక్షల రూపాయలు కేటాయించారు. మెటీరియల్ కోసం ఇంకా 7 కోట్ల 37 లక్షల ఖర్చు చేయాల్సి ఉంది.

కూలీలకు పని కల్పించేలా ప్రణాళిక


గరిమ అగ్రవాల్, జిల్లా కలెక్టర్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో వీబీ జీ రామ్ జీ కింద కూలీలకు పనులు కల్పించేలా ప్రణాళిక సిద్ధం చేశాము. ఇందులో భాగంగా ఇప్పటికే సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు తమ ప్రాంతంలో అనువైన పనులు చేయించడంపై శిక్షణ ఇప్పించాం. పనులకు కూలీలు భారీ సంఖ్యలో వస్తున్నారు. రాష్ట్రంలో జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం చాలా సంతోషం. ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్తాం. అని కలెక్టర్ అన్నారు

ఆకులవారి ఘనపూర్‌లో ఘనంగా చిన్న బతుకమ్మ వేడుకలు

రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చిన మహిళలు

సంప్రదాయ పాటలు, ఆటపాటలతో మార్మోగిన లక్ష్మీదేవి ఆలయ ప్రాంగణం



ఏటూరునాగారం, ములుగు జిల్లా (మీడియా టుడే):

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. పూలను పూజించే ప్రకృతి పండుగగా పేరుగాంచిన బతుకమ్మ సంబరాల్లో భాగంగా మండలంలోని ఆకులవారి ఘనపూర్‌లో చిన్న బతుకమ్మ వేడుకలను మహిళలు ఉత్సాహంగా నిర్వహించారు. శనివారం సాయంత్రం 13వ వార్డు సభ్యురాలు ఆవుల అక్షయ ఆధ్వర్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగ సందడిని తీసుకొచ్చారు.ఈ సందర్భంగా మహిళలు వివిధ రకాల రంగురంగుల పూలను సేకరించి, వాటిని అందంగా పేర్చి బతుకమ్మలను సిద్ధం చేసుకుని లక్ష్మీదేవి ఆలయానికి తీసుకొచ్చారు. పూలతో అలంకరించిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం ఆలయం వద్ద బతుకమ్మలను మధ్యలో ఉంచి వాటి చుట్టూ చేరిన మహిళలు సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ ఆటపాటలతో సందడి చేశారు.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలంతా ఒకచోట చేరి ఆనందోత్సాహాల మధ్య వేడుకల్లో పాల్గొన్నారు. సంప్రదాయ పాటలతో ఆలయ పరిసరాలు మార్మోగగా, మహిళల కోలాహలంతో ఆ ప్రాంతమంతా పండుగ శోభను సంతరించుకుంది. పూలతో పేర్చిన బతుకమ్మలను భక్తిశ్రద్ధలతో పూజిస్తూ, కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామ ప్రజలందరికీ మంచి జరగాలని మహిళలు ఆకాంక్షించారు.తెలంగాణ సంస్కృతిలో బతుకమ్మ పండుగకు ప్రత్యేక స్థానం ఉందని, తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయాన్ని కాపాడుకుంటూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ వేడుకలు చాటిచెప్పాయి. మహిళలంతా కలిసికట్టుగా వేడుకల్లో పాల్గొనడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఆకులవారి ఘనపూర్ 13వ వార్డులో నిర్వహించిన చిన్న బతుకమ్మ వేడుకలు మహిళల్లో నూతన ఉత్సాహాన్ని నింపాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ వేడుకలు గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపుతూ పండుగ సందడికి నాంది

ఏటూరునాగారంలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

సేవా యువజన సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో వేడుకలు..

పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఆడపడుచులు -ములుగు జిల్లా

ఏటూరునాగారం అక్టోబర్10(మీడియా టుడే)

ములుగు జిల్లా ఏటూరునాగారం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. సేవా యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో ప్రతి సంవత్సరం నిర్వహించే బతుకమ్మ సంబరాలు ఈసారి కూడా ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి. రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో మహిళలు, యువతులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వేడుకల్లో పాల్గొంటున్నారు.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు, పూల పండుగ వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలతో ఏటూరునాగారం బస్టాండ్ ఆవరణ సందడిగా మారింది. వివిధ రకాల పూలతో పేర్చిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుండగా, సంప్రదాయ దుస్తుల్లో వచ్చిన మహిళలు బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొంటున్నారు. చిన్నారులు సైతం బతుకమ్మలను అందంగా అలంకరించి సంబరాల్లో భాగస్వాములు కావడం విశేషం.సేవా యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలుసేవా యువజన సంఘం అధ్యక్షులు లింగాచారి, ఉపాధ్యక్షులు బండారు లక్ష్మి, సలహాదారులు కందుకూరి సుధాకర్, పిల్ల సత్యనారాయణ, గుర్రపు నరేష్‌తో పాటు సంఘం సభ్యుల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం బతుకమ్మ పండుగను సామూహికంగా నిర్వహిస్తూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు సేవా యువజన సంఘం కృషి చేస్తోంది.

బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో హాజరై పూల బతుకమ్మలతో వేడుకలకు మరింత శోభ తీసుకొచ్చారు. పూల సౌందర్యం, మహిళల సందడి, బతుకమ్మ పాటలతో బస్టాండ్ ఆవరణ పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ వేడుకలు స్థానిక ప్రజల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు, భావితరాలకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేస్తున్నాయి.తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మబతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంతో ముడిపడిన ప్రత్యేకమైన పండుగ. ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలను సేకరించి బతుకమ్మగా పేర్చడం, వాటి చుట్టూ చేరి పాటలు పాడుతూ పండుగను జరుపుకోవడం తెలంగాణ సంస్కృతిలో విశిష్టమైన సంప్రదాయం. మహిళలు కుటుంబాల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని ఆకాంక్షిస్తూ బతుకమ్మ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు.ఏటూరునాగారంలో సేవా యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సంబరాలు స్థానికంగా పండుగ శోభను నింపుతున్నాయి. సంప్రదాయాలను గౌరవిస్తూ, సమష్టిగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటున్న మహిళలు తెలంగాణ సంస్కృతి వైభవాన్ని చాటిచెబుతున్నారు. పెద్ద సంఖ్యలో ఆడపడుచులు పాల్గొనడంతో బతుకమ్మ సంబరాలు మరింత ఉత్సాహంగా సాగుతున్నాయి. సేవా యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు ఏటూరునాగారంలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పగా, మహిళలు, యువతులు, చిన్నారుల భాగస్వామ్యంతో వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.



ఓటు హక్కును కాపాడాలి

ఓటర్ల జాబితాలో అక్రమాలపై సమాధానం చెప్పాలి!

రంగారెడ్డి జిల్లా జె నరేందర్



10 అక్టోబర్ (మీడియా టుడే ప్రతినిధి)

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ధర్నాదేశవ్యాప్తంగా ఓటు చోరీపై వ్యక్తమవుతున్న ఆందోళనలకు మద్దతుగా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎల్బీనగర్ చౌరస్తాలో నిరసన ధర్నా నిర్వహించరు.ఓటర్ల జాబితా సవరణ (ర్×=) ప్రక్రియలో పేద, మధ్యతరగతి కుటుంబాల ఓటర్ల పేర్లు తొలగిస్తున్నారనే ఆరోపణలపై నిరసన వ్యక్తం చేస్తూ, ఓటర్ల జాబితాలో పారదర్శకత, జవాబుదారీతనం కల్పించాలని డిమాండ్ చేసారు.ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు ఎల్బీనగర్ శాసనసభ్యులు పాల్గొని జజుజ జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలి అని డిమాండ్ చేసారు.కావున మన్సూరాబాద్ డివిజన్ మరియు లెక్చరర్స్ కాలని డివిజన్ లోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ నిరసన ధర్నాను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.? ఓటు హక్కు మన హక్కు -- ప్రజాస్వామ్య పరిరక్షణ మన బాధ్యత

మొదలైన బతుకమ్మ సంబరాలు



కోదాడ, అక్టోబర్ 10 (మీడియా టుడే)-:

తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబురాలు కోదాడ పట్టణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. కోదాడ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు, వైస్ చైర్మన్ దేవరపల్లి,కమిషనర్ రమాదేవి లు పుట్టమన్నుతో గౌరమ్మను ప్రతిష్ఠించి పూజలు చేసి ఎంగిలిపూల బతుకమ్మను ప్రారంభించారు. ప్రకృతిలో లభించే రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మను పూజించడం తెలంగాణ ప్రత్యేకతని, బతుకమ్మ ఆటలు, పాటలు మహిళల ఐక్యతకు, ఆత్మగౌరవానికి ప్రతీకలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. 'మా ఇంటి ఇలవేల్పు గౌరమ్మ రావమ్మా' అంటూ బతుకమ్మ పాటలతో మహిళలు సంప్రదాయ వేడుకలకు శ్రీకారం చుట్టారు. తంగేడు, గునుగు, బంతి తదితర పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు జరిగే బతుకమ్మ వేడుకలు తెలంగాణ సంస్కృతి వైభవాన్ని చాటుతూ, ప్రకృతి ఆరాధనతో పాటు కుటుంబ సుఖసంతోషాలు, సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. కాగా కోదాడ మున్సిపల్ పాలక వర్గం ఆధ్వర్యంలో బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణం లో భారీ ఏర్పాట్లు చేసారు. మహిళలు బతుకమ్మ ఆడే మైదానం, మైకు, కోలాట ప్రదర్శన ఏర్పాట్లు, మంచి నీరు, విద్యుత్ వసతి ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి అధ్యక్షురాలు నూనె సులోచన, మున్సిపల్ మాజీ చైర్మన్ సామినేని ప్రమీల, కౌన్సిలర్ లు వాడపల్లి రంగమ్మ, గుండపనేని పద్మ ,తోట జ్యోతి శ్రీనివాస్ ,సామినేని రజని ,రామ్ శెట్టి ఉదయశ్రీ, తుమ్మలనాగేంద్రమ్మ ,మహిళా నాయకురాలు నెమ్మాధి దేవమని మాతంగి శైలజ తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ లో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు

హుస్నాబాద్ పట్టణంలోని పలు వార్డుల్లో ఎంగిలిపూల బతుకమ్మ పండుగ వేడుకలు

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా



హుస్నాబాద్ పట్టణంలోని పలు వార్డుల్లో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు అంబరాన్ని అంటాయి మహిళలు రకరకాల పూలతో బతుకమ్మను పేర్చి గౌరమ్మనాలంకరించి నిజుఅనాంప్రదాయ బద్ధంగా ఉయ్యాల పాటలు పాడుతూ సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఆయా వార్డు కౌన్సిలర్లు బొలిశెట్టి రాజు. పిల్లి తిరుపతి. వైద్యం కిరణ్. కొండ రజిత.టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పెరిక భాగ్యరెడ్డి మహిళలు పిల్లలు పాల్గొన్నారు మండలంలోని కొమ్మాల గ్రామంలోని రాజన్న బండ శివాలయంలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.గ్రామ సర్పంచ్ కన్నెబోయిన యమున ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామానికి చెందిన మహిళలు, ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయబద్ధంగా సంబరాలు జరుపుకున్నారు.రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ చేరిన మహిళలు సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ సందడి చేశారు. మహిళల ఆటపాటలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తిశ్రద్ధలు, ఆనందోత్సాహాల మధ్య సాగిన ఈ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ఐకమత్యంతో జరుపుకోవడం విశేషంగా నిలిచింది. తరతరాలుగా కొనసాగుతున్న ఈ సాంస్కృతిక సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ఇలాంటి వేడుకలు దోహదపడతాయని స్థానికులు పేర్కొన్నారు. మహిళలందరూ ఒకచోట చేరి సంప్రదాయాలను గౌరవిస్తూ వేడుకల్లో పాల్గొనడంతో గ్రామంలో సందడి నెలకొంది.ఈవేడుకల్లో బట్టమేకల స్వరూప,ప్రత్యూష,నవిత,కవిత,అఖిల,అనూష, శిరీష,లావణ్య, హారిక,స్వప్న,మంజుల,పుష్ప, కొమురమ్మ,అనిత, రాజమ్మ, లక్ష్మీ, సాయిలి రమాదేవి, రాధిక,పొన్నం రజిని, స్వరూప, కోమల, విజయ, సునీత, మేకల రాణి,మారబోయిన సుమలత, రమ, దూడె కోమల, చింతల అరుణ, నాల కవిత,రజిత, భోగి సరోజన, తాళ్లపెల్లి వనజ, సుమలత, స్రవంతి,పాలడుగుల సావిత్రి,నవ్య, లావణ్య, భాగ్యలక్ష్మి, సమ్మక్క, మౌనిక, లక్ష్మి,కమల తదితరులు పాల్గొన్నారు

కొమ్మాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

సర్పంచ్ కన్నెబోయిన యమున ప్రవీణ్ ఆధ్వర్యంలో వేడుకలు

సంప్రదాయ ఆటపాటలతో సందడి చేసిన మహిళలు



పాలడుగుల నాగరాజు, మీడియా టుడే, గీసుకొండ,అక్టోబర్ 10


మండలంలోని కొమ్మాల గ్రామంలోని రాజన్న బండ శివాలయంలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.గ్రామ సర్పంచ్ కన్నెబోయిన యమున ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామానికి చెందిన మహిళలు, ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయబద్ధంగా సంబరాలు జరుపుకున్నారు.రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ చేరిన మహిళలు సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ సందడి చేశారు. మహిళల ఆటపాటలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తిశ్రద్ధలు, ఆనందోత్సాహాల మధ్య సాగిన ఈ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ఐకమత్యంతో జరుపుకోవడం విశేషంగా నిలిచింది. తరతరాలుగా కొనసాగుతున్న ఈ సాంస్కృతిక సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ఇలాంటి వేడుకలు దోహదపడతాయని స్థానికులు పేర్కొన్నారు. మహిళలందరూ ఒకచోట చేరి సంప్రదాయాలను గౌరవిస్తూ వేడుకల్లో పాల్గొనడంతో గ్రామంలో సందడి నెలకొంది.ఈవేడుకల్లో బట్టమేకల స్వరూప,ప్రత్యూష,నవిత,కవిత,అఖిల,అనూష,శిరీష,లావణ్య ,హారిక, స్వప్న,మంజుల, పుష్ప,కొమురమ్మ,అనిత,రాజమ్మ, లక్ష్మీ, సాయిలి రమాదేవి, రాధిక,పొన్నం రజిని, స్వరూప, కోమల, విజయ, సునీత, మేకల రాణి,మారబోయిన సుమలత, రమ, దూడె కోమల, చింతల అరుణ, నాల కవిత,రజిత, భోగి సరోజన, తాళ్లపెల్లి వనజ, సుమలత, స్రవంతి,పాలడుగుల సావిత్రి,నవ్య, లావణ్య, భాగ్యలక్ష్మి, సమ్మక్క, మౌనిక, లక్ష్మి,కమల తదితరులు పాల్గొన్నారు.

ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

భూపాలపల్లి/గణపురం మీడియా టుడే అక్టోబర్ 10

గణపురం మండల కేంద్రంలో ఎస్సీ కాలనీ మహిళలు ఎంగిలిపూల బతుకమ్మ పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో తీరొక్క పువ్వు లతో బతుకమ్మను పేర్చి దేవుడి గుడిలో బతుకమ్మఆటపాటలతో ఎర్రమ్మ గడ్డ మహిళలు పిల్లలు ఎంతో ఉత్సాహంగా బతుకమ్మ ఆడుకున్నారు ఈ ఆటపాటల్లో కాలనీ మహిళలు పిల్లలు పెద్దలు ఎంతో ఘనంగా జరుపుకున్నారు

కూకట్ పల్లి లో ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు



కూకట్ పల్లి, అక్టోబర్ 10 (మీడియా టుడే ప్రతినిధి):

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలు కూకట్‌పల్లిలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎన్నో ఏళ్లుగా వస్తున్న ఆనవాయితీ ప్రకారం గ్రామస్థులు వేడుకలను ప్రారంభించారు. రంగురంగుల పూలతో మహిళలు సందడి చేశారు. కూకట్‌పల్లి గ్రామంలో శనివారం ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు.తంగేడు, గునుగు, బంతి, చామంతి పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ చేరి మహిళలు సంప్రదాయ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ బతుకమ్మ ఆటలో పాల్గొని సంబరాలు చేసుకున్నారు.అనంతరం సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను తీసుకెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు. తెలంగాణ ఆడబిడ్డల గొప్పతనాన్ని చాటే బతుకమ్మ పండుగ తొమ్మిది రోజుల పాటు ఇలాగే ఘనంగా కొనసాగనుంది.అందరూ డీజే లాంటివి కాకుండా సంప్రదాయ పద్ధతులతో బతుకమ్మ వేడుకలు జరుపుకోవాలని కూకట్ పల్లి మహిళలు కోరారు

దుర్గామాత నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలి

డీజేలకు ఎలాంటి అనుమతులు లేవు.. పూర్తిగా నిషేధం.- రాత్రి 10 గంటలకు లౌడ్‌స్పీకర్లు నిలిపివేయాలి.

విద్యుత్ ప్రమాదాలు, అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి - సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్.

సూర్యాపేట, అక్టోబర్ 10. మీడియా టుడే :

దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ సూచించారు. భక్తులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. బతుకమ్మ పండుగ దుర్గ మాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజలకు పోలీస్ శాఖ తరపున శుభాకాంక్షలు తెలిఎారూ.పోలీసు సూచనలు:1. డీజేలు పూర్తిగా నిషేధం: డీజేలు, డీజే మిక్సర్లు, హై-ఫై సౌండ్ సిస్టమ్‌లకు ఎలాంటి అనుమతులు లేవు. అధిక శబ్దాలతో ప్రజలకు, వృద్ధులకు, గుండె సంబంధిత సమస్యలు, బీపీ ఉన్నవారికి, విద్యార్థులకు ఇబ్బందులు కలిగించరాదు. 2. లౌడ్‌స్పీకర్ల సమయపాలన: రాత్రి 10 గంటలలోపు లౌడ్‌స్పీకర్లు నిలిపివేయాలి. సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. ఉల్లంఘనలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటారు. 1. మహిళల భద్రత: ఉత్సవ మండపాలను సందర్శించే మహిళలు, యువతుల పట్ల ఎలాంటి ఈవ్‌టీజింగ్ జరగకుండా నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వరాదు. 2. మండపాల వద్ద విద్యుత్ భద్రత: నాణ్యమైన విద్యుత్ వైర్లు, పీవీసీ పైపులు, సురక్షిత కవర్లు ఉన్న లైట్లు మాత్రమే ఉపయోగించాలి. విద్యుత్ తీగలకు విగ్రహాలు, షెడ్లు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వర్షపు నీరు లోపలికి రాకుండా పటిష్టమైన షెడ్లు ఏర్పాటు చేయాలి. 3. అగ్ని ప్రమాదాల నివారణ: ప్రతి మండపం వద్ద ముందస్తు జాగ్రత్తగా రెండు బకెట్ల నీరు, రెండు బకెట్ల ఇసుక, ఫైర్ బాల్స్ అందుబాటులో ఉంచుకోవాలి. అగ్ని ప్రమాదాలు జరగకుండా అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలి. 4. మండపాల పటిష్టత: విగ్రహాలు ఏర్పాటు చేసే వేదిక బలంగా ఉండాలి. మండపాల వద్ద జంతువులు ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని క్యూ పద్ధతి అమలు చేయాలి. బారికేడ్లు ఏర్పాటు చేసి వాహనాల పార్కింగ్‌ను క్రమబద్ధీకరించాలి. 5. కమిటీ సభ్యుల విధులు: ప్రతి మండపం వద్ద ఉదయం, రాత్రి వేళల్లో కనీసం ఇద్దరు లేదా ముగ్గురు కమిటీ సభ్యులు అందుబాటులో ఉండాలి. పోలీసుల తనిఖీల సమయంలో నిర్వాహకులు తప్పనిసరిగా ఉండాలి. ప్రతి మండపం వద్ద పోలీసుల తనిఖీల కోసం పాయింట్ పుస్తకం నిర్వహించాలి. 6. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై అప్రమత్తత: అపరిచిత వ్యక్తులు, అనుమానాస్పద బ్యాగులు లేదా ప్లాస్టిక్ సంచులు కనిపిస్తే వాటిని తాకకుండా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. పుకార్లను నమ్మరాదు, వ్యాప్తి చేయరాదు. అవసరమైన చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. 7. ఉత్సవాల వివరాలు ముందుగా తెలియజేయాలి: మండలి పూర్తి వివరాలు, విగ్రహ ప్రతిష్ఠాపన స్థలం, నిమజ్జనం తేదీ, సమయం, వెళ్లే మార్గం తదితర వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ముందుగానే తెలియజేయాలి. నిర్వాహకులు సమీప పోలీస్ సిబ్బంది ఫోన్ నంబర్లను అందుబాటులో ఉంచుకోవాలి. 8. నీరు, విద్యుత్ వృథా చేయరాదు: ఎల్‌నినో ప్రభావంతో నీటి లభ్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో నీటిని పొదుపుగా వినియోగించాలి. విద్యుత్‌ను వృథా చేయకుండా జాగ్రత్తలు పాటించాలి. 9. మద్యం, జూదం, టపాసులకు దూరంగా ఉండాలి: ఉత్సవాల సందర్భంగా మద్యం సేవించడం, పేకాట ఆడటం, టపాసులు కాల్చడం వంటి చర్యలకు పాల్పడరాదు. యువత సంయమనం పాటిస్తూ భక్తిశ్రద్ధలతో ఉత్సవాల్లో పాల్గొనాలి. 10. నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి: నిమజ్జనం రోజున పోలీసుల సూచనలు, నిర్దేశించిన మార్గాలు, క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలి. విగ్రహాలు, రథాలకు తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలి. రథాలు, వాహనాలను క్రమపద్ధతిలో ముందుకు సాగించేలా చర్యలు తీసుకోవాలి. నిమజ్జనం మార్గంలో విద్యుత్ తీగలు, ఇతర అడ్డంకులు ఉన్నాయో ముందుగానే పరిశీలించాలి. 11. నిమజ్జనం సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు: చెరువులు, కాలువలు, బావులు, నదులు లేదా ఇతర నీటి వనరుల్లో విగ్రహాల నిమజ్జనం చేసే సమయంలో పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలి. లోతు తెలియని నీటి ప్రాంతాల్లోకి వెళ్లరాదు. ఈత వచ్చిన పెద్దల పర్యవేక్షణలోనే నిమజ్జనం నిర్వహించాలి. చిన్నపిల్లలను నీటి ప్రాంతాలకు దూరంగా ఉంచాలి. 12. ప్రమాదకర విన్యాసాలు చేయరాదు: నిమజ్జనం సమయంలో విన్యాసాలు చేయడం, ప్రమాదకరంగా నీటిలోకి దిగడం, సెల్ఫోన్లతో సెల్ఫీలు 12. తీసుకుంటూ నిర్లక్ష్యంగా వ్యవహరించడం చేయరాదు. జనసమూహంలో చోరీలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి. 13. భజన కార్యక్రమాలకు నిబంధనలు: నిమజ్జనం సందర్భంగా భజనలు, ఇతర కార్యక్ర మాలు నిర్వహించేవారు సంబంధిత అనుమతులు తీసుకొని, పోలీసుల సూచనల మేరకు భక్తిభావంతో కార్యక్రమాలు నిర్వహించాలి. 14. నిరంతర పోలీస్ నిఘా: దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు, మండపాల వద్ద నిరంతర పోలీస్ నిఘా ఉంటుంది. ప్రజలకు అసౌకర్యం కలిగించే సంఘటనలు లేదా సమస్యలు ఎదురైతే వెంటనే సమీప పోలీసులకు లేదా డయల్ 112కు సమాచారం అందించాలి .దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు, కమిటీ సభ్యులు, భక్తులు పోలీసులకు సహకరించాలని

కె. నరసింహా ఐపీఎస్ కోరారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, తమ భద్రతతో పాటు ఇతరుల భద్రతకు

ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

యువత సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దు-షీ టీమ్ ఎస్ఐ మల్లేష్

కోదాడ, అక్టోబర్ 10 (మీడియా టుడే)-:

సూర్యాపేట జిల్లా నరసింహ, ఐపిఎస్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి సూచనల మేరకు, కోదాడ డి.ఎస్.పి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పట్టణం లోని కిట్స్ కళాశాలలో షీ టీమ్ ఎస్ ఐ మల్లేష్ అంతర్జాతీయ బాలిక దినోత్సవం భాగంగా సైబర్ నేరాలపైన, షి టీమ్స్ ల పైన విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. కోదాడ సబ్ డివిజన్ షీ టీమ్ ఎస్ ఐ మల్లేష్ మాట్లాడుతూ మహిళల రక్షణ పై పటిష్టంగా పనిచేస్తున్నామని, ఆకతాయిలా ఆటలు సాగవని, మహిళలను ఆడపిల్లలను గౌరవించాలని తెలియజేశారు. అదేవిధంగా ఆత్మ రక్షణ కొరకు మెలుకువలు నేర్చు కోవాలన్నారు ఎవరైనా మీ ఆత్మగౌరవాన్ని భంగపరిచినట్లయితే షీ టీం నెంబర్ 8712686056 కు సమాచార తెలియజేయవచ్చు అన్నారు టీ సేఫ్ యాప్ గురించి విద్యార్థినిలకు వివరించారు.తెలిపినారు.బాల్య వివాహాలు మరియు బాల కార్మిక వ్యతిరేఖ చట్టం గురించి మరియు శిక్షల గురించి అవగాహన కల్పించడం జరిగింది.వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు .గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు ఈ కార్యక్రమం నందు అడ్వకేట్ ఉయ్యాల నర్సయ్య గారు, యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ సిబ్బంది, కోదాడ షీ టీం మహిళా కానిస్టేబుళ్ళు సాయి జ్యోతి మరియు సౌజన్య, కిట్స్ కళాశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు



ఢిల్లీలోసిపిఎంనాయకులఅక్రమఅరెస్టులనుతీవ్రంగాఖండించిన గుడవర్తి

సిపిఎంఖమ్మంజిల్లానాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు

నేలకొండపల్లిఅక్టోబరు10మీడియా టుడే ప్రతినిధి



ఢిల్లీలో శాంతియుతంగా నిరసనలుతెలుపుతున్న సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి పైన,పొలిటి బ్యూరో సభ్యులపైన,జాతీయ నాయకుల పైన,ప్రజలపైన ఢిల్లీ పోలీసులు సాగించిన అణచివేతను,అక్రమ అరెస్టులను సిపిఎం ఖమ్మం జిల్లా నాయకుడుగుడవర్తి నాగేశ్వరరావుతీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేసినారు.శనివారం నేలకొండపల్లిలో ఆయన మీడియా టుడే ప్రతినిధులతో మాట్లాడుతూ పెద్ద ఎత్తున ఓటర్లను ఓటు హక్కుకు దూరం చేయడానికి, ఇతర ఎన్నికల సంస్కరణలకు దారితీసిన ఎస్ఐఆర్ (సర్) ప్రక్రియను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. న్యూఢిల్లీలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలు నిరసనలు చేపట్టారని తెలిపారు. దీనికి భయపడిన కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఢిల్లీ నగరంలో వర్చువల్ కర్ఫ్యూ విధించడం, ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడం, మెట్రో స్టేషన్లను మూసివేయడం, ఇతర రవాణా మార్గాలను నిలిపివేయడం వంటి అణచివేత చర్యలకు పాల్పడడం దుర్మార్గమైన చర్యలని నాగేశ్వరరావు విమర్శించారు. ఈ నిరసనలో పాల్గొన్న సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. బేబీ, పొలిట్‌బ్యూరో సభ్యులు కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్, త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్, సీనియర్ నాయకురాలు బృందా కారత్, పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి రాఘవులు, ఎం.వి. గోవిందన్, విజయరాఘవన్, విజు కృష్ణన్, అరుణ్ కుమార్, మరియం దావలె, పార్లమెంట్ సభ్యులు జాన్ బ్రిట్టాస్ తదితరులను జంతర్ మంతర్ వద్ద నిరసన తెలుపుతున్న సమయంలో పోలీసులు అతిగా ప్రవర్తించి అరెస్టు చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఈ విస్తృత ప్రజా నిరసనలకు వణికిపోతోందని ఈ చర్యలతో స్పష్టమవుతోందని తెలిపారు. ఇలాంటి అణచివేత చర్యలు ప్రజలను వీధుల్లోకి రాకుండా, పోరాటాలు చేయకుండా ఆపలేరని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును అణచివేయడానికి ప్రభుత్వం ప్రయత్నించడం. భయాన్ని, ప్రజాస్వామ్య పాలనను నిర్వహించడంలో దాని అసమర్థతను బయటపెడుతోందన్నారు. ప్రజాస్వామ్యాన్ని , ఓటు హక్కును పరిరక్షించేందుకు ప్రజలు సాగిస్తున్న పోరాటానికి ఈ అణచివేత చర్యలు అడ్డంకి కాలేవని ఆయనతెలిపారు. మోడీ ఆనాడు ఇట్లర్ లెక్కపవర్తిస్తున్నాడని,మరోమారు ఎమర్జెన్సీ నిప్రవేశపెడుతున్నాడని విమర్శించారు. ఇప్పటికైనా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని, జ్ఞానేష్ కుమార్ ను బర్తరపు చేయాలని, సర్ ప్రక్రియను ఆపివేయాలని, తొలగించిన ఓట్లను తిరిగి చేర్చాలని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేసి మోడీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని నాగేశ్వరరావు హెచ్చరించారు.

అశ్వారావుపేటలో అంగరంగ వైభవంగా రాష్ట్ర స్థాయి జూనియర్ బాలికల కబడ్డీ పోటీలు ప్రారంభం

పోటీలను ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

అక్టోబర్ 10: అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి మధు (మీడియా టుడే)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీ కేంద్రంలో 52వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్--20 బాలికల జూనియర్ కబడ్డీ పోటీలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. అశ్వారావుపేట మినీ క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న ఈ రాష్ట్ర స్థాయి క్రీడా సంబరాలకు వివిధ జిల్లాల నుంచి క్రీడాకారిణులు తరలివచ్చారు. ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రఘురామిరెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారు.క్రీడాకారిణులను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, జట్టుగా పనిచేసే తత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ముఖ్యంగా బాలికలు క్రీడారంగంలో రాణిస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయని తెలిపారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని క్రీడాకారిణులకు సూచించారు.అశ్వారావుపేటలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం స్థానిక క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందించడంతోపాటు పట్టణానికి క్రీడా రంగంలో ప్రత్యేక గుర్తింపును తీసుకురానుంది. అక్టోబర్ 10, 11, 12 తేదీల్లో మూడు రోజులపాటు జరగనున్న ఈ పోటీల్లో వివిధ జిల్లాల జట్లు తమ ప్రతిభను చాటుకోనున్నాయి. జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటీడీపీఓ రాహుల్, ఎస్పి రోహిత్ రాజ్ ఐపీఎస్, డీఎస్పీ సతీష్ కుమార్, సిఐ నాగరాజు రెడ్డి, ఎస్ఐలు యయాతిరాజు, అదనపు ఎస్ఐ దేవసింగ్, పోటీల నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు, కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఏర్పాట్లు చేశారు.

